నరసింహుడీ హుండీ ఆదాయం రూ 2.66 కోట్లు 5

నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

బాకారాపేట ఘాట్ రోడ్డు లో అదుపుతప్పి బోల్తపడ్డ లారీ ఒకరు మృతి, తొమ్మిది మందికి తీవ్ర గాయాలు 6

సూర్యాపేట | గురువారం | 08-08-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 165 | పేజీలు: 4 | వెల: రూ.1/-

# కొత్త సిటీ లక్ష్యంగా సిఎం రేవంత్ ప్రచారం



- స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేసిన ప్రాంతంలోనే నిర్మాణం
- అమెరికా పర్యటనలో దీనిపైనా సిఎం ప్రస్తావన

హైదరాబాద్,ఆగస్ట్7( నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో మరో కొత్త నగరాన్ని నిర్మిస్తానని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి దాన్నే చూపించి పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలను ఆహ్వాని స్తున్నారు. ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు, వివిద పారిశ్రామిక వేత్తల అవసరాలు, వారి సూచనలు, ప్రభుత్వ ఆలోచనలతో సరికొత్త పారిశ్రామిక విధానం తీసుకొస్తామని రేవంత్ రెడ్డి అంటున్నారు. ఫ్యూచర్ సిటీని హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌కు దీటుగా అభివృద్ధి చేస్తామని చెబుతున్నారు. అత్యాధునిక హంగులతో కాలుష్యానికి, ట్రాఫిక్ సమస్యల్లేకుండా ఈ సిటీ నిర్మించ బోతున్నట్టు వారికి వివరిస్తున్నారు. అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ముచ్చెర్లలో ఏర్పాటు చేయబోయే పోర్ట్ సిటీని ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడున్న మూడు సిటీల్లో భారీగా కాలుష్యం, ట్రాఫిక్ ఇబ్బందులు ఉన్నందున చాలా కంపెనీలు రావడానికి ఇబ్బంది ఎదురవుతోంది. అందుకే నాల్గో సిటీని తెరపైకి తీసుకొచ్చిన రేవంత్ రెడ్డి పారిశ్రామికవేత్తలకు పరిచయం చేస్తున్నారు. అక్కడ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్‌తోపాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్టు పేర్కొంటున్నారు. మెడికల్, టూరిజం, స్పోర్ట్స్,సాఫ్ట్‌వేర్, ఫార్మా విభాగాలు అక్కడ ఎస్టాబ్లిష్ చేస్తామని వారికి హామీ ఇస్తున్నారు. న్యూయార్క్ లోని కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో రేవంత్ రెడ్డి సమావేశ మయ్యారు. ఫార్మా, బయోటెక్, ఐటీ, టెక్నాలజీ, షిప్పింగ్, ఈవీ రంగాలకు చెందిన కంపెనీ ప్రతినిధులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, వారికి కావాల్సిన ఎమినిటీస్ గురించి చర్చించారు.

# ఎపిలో నామినేటెడ్ పోస్టులపై దృష్టి



- కూటమిలో దామాషా ప్రకారం ఎంపిక
- త్వరలోనే భాగస్వామ్య పార్టీలతో చంద్రబాబుచర్చ

అమరావతి,ఆగస్ట్7 (( నిజం చెపుతాం న్యూస్ )

ఆంధ్రప్రదేశ్‌లో నామినేటెడ్ పోస్టుల భర్తీపై టిడిపి ఫోకస్ పెట్టింది. అయితే ఇప్పుడు అక్కడ కూటమి ప్రభుత్వం కావడంతో ఉమ్మడిగా నిర్ణయం తీసుకుని పోస్టులను భర్తీ చేయాలని సిఎం చంద్రబాబు నిర్ణయించినట్లు సమాచారం. జాబితాను సిద్ధం చేసిన తరవాత జనసేన, బిజెపిలతో చర్చించి తుది నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఇందులో సామాజిక తూకాన్ని బేరీజు వేసుకుని ముందుకు సాగనున్నారు. గత ఐదేళ్లు పార్టీ నేతలు పని చేసిన విధానం, ఎన్నికల్లో గెలుపు కోసం చేసిన పనులు, భవిష్యత్ అవసరాలు, ఇలా చాలా అంశాలను బేరీజు వేసుకొని ఈ పోస్టులు భర్తీకి కసరత్తు చేస్తోంది. మరో వారం పదిరోజుల్లో ఈ జాబితాపై క్లారిటీ రానున్నట్టు సమాచారం.నామినేటెడ్ పదవుల భర్తీ కోసం రాష్ట్ర స్థాయి లీడర్ నుంచి క్షేత్రస్థాయిలో పని చేసే కేడర్ వరకు అందరి అభిప్రాయాలు తీసుకుంటున్నారట. అదే టైంలో కూటమి నేతలతో కూడా మాట్లాడుతున్నారని తెలుస్తోంది. పనితీరుతో పాటు ప్రాంతీయ, సామాజిక సమీకరణాలను కూడా పరిగణలోకి తీసుకుంటున్నారు. ఈ పోస్టుల భర్తీ ఒకేసారి కాకుండా విడతల వారీగా చేపట్టాలని ఆలోచన చేస్తున్నారు. మొత్తానికి ప్రక్రియను మాత్రం వారం పదిరోజుల్లో ప్రారంభించాలని చూస్తున్నారు. పార్టీలో ఎవరికి ఏ నామినేటెడ్ పోస్టు వస్తుందనే విషయం పక్కన పెడితే... అసలు కూటమి పార్టీల మధ్య సర్దుబాటు ప్రధాన అంశంగా మారింది.కూటమి ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు ఎన్ని విమర్శలు ఎన్ని ఆరోపణలు వచ్చినా ప్రత్యర్థులు ఎంతలా కవ్వించినా కూటమి నేతలు ఎక్కడా గీత దాటకుండా పని చేస్తూ వచ్చారు. ఇకపై కూడా అలానే ఉండాలన్న ఆలోచనతో ఉన్నారు. సీట్ల సర్దుబాటు నుంచి మంత్ర వర్గ విస్తరణ వరకు అన్ని విషయాల్లో సామరస్యపూరకంగా ప్రక్రియ పూర్తి చేశారు. ఇప్పటి వరకు చేసిందంతా కూడా కీలకమైన నేతల మధ్య పదవీ పంపకాలు కాబట్టి అంతా సర్దుబాటు చేసుకున్నారు. కానీ ఇప్పుడు ఈ నామినేటెడ్ పోస్టు భర్తీ పార్టీలో చాలా కీలకం. భవిష్యత్ నాయకత్వాన్ని తయారు చేసుకోవాడనికి ఇదో వేదికగా ఉపయోగపడుతుంది. అందుకే దీని కోసం అన్ని పార్టీల నేతలు ఎప్పటి నుంచో ఎదురు చూస్తుంటారు. అధికారంలో తమ పార్టీ ఉంటే ఏదో ఒక నామినేటెడ్ పదవి తెచ్చుకుంటే భవిష్యత్ లీడర్‌గా ఎదగవచ్చని ఆశపడుతుంటారు.

## వినేశ్‌కు పిటి ఉష పరామర్శ

- దేశమంతా అండగా ఉందని వెల్లడి
- అంతర్జాతీయ సమాజం దృష్టికి సమస్య
- పార్లమెంటులో ప్రకటన చేసిన మన్‌సుఖ్ మాండవీయ

న్యూఢిల్లీ,ఆగస్ట్7(నిజం చెపుతాం న్యూస్ ))

పారిస్ ఒలింపిక్స్‌లో తుది అంకానికి చేరువై..అనూహ్యంగా స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ అనర్హతకు గురైంది. పతక రేసులో ఉన్న ఆమె వైదొలగడం ప్రతి ఒక్కరిని షాక్‌కు గురిచేసింది. దీనిపై భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉష స్పందించారు. ఒలింపిక్ క్రీడాగ్రామంలోని పాలీక్లినిక్‌లో వినేశ్‌ను కలిశాను. భారత ఒలింపిక్ సంఘం, భారత ప్రభుత్వం, దేశం మొత్తం ఆమెకు అండగా ఉందని హామీ ఇచ్చాను. వినేశ్‌కు వైద్యపరంగా, భావోద్వేగపరంగా సాయం అందిస్తున్నాం. అనర్హత వేటు విషయాన్ని రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా.. 'యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్' దృష్టికి తీసుకెళ్లింది. వినేశ్‌ను ఫైనల్స్‌కు సిద్ధం చేసేందుకు ఆమె వైద్య బృందం అవిశ్రాంత ప్రయత్నం చేసింది‘ అని పీటీ ఉష వెల్లడించారు. ఈ అనర్హత వేటుపై కేంద్ర క్రీడాశాఖా మంత్రి మన్‌సుఖ్ మాండవీయ లోక్‌సభలో ప్రకటన చేశారు. వందగ్రాముల అధిక బరువు కారణంగా అనర్హతకు గురికావడంతో రెజ్లింగ్ 50 కేజీల విభాగం ఫైనల్ నుంచి వైదొలగాల్సి వచ్చిందని మాండవీయ వెల్లడించారు.

# వినేశ్ ఫొగట్‌పై అనర్హత



- నువ్వెప్పుడూ ఛాంపియన్‌వే
- ఓదారుస్తూ ప్రధాని మోడీ ప్రకటన
- పిటి ఉషతో కారణాలపై ఆరా



న్యూఢిల్లీ,ఆగస్ట్7నిజం చెపుతాం న్యూస్ )

పారిస్ ఒలింపిక్స్ రెజ్లింగ్ ఫైనల్‌కు చేరిన వినేశ్ ఫొగాట్ పతకం సాధిస్తుందని ఆశతో ఎదురుచూస్తున్న భారత అభిమానులకు షాక్ తగిలింది. 50 కేజీల విభాగంలో ఇవాళ రాత్రిఫైనల్‌లో వినేశ్ తలపడాల్సి ఉంది. ఈ క్రమంలో ఆమె బరువును చూసిన నిర్వాహకులు 100 గ్రాములు అదనంగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో వినేశ్‌పై అనర్హత వేటు వేస్తూ ఒలింపిక్ కమిటీ, రెజ్లింగ్ కమిటీ నిర్ణయం తీసు కున్నాయి. ఫైనల్ పోరులో పసిడి పతకం సాధిస్తుందన్న ఆశల వేళ ఈ వార్త కోట్లాది మంది భారతీయుల హృదయాలను ముక్కలు చేసింది. ఈ క్రమంలోనే అనర్హతపై ప్రధాని మోదీ స్పందిస్తూ వినేశ్‌ను ఓదార్చారు. వినేశ్.. నువ్వు ఛాంపియన్లకే ఛాంపియన్! నీ ప్రతిభ దేశానికి గర్వకారణం. భారతీయులందరికీ నువ్వు స్ఫూర్తిదాయకం. ఈ రోజు నీకు తగిలిన ఎదురుదెబ్బ ఎంతో బాధించింది. దీన్ని వ్యక్తం చేయడానికి నా దగ్గర మాటల్లేవు. కానీ,ఈ బాధ నుంచి బయటపడి నువ్వు బలంగా తిరిగి రాగలవని నేను నమ్ముతున్నా. సవాళ్లను ఎదిరించడం నీ నైజం. నీకు మేమంతా అండగా ఉన్నాం అని మోదీ భరోసానిచ్చారు. తాజా పరిణామాల వేళ భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉషతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. వినేశ్‌పై అనర్హతకు దారితీసిన పరిస్థితులపై ఆరా తీసిన ప్రధాని.. దీన్ని సవాల్ చేసేందుకు భారత్‌కు ఉన్న అవకాశాల గురించి అడిగి తెలుసుకున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. వినేశ్‌కు ఉపయోగపడుతుందనుకుంటే అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ వద్ద భారత్ నిరసనను బలంగా వ్యక్తపర్చాలని పీటీ ఉషకు సూచించినట్లు సమాచారం.

# పాదయాత్రలో ప్రజల గుండె చప్పుడు విన్నా



- మీ ఆశీర్వాదంతోనే డిప్యూటీ సీఎంను అయ్యా
- ఆదిలాబాద్‌ను గుండెల్లో పెట్టి చూసుకుంటా
- త్వరలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభిస్తాం
- ఆర్థిక ఇబ్బందులున్నా హామీలు అమలు చేస్తున్నం
- పిప్రిలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ఆదిలాబాద్,ఆగస్ట్7నిజం చెపుతాం న్యూస్ )

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని చెప్పారు. ఆదిలాబాద్ జిల్లా పిప్పిరిలో రూ.20.50 కోట్లతో పలు అభివృద్ధి పనులకు భట్టి విక్రమార్క భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు తాను ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో ప్రారంభించిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చరిత్రాత్మకమని భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో పిప్రిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు డిప్యూటీ సీఎం భట్టి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇక్కడి ప్రజల ఆశీర్వాదంతోనే తాను 32 రోజుల పాటు పాదయాత్ర చేశానని, ప్రజల గుండె చప్పుడు విన్నానని అన్నారు. రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకునేందుక గతంలో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేశాను. గత ఏడాది మార్చి 16న పిప్పిరి నుంచే పీపుల్స్ మార్చ్ ప్రారంభించాను. ఈ ఏడాది మార్చి 16న ఇక్కడే సభ పెట్టాలనుకున్నాం.. కానీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చింది. ఇవాళ జరిగే సభకు చాలా ప్రత్యేకత ఉంది. ఇక్కడి ప్రజల ఆశీర్వాదం వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. నియోజకవర్గంలో 3,500 ఇళ్లకు తగ్గకుండా ఏడాదిలో 4.50లక్షల ఇళ్లు నిర్మిస్తున్నాం. ఆరోగ్యశ్రీ కింద ఇచ్చే మొత్తాన్ని రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచాం అని భట్టి విక్రమార్క అన్నారు. మీ ఆశీర్వాదంతోనే డిప్యూటీ సీఎంను అయ్యానని భట్టి చెప్పారు.

# బీజేపీలో బీఆర్ఎస్ విలీనం దుష్ప్రచారం

**ఇలాంటి వార్తల ప్రచారంపై కెటిఆర్ ఆగ్రహం**

**న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరిక**

హైదరాబాద్,ఆగస్ట్7నిజం చెపుతాం న్యూస్ )

బీజేపీలో బీఆర్ఎస్ విలీనం లేదు.. అలా తప్పుడు వార్తలు ప్రసారం చేసిన వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటాం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ఈ మేరకు కేటీఆర్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ పైన, విలీనం లాంటి ఎజెండా పూరిత దుష్ప్రచారం చేస్తున్న మీడియా సంస్థలు, వ్యక్తులు వెంటనే ప్రజలకి వివరణ ఇవ్వాలి. లేదంటే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని కేటీఆర్ హెచ్చరించారు. 24 సంవత్సరాలుగా ఇలాంటి అనేక కుట్రలు, కుతంత్రాలు, కుట్రదారులను ఎదుర్కొన్న పార్టీ మాది. ఇవన్నీ దాటుకొని 24 ఏండ్ల పాటు నిబద్ధతతో, పట్టుదలతో అవిశ్రాంతంగా పోరాడి తెలంగాణ సాధించిన పార్టీ బీఆర్ఎస్. సాధించుకున్న తెలంగాణ సగర్వంగా నిలబెట్టుకొని, అభివృద్ధిలో అగ్రపథాన నిలిపాము అని కేటీఆర్ తెలిపారు. ఆత్మగౌరవం, అభివృద్ధిని పర్యాయపదాలుగా మార్చుకొని ఇతర రాష్ట్రాలకి ఆదర్శంగా ఉండేలా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాము. కోట్లాది గొంతుకలు, హృదయాలు తెలంగాణ ఆత్మగౌరవం, తెలంగాణ గుర్తింపు కోసం పోరాడుతున్నాయి కాబట్టే ఇది సాధ్యమైంది. ఎప్పటిలానే బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల కోసం నిలబడుతుంది.. పోరాడుతుంది. ఇప్పటికైనా అడ్డగోలు అసత్యాలను, దుష్ప్రచారాలను మానుకోవాలి. పడతాం, లేస్తం, తెలంగాణ కోసమే పోరాడుతాం? కానీ తలవంచం.. ఎన్నటికైనా ఎప్పటికైనా అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

# అసమగ్రంగా జివో 33 విడుదల

- లోకల్ తెలంగాణ విద్యార్థులకు తీరని నష్టం
- అడ్డదిడ్డంగా సర్కార్ నిర్ణయాలతో ఆందోళన
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



హైదరాబాద్,ఆగస్ట్ 7(నిజం చెపుతాం న్యూస్ )

కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల మన తెలంగాణ బిడ్డ.. మనకు నాన్ లోకల్ అవుతున్నాడని రేవంత్ రెడ్డి సర్కార్‌పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. మెడికల్ అడ్మిషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 33 సమగ్రంగా లేదని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. మన తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం గుడ్డెద్దు చెనులో పడ్డట్టు ఉంది. రాష్ట్ర భవిష్యత్‌ను, విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని సమగ్ర ఆలోచన లేకుండా అడ్డదిడ్డంగా వ్యవహరిస్తుంది. నిన్న మెడికల్ ఎంబీబీఎస్ అడ్మిషన్ల ప్రక్రియకు నోటిఫికేషన్ వచ్చింది. మన తెలంగాణ విద్యార్థులకు, భవిష్యత్ తరాలకు తీరని నష్టం చేసే విధంగా ఆ నోటిఫికేషన్‌లో నిబంధనలు ఉన్నాయి. అంటే మన పిల్లలే మనకు స్థానికేతరులుగా మారే ప్రమాదం ఉంది. కనీసం అధ్యయనం లేకుండా ఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్లలో ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్త నిబంధనలు విద్యార్థుల ప్రయోజనాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం నీళ్లు, నిధులు, నియామకాలు అనే అంశాల మీద జరిగింది. నియామకాలకు సంబంధించి కేసీఆర్ ప్రభుత్వం మన ఆకాంక్షలను నిజం చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగ నియామకాల్లో 60 శాతం లోకల్, 40 శాతం నాన్ లోకల్ రిజర్వేషన్లు ఉండే. 70 శాతం లోకల్, 30 శాతం నాన్‌లోకల్‌గా కూడా నింపేవారు. కానీ కేసీఆర్ శ్రద్ధ పెట్టి ఉద్యోగ నియామకాల విషయంలో రాష్ట్రపతి ఉత్తర్వుల సవరణ చేసి 95 శాతం లోకల్‌కు, 5 శాతం ఓపెన్ కోటాగా నిర్ణయించారు. జీవో నంబర్ 124.. 2018లో విడుదల చేశాం.

## హుజూర్నగర్ 14వ వార్డులో స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమం




హుజూర్నగర్ ఆగస్టు 7 (నిజం చెపుతాం)

తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో లో భాగంగా బుధవారం హుజూర్నగర్ పట్టణం 14వ వార్డులో స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమం గౌరవ చైర్మన్ వైస్ చైర్మన్ కమిషనర్ కౌన్సిలర్ శానిటేషన్ ఎస్ఐ ఆదేశానుసారం 14 వ వార్డులో ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పరిసరాలు శుభ్రంగా ఉండేలా మురికి వాటర్ దగ్గర దోమల నివారణ కు ఆయిల్ బాల్స్ ను అదేవిధంగా రోడ్ల వెంబడి పిచ్చి చెట్లు నరకడం దోమలు రాకుండా దోమల మందును పిచికారీ చేయించడం ఇంకా ఇతర పనులు చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో. వార్డు అధికారి సత్యనారాయణ . 14వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలపుడి యోహాన్. జవాన్ సీతారాములు ఆర్ పి ఇందిరాల నలిని. అంజమ్మ. పిచ్చయ్య. నారాయణ. పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## రాజేష్ ముదిరెడ్డి జన్మదినం సందర్భంగా రాజేషన్న యువసేన సభ్యుల ఔదార్యం



పెనపహాడ్ ఆగస్టు7 నిజం చెప్తాం:

మండల పరిధిలో గల మాచారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ రాజేష్ ముదిరెడ్డి జన్మదినోత్సవం సందర్బంగా మాచారం, విద్యానగర్, గుడిబండ మరియు అనిరెడ్డి గూడెం గ్రామాలలో రాజేష్ అన్న యువసేన సభ్యులు బాణాసంచా కాల్చి,కేక్ కట్ చేసి తమ నాయకుడు జీవితంలో ఇంకా ఉన్నత స్థితి కి చేరుకోవాలని ఆకాంక్షించారు. రాజేష్ ముదిరెడ్డి జన్మదినోత్సవ వేడుకలో భాగంగా రాజేషన్న యువసేన సభ్యులు ఈ రోజు పెనపహాడ్ ప్రభుత్వ పాఠశాలలో దాదాపుగా 20,000/ రూపాయల విలువగల ప్లేట్స్ మరియు గ్లాసులను విద్యార్థులకు అందచేయడం జరిగింది, భవిష్యత్తులో కూడా విద్యార్థులకు ఏ అవసరం వచ్చినా తాము ముందుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నకిరేకంటి రవి,ఉపాధ్యాలు, విద్యార్థులు మరియు రాజేషన్న యువసేన సభ్యులు భూక్యా నవీన్ , భూక్యా అనిల్, ఇంటికాల రాజేష్,పల్లె నాగరాజు,లొడంగి విజయ్, చక్రవర్తి, భూక్యా నాగు, వీరేందర్,లొడంగి వినయ్,కారింగుల లింగ స్వామి,హుస్సేన్,శివ,నితిన్, నాగార్జున శ్రవణ్, చిత్రం పవన్,భూక్యా సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం స్వేచ్ఛదనం పారిశుద్ధ్య కార్యక్రమాల పర్యవేక్షణ



ఎంపీడీవో వెంకటేశ్వరరావు

పెన్ పహాడ్ ఆగస్టు 7 నిజం చెబుతాం:

స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమంలో మూడవ రోజు భాగంగా మండలంలోని గూడెపుకుంట తండాలో నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలను ఎంపిడిఓ వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మురుగు కాలువలు పూడిక తీత, రోడ్లపై గుంతలను మట్టితో పూడ్చి రోలింగ్ చేయుట, తాగునీటి చేతి పంపులు, పైపైన్ల వద్ద మురుగునీరు నిలవకుండా గ్రామపంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహించిన పనులను ఆయన పర్యవేక్షించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛదనాన్ని ప్రతిఒక్కరూ అలవాటు చేసుకోవాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శి బచ్చలకురి సతీష్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనంతారం శ్రీ వెంకటేశ్వర ఎల్ 24 లిఫ్టు చైర్మన్ గా మలిగిరెడ్డి సంజీవరెడ్డి



పెన్ పహాడ్ ఆగస్టు 7 నిజం చెబుతాం:

మండల పరిధిలో అనంతారం గ్రామ శ్రీ వెంకటేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ 24 లిఫ్టు చైర్మన్గా వివిధ గ్రామాల రైతులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం సూర్యాపేటలో మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి లిఫ్టు ఇరిగేషన్ అభివృద్ధికి ప్రభుత్వము నుండి మీ వంతుగా సహాయ సహకారాలు అందించాలని చైర్మన్ విన్నవించకున్నారు. పెన్ పహాడ్ మండలం అనంతారం గ్రామ శ్రీ వెంకటేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ (ఎల్ 24) చైర్మన్ గా ఏకగ్రీవకంగా ఎన్నికైన మల్లి రెడ్డి సంజీవ రెడ్డి నిజం న్యూస్ తో మాట్లాడుతూ రైతులు నాపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా రైతులకు అందుబాటులో ఉండి సాగునీరు లిఫ్ట్ ద్వారా అందించే విధంగా అందరి సహాయ సహకారాలతో లిఫ్ట్ నడిపిస్తానని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో అనంతారం గ్రామ శాఖ అధ్యక్షుడు గజ్జెల సైదిరెడ్డి గ్రామంలో వివిధ పార్టీల రైతులు రైతు సోదరులు పాల్గొన్నారు.

# నా వారసులు ను నాకు అప్పగించండి

### చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సూచన మేరకు

### జిల్లా ఎస్పీ కి పిర్యాదు చేయాలని చెప్పిన సి డబ్ల్యూ సి

మోతె ఆగస్టు 7 ( నిజం చెపుతాం )

బుధవారం నా పిల్లలను నాకు అప్పగించండి అంటూ సూర్యాపేట జిల్లా ఎస్పీ కి పిర్యాదు చేయాలని సి డబ్ల్యూ సి సూచన మేరకు బాధితుడు జిల్లా విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మోతె మండలం పరిధిలోని ఉర్లుగొండ గ్రామానికి చెందిన మలకల పల్లి నాగయ్య కూతురు జిల్లా పద్మ అయిన నా భార్య కు ఇద్దరు అబ్బాయిలు కాగా 2023 ఏప్రిల్ 14 న వ్యక్తి గత కారణాల తో ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకోవడం తో అత్త మామ బావ మార్థులు కలిసి నాపై తప్పుడు కేసులు పెట్టీ జైలు లోపెట్టారు సుమారు ముప్పై రోజుల



తరువాత పోస్టుమార్టం రిపోర్ట్ లో తనకు తాను గా ఉరి వేసుకొని ఆత్మ హత్య చేసుకున్నట్లు రావడం తో నన్ను బెయిల్ పై విడిదల చేశారని అప్పటి నుండి నా పిల్లలను నా వద్దకు రాకుండా చేస్తున్నారని మా మామ మరియు బావ మూర?ంగా కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతూ నా కుమారుల లను నా వద్దకు రాకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఖమ్మం జిల్లా సి డబ్లూ సి వారికి పిర్యాదు చేయడం తో పిల్లలను తండ్రి వద్దకు చేర్చాలని నోటీసులు ఇచ్చారనీ అయిన నోటీసులు పట్టించుకోవడం లేదని బోరున విలపించాడు సూర్యాపేట జిల్లా కు చెందిన సి డబ్ల్యూ సి కి పిర్యాదు చేయగా సూర్యాపేట జిల్లా ఎస్పీ కి పిర్యాదు చేయాలని కోరారనీ తెలిపారు సుమారు పది సంవత్సరాల వయస్సు కలిగిన నా వారసులను నాకు అప్పగించి నాకు న్యాయం చేయాలని పిల్లల ఎదుగుదలకు విద్యా కు సహకరించాలని వేడుకుంటున్న బాధితుడి మొర ఆలకించే నాథుడి కోసం ఎదురు చూస్తున్నట్లు తెలిపాడు.

# ఐదు కోట్లు ఇస్తామని ఆశ చూపి 60 లక్షలు టోకరా కేసు చేజ్ చేసిన పోలీసులు

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 7 (నిజం చెపుతాం)

ఏ 5 కోట్ల రూపాయలు అప్పుగా ఇస్తామని నమ్మబలికి వడ్డీగా 60 లక్షల రూపాయలు ముందుగా తీసుకురమ్మని ఆవిధంగా తెచ్చిన 60 లక్షల రూపాయలు దోచుకుని పరారైన నిందితులను 24 గంటల్లో అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 60 లక్షల రూపాయలు స్వాదీనం చేసుకున్న నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పోలీసులు.

మిర్యాలగూడలో మీడియాకి వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపిఎస్..

ఫిర్యాది వివరాలు:

1. మహ్మద్ అబ్దుల్ సమీరా %ూ/శీ% ఖదీర్, వయస్సు: 33 సంవత్సరాలు, ముస్లిం, %ూఎ౨%: వ్యాపారం,%=/శీ% చందానగర్, హైదరాబాద్. (ఫిర్యాది)

నిందితుల వివరాలు:

%ూూ%-7) కండెల అనుపమ %ఔ/శీ% సుంకన్న, వయస్సు: 35 సం.లు, కులం: యెరుకల, వృత్తి: చిక్కువెంట్రుకల వ్యాపారం, %=/శీ% ఎల్బి నగర్, హైదరబాద్.

%ూూ%-8) కండెల వీరమ్మ %ఔ/శీ% మారయ్య, వయస్సు: 65 సం.లు, కులం: యెరుకల, %=/శీ% గాంధీనగర్, మిర్యాలగూడ టౌన్,నల్లగొండ జిల్లా. %చీ/శీ ాదీ% నగర్, మంచురాబాద్, హైదరాబాద్.

%ూూ%-9) కండెల వెంకటమ్మ %ఔ/శీ% పోషయ్య, వయస్సు: 32 సం.లు, కులం: యెరుకల, వృత్తి: వంట పని, %=/శీ% కొంపెల్లి, హైదరబాద్.

పరారీలో ఉన్న నిందితులు: %ూూ%-1) కండెల గణేష్ ఏ ప్రవీణ్, %ూూ%-2) మల్లికార్జున్, %ూూ%-3) విజయ్, %ూూ%-4) రాజు, %ూూ%-5) వీరన్న %ూూ%-6) గంగమ్మస్వాదీనం చేసుకున్నా సొత్తు: 1) 60 లక్షల రూపాయల నగదు. 2) మనీ కౌంటింగ్ మిషన్ :నేరం జరిగిన విధానం:

ఫిర్యాది %హీూ% సమీర్ %=/శీ%చందానగర్, హైదరాబాద్ గారు నిజామాబాద్ లో రియల్ ఎస్టేట్ వ్యాపారంకు సంబంధించి అత్యవసరంగా 5 కోట్ల రూపాయల అవసరమై శ్రీకాంత్ (వివరాలు తెలియవలసి ఉన్నవి) అనే మధ్యవర్తి ద్వారా మిర్యాలగూడ పట్టణం గాంధీనగర్ చెందిన కండేల గణేష్ మరియు మల్లిఖార్జున్ లను సంప్రదించగా వారు 5 కోట్ల రూపాయలు అప్పుగా సమకూర్చుడానికి ఒప్పందం చేసుకొని ముందుగా తేదీ 31-07-2024 రోజున ఫిర్యాది అబ్దుల్ సమీర్ ను నమ్మించడానికి 90 లక్ష రూపాయలు ఇచ్చి వారి వద్ద నుండి బ్లాంక్ చెక్కులు, ప్రామిసరీ నోట్లు, ఇంటి కాగితాలు తీసుకున్నారు.

ఆతరువాత ఫిర్యాది సమీర్ 5 కోట్ల రూపాయల గురించి గణేష్, మల్లిఖార్జున్ లను సంప్రదించగా వారు ఫిర్యాదిని సోమవారం తేదీ 05-08-2024 రోజున




తాము మొదటగా ఇచ్చిన 90 లక్షల రూపాయలు తీసుకొని వాటితో పాటుగా తాము ఇవ్వబోయే 5 కోట్ల రూపాయల అప్పుకు వడ్డీగా 60 లక్షల రూపాయలు తీసుకొని మిర్యాలగూడకు రమ్మని చెప్పగా, ఫిర్యాది తన వ్యాపార భాగస్వాములతో కలిసి తేదీ 05-08-2024 రోజు సాయంత్రం 4 గంటల ప్రాంతంలో మిర్యాలగూడ గాంధీనగర్ లో గల వీరన్న ఇంటికి వచ్చినారు. ఫిర్యాది తనతో పాటు మొదట నిందితులు అప్పుగా ఇచ్చిన 90 లక్షల రూపాయలు మరియు నిందితులు ఇవ్వబోయే 5 కోట్ల రూపాయలకు వడ్డీగా 60 లక్షలు విడివిడిగా మొత్తం ఒక కోటి 50 లక్షలతో వచ్చినారు.

అప్పటికే ఒక పథకం ప్రకారం మిర్యాలగూడ గాంధీనగర్ లో వీరన్న ఇంటి వద్ద హాజరుగా ఉన్న నిందితులు గణేష్, మల్లిఖార్జున్, విజయ్, రాజు, గంగమ్మ, అనుపమ, వెంకటమ్మ మరియు వీరమ్మ ఫిర్యాది మరియు అతని స్నేహితులతో మాట్లాడి మొదటగా వారి వద్ద నుండి తాము వడ్డీగా ఇచ్చిన 90 లక్షల రూపాయలు తీసుకొని వారి వద్ద నుంచి తీసుకున్న చెక్కులు, ప్రాంసరీ నోట్లు, ఇంటి కాగితాలు తిరిగి ఇచ్చినారు.

ఆతర్వాత ఫిర్యాది అతని స్నేహితులు తమకు అప్పుగా ఇస్తానన్న 5 కోట్ల రూపాయల గురించి అడగగా నిందితులు ఫిర్యాదిని 5 కోట్లకు ముందుగా వడ్డీగా తీసుకొచ్చిన 60 లక్షలు చూపించమని కోరగా ఫిర్యాది అతని స్నేహితులు వారు వడ్డీగా తెచ్చిన 60 లక్షల రూపాయలు చూపెడుతుండగా హఠాత్తుగా నిందితులు కండేల గణేష్, మల్లికార్జున్, విజయ్, రాజులు మిగతా వారితో కలిసి వారిపై దాడి చేసి వారిని కొట్టి వారి వద్ద 60 లక్షల రూపాయలు గల బ్యాగు దోచుకుని పారిపోయినారు. ఆతర్వాత ఫిర్యాది అతని స్నేహితులు తేరుకుని నిందితులను వెంబడించే ప్రయత్నం చేయగా మిగతా నిందితులు గంగమ్మ, అనుపమ, వీరమ్మ, వెంకటమ్మలు ఫిర్యాది అతని స్నేహితులపై రాళ్లతో దాడి చేసి తర్వాత వాళ్ళుకూడా పారిపోయారు.

:నేరస్తులు పట్టుబడిన విధానం:

ఇట్టి నేరానికి సంబంధించి సమాచారం అందుకున్న మిర్యాలగూడ 1 టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్, ఎస్.ఐ. శేఖర్ వారి సిబ్బందితో తక్షణమే నేర స్థలమునకు చేరుకుని నేరస్థలాన్ని నిర్బంధించినారు. ఆవెంటనే మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు గారి ఆదేశాల మేరకు మిర్యాలగూడ టూ టౌన్ ఇన్స్పెక్టర్ నాగార్జున, వారి సిబ్బంది, ఎస్ఐ మిర్యాలగూడ రూరల్ వారి సిబ్బంది సహకారంతో నేరస్థలంను చేరుకొని ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నేరస్థలంను, చుట్టుపక్కల సోదాలు నిర్వహించగా ఈరోజు తేదీ 07-08-2024 రోజు 10:30 గంటలకు నిందితులు అనుపమ, వీరమ్మ, గంగమ్మ ముగ్గురు పిర్యాది దగ్గర దోచుకున్న 60 లక్షల రూపాయలతో పరారీలో ఉండగా నమ్మదగిన సమాచారం పై మిర్యాలగూడ ఇన్స్పెక్టర్ సుధాకర్, ఎస్ఐ శేఖర్ వారి సిబ్బంది మిగతా అధికారుల సహకారంతో అట్టివారిని పట్టుబడి చేసి వారి వద్ద నుండి పూర్తిగా 60 లక్షల రూపాయలు స్వాధీనం చేసుకోనైనది. పట్టణంలో సంచలనం కలిగించిన భారీ నేరాన్ని మిర్యాలగూడ %ఞూ% కె. రాజశేఖర్ రాజు గారి నేతృత్వంలో 24 గంటల్లో ఛేదించిన మిర్యాలగూడ 1 టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్, ఎస్.ఐ. శేఖర్ వారి సిబ్బంది, మిర్యాలగూడ టూ టౌన్ ఇన్స్పెక్టర్ నాగార్జున వారికి సహరించిన ఎస్ఐ మిర్యాలగూడ రూరల్ ను జిల్లా ఎస్పి గారు ప్రత్యేకంగా అభినందించనైనది.

## పుట్టపాక ఉమెన్స్ హ్యాండ్లూమ్స్ ఇక్కత్ ప్రొడక్ట్స్ సొసైటీ స్టాల్ సందర్శించిన చేనేత మంత్రివర్యులు, నాగేశ్వరరావు,మంత్రి సీతక్క

సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు 7 (నిజంచెపుతాం)

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా హైదరాబాదులోని పీపుల్స్ ప్లాజాలో చేనేత వస్త్ర ప్రదర్శన స్టాల్ లను ఏర్పాటు ఏర్పాటు చేశారు.ఈ ఎగ్జిబిషన్లో పుట్టపాక ఉమెన్స్ హ్యాండ్లూమ్స్ ఇక్కత్ ప్రొడక్ట్స్ స్టాల్ సంఖ్య 1ఒకటి వద్దకు చేనేత,జౌళీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు,మంత్రి సీతక్క సందర్శించినారు.

పుట్టపాక ఉమెన్స్ హ్యాండ్లూమ్స్ ఇక్కత్ ప్రొడక్ట్స్ సొసైటీ వద్ద మంత్రి సీతక్క చేనేత వస్త్రాలను ప్రోత్సహించుటకు పుట్టపాక చేనేత చీరను కొనుగోలు చేశారు. మాజీ సర్పంచ్ సామల భాస్కర్, చేనేత సమస్యల గురించి తెలియజేస్తూ చేనేత సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగించాలని,కొత్తగా సంక్షేమ పథకాలు అమలు చేయాలని చేనేత కళాకారులు తీసుకున్న చేనేత రుణాలను మాఫీ చేయవలసినదిగా విన్నవించారు.దీనికి మంత్రి స్పందిస్తూ ముఖ్యమంత్రి తో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీ కమర్తపు మురళి,ప్రముఖులు,స్టాల్ ను నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు శ్రీమతి సామల విజయలక్ష్మి,యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి మహిళా సంఘం అధ్యక్షులు శ్రీమతి గజం పుష్పలత, సామల హర్షిత్,తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ జర్నలిస్టు పురస్కారాన్ని అందుకున్న బైరి విశ్వనాథం గౌడ్



ఆలేరు ఆగస్టు 7 (నిజం చెపుతాం)

"అమ్మా, నాన్న మరియు అన్నయ్య" ఆశిస్సులతో ఎస్.ఎల్.పి సంస్థ అందించే కళాకార్ మరియు సేవా రత్న పురస్కారాన్ని టి.ఆర్ 9 టివి యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక గ్రామనికి చెందిన ప్రతినిధి భైరి విశ్వనాథం గౌడ్ అందుకున్నారు.బుధవారం నాడు హైదరాబాద్ లోని త్యాగరాయ గాన సభలో ప్రజా యుద్ధనౌక ఏపూరి సోమన్న,ఎల్ వి సేవా వేదిక చైర్మన్ ఎల్.వి కుమార్,హైకోర్టు అడ్వకేట్ రాపోలు ప్రభాకర్,ఐ వి ఎఫ్ రాష్ట్ర అద్యక్షులు ఉప్పల్ శ్రీనివాస్, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్ బంద్రు శోభారాణి ల చేతులమీదుగా "ఉత్తమ జర్నలిస్ట్ పురస్కారాన్ని" అందుకున్నారు.ఈ సందర్భంగా విశ్వనాథం గౌడ్ మాట్లాడుతూ ఈ జర్నలిస్ట్ పురస్కారం ద్వారా బాధ్యత మరింతగా పెరిగిందన్నారు.అవార్డుల పురస్కార కార్యక్రమంలో ఎస్ఎల్ పి ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న,ఎస్ జె ఆర్ ఫౌండేషన్ చైర్మన్ లు సామ శ్రీధర్,పంజాల వెంకట్ గౌడ్,తెలంగాణ మహిళా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గంగపురం పద్మ,ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య,ఐ. వి. ఎఫ్. జిల్లా అధ్యక్షులు కుక్కటపు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ గ్రామానికి నీటిని విడుదల చేయండి...ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు-ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 7 (నిజం చెపుతాం)

ఈరోజు మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులు ఎస్ ఈ, డి ఈ, ఏ ఈ మరియు ఇతర అధికారులతో నిర్వహించిన సమావేశంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతీ గ్రామానికి ప్రతీ ఎకరాకు నీటిని అందించాలి ... నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రతీ కాలువ ప్రతీ కెలాను విడుదల చేయండి అలాగే ఏదైనా కాలువాలు చెట్లు మొలచి, చెత్త అధికంగా ఉండి నీటి సరఫరా ఆగిపోతే వెంటనే అలాంటి కాలువలను గుర్తించి శుభ్రపరచండి అని ఆదేశించారు ... రైతులు ఎవ్వరూ ఇబ్బంది పడకుండా వారికి సహకరించాలని అన్నారు.

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 7 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన అయితరాజు వెంకటమ్మ,కు సీఎం రిలీఫ్ ఫండ్ 18,000 పద్దెనిమిది వేల రూపాయలు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరయ్యాయి.ఈ చెక్కును మండల యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు నాతి లక్ష్మణ్ గౌడ్, బాధితులకు మహిళకు అందించారు.

## ఉపాధి హామీ అటెండర్ల వేతనాలు పెంచాలని ముఖ్యమంత్రి కి లేఖ -జాజుల లింగంగౌడ్



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 7 (నిజం చెపుతాం)

గత 14 సంవత్సరాలుగా రోజుకు రూ.174 చొప్పున నెలకు రూ.5,200 వేతనంతో పనిచేస్తున్నటువంటి ఉపాధి హామీ కార్మికులను ఆదుకోవాలని ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి లేఖ రాసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 540 మంది అటెండర్లు పనిచేస్తున్నారని రోజుకు వీరు 10 గంటలు పనిచేస్తున్న వీళ్ళకి ఇచ్చేది కేవలం నెలకు రూ.5,200 మాత్రమే ఇస్తున్నారని చాలీ చాలని జీతంతో బతుకులు 14 సంవత్సరాలుగా వెళ్లదీస్తున్నారని ఉపాధి హామీ పనులకు వెళితే రోజుకు రూ.300 కూలీ చెల్లిస్తున్నారని వారి కంటే కూడా వీళ్లకు తక్కువ వేతనం ఇస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.వెంటనే వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని,వేతనాన్ని రూ.20 వేలకు పెంచాలని విధులు నిర్వహిస్తూ మరణిస్తే వారికి ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని లేఖలో జాజుల పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బూడిద మల్లిఖార్జున యాదవ్,లింగుస్వామి పాల్గొన్నారు.

## బీసీ కుల గణన చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మందుల రవి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 07(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బీసీ కుల గణన చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ..బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మందుల రవి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం రోజు విలేకరులతో మాట్లాడుతూ...బీసీలోని అన్ని కులాలకు సమన్వయం జరగాలని అందరికీ సమానమైన వాటా దక్కాలని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ అమలు పరచాలని చట్ట సభల్లో రిజర్వేషన్ పెంచాలని నేడు బీసీలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా విద్యా ఉద్యోగ రంగాల్లో వెనుకబడి ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మేమెంతో మాకు అంతే ఇవ్వాలని ప్రభుత్వానికి తెలియజేశారు. నేడు ప్రభుత్వలు బీసీలను ఓటు బ్యాంకింగ్ గానే ఉపయోగించుకుంటున్నాయి కానీ బీసీలకు న్యాయం చేయడం లేదని అన్నారు. దేశ జనాభా లోనే అగ్ర జనాభా ఉన్న బీసీలను ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు అటు కేంద్ర ప్రభుత్వాలు అణిచి వేసే ప్రయత్నం చేస్తూ శాసించే స్థాయిలో ఉన్న బీసీలను బిక్షగాలను చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు ప్రభుత్వం తీరుకు రెండు కోట్ల బీసీ ప్రజానీకం అగ్రహం వ్యక్తం చేస్తున్నారని బీసీల కుల గణన చేసిన తర్వాతే స్థానిక సంస్థల్లో వెళ్లాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఓపెన్ టెన్త్,ఇంటర్ అడ్మిషన్లు

**-చెన్నాయిపాలెం ఉన్నత పాఠశాల**




మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 7(నిజం చెపుతాం). వివిధ కారణాలతో చదువు మధ్యలో మానివేసిన వారి కోసం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైట్(టి ఓ ఎస్ ఎస్)ఆధ్వర్యంలో నిర్వహించబడే ఓపెన్ టెన్త్, ఇంటర్ విద్యార్థులకు అడ్మిషన్లు ఈనెల 8 గురువారం నుండి ప్రారంభం అవుతాయని ఆసక్తి,అవసరం వున్నవారు అడ్మిషన్లు పొందాలని చెన్నైపాలెం ఉన్నత పాఠశాల కో ఆర్డినేటర్,సహాయ కో ఆర్డినేటర్లు ఉమ్మడి సైదిరెడ్డి,మాలోత్ దశరథ్ నాయక్ లు తెలిపారు.బుదవారం విలేఖర్లతో మాట్లాడుతూ చదువు మధ్యలో మానివేసిన వారికి ఇది వరమని వెంటనే అడ్మిషన్లు తీసుకొని కోర్సులు పూర్తి చేసుకోవాలని సూచించారు.ఓపెన్ పదవ తరగతి అడ్మిషన్ల కోసం వారు చదివిన రికార్డు షీట్,ఆధార్ కార్డు,కుల ధ్రువీకరణపత్రం,ఫోటో సమర్పించాలని,ఇంటర్ అడ్మిషన్ల కోసం పదవ తరగతి పాస్ మెమో ,టీసీ, కులధృవీకరణ పత్రం,ఆధార్ కార్డు,ఫోటో లతో అడ్మిషన్లు పొందవచ్చని తెలిపారు. ఇంటర్ కోర్సు ఒకే సంవత్సరంలో పూర్తి చేసుకోవచ్చని తెలిపారు.వివరాలకు చెన్నైపాలెం ఉన్నత పాఠశాలలో సంప్రదించాలని లేదా 9849573645,8555917912 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## క్రైస్తవ సంఘాల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కి వినతి పత్రం-క్రైస్తవ సంఘాలు



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 7 (నిజం చెపుతాం)

లిసమస్యల పరిష్కారమునకు వినతిలిమిర్యాలగూడ:

మిర్యాలగూడ నియోజకవర్గ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం మిర్యాలగూడ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిర్యాలగూడ నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి గారిని క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్ష లు: ముండ్ల గిరి కాంతయ్య ఉపాధ్యక్ష లు : దైద సల్మాన్ రాజు ప్రధానకార్యదర్శి: చిలుక విద్యాసాగర్ గౌరవపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేస్తు నియోజకవర్గంలోని క్రైస్తవ సంఘాల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేగారు స్పందించి క్రైస్తవ సంఘాల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## ముల్కలకాలువ ఆరవ బ్లాకు సాగర్ కాల్వకు రిపేరు- పోలగాని వెంకటేష్ గౌడ్



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 7(నిజం చెపుతాం).

ఈరోజు ములకల కాలవ 6 వా బ్లాకు సాగర్ కాల్వను రైతులు పొక్లిన్ తోటి కాలువ తీపించడం జరుగుతున్నది ఇట్టి కాలువను పరిశీలించి పూడిక తీపియడం జరుగుతున్నది మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్ మాజీ ఎంపిటిసి రాగిరెడ్డి జగ్గారెడ్డి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయిన్ చైర్మన్ పోలగని వెంకటేష్ గౌడ్ గారు కాంగ్రెస్ నాయకులు రాగిరెడ్డి మోహన్ రెడ్డి గారు కుర్ర ఎంకన్న యాదవ్ ఎన్ఎస్పి కాలువ వర్క్ ఇన్స్పెక్టర్ రవిరైతులు పాల్గొన్నారు.

# డయేరియాపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

**జిల్లా ఇమినైజేషన్ అధికారి డాక్టర్ కె.రామకృష్ణ**



మోటకొండూరు: ఆగస్టు 7(నిజం చెపుతాం)

వర్షాకాలంలో చిన్నారులకు ప్రభలే డయేరియా పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా ఇమినైజేషన్ అధికారి డాక్టర్ కే రామకృష్ణ సూచించారు. స్టాప్ డయేరియా క్యాంపెయిన్ భాగంగా బుధవారం మోటకొండూరు పీహెచ్ సి ని సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్శనలో భాగంగా సబ్ సెంటర్, పి.ఎస్.హెచ్.సి లోని వివిధ రకాల రికార్డులను పరిశీలిం చారు. సిబ్బంది పనితీరును పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలు రకాల సూచనలు చేశారు. వైద్య సేవలను మరింతగా విస్తరించాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ..ఈ నెల 3వ తేది వరకు స్టాఫ్ డయేరియా కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. తమ పిల్లలకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు.సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. గృహ సందర్శన చేసి ఓ.ఆర్.ఎస్ పంపిణీలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డా.హారిక,డి.పి.హెచ్ ఎన్.సత్యవతి,హెచ్.ఈ.ఓ భువనగిరి సత్యనారాయణ,పి హెచ్.ఎన్ దేవ వర, హెచ్.ఈ.ఓ నరసయ్య, సూపర్వైజర్లు సుగుణ, అంజు,ఫార్మసిస్ట్ మమత, ల్యాబ్ టెక్నీషియన్ సునీత,ఏఎన్ఎం ధనమ్మ,పి.హెచ్.సి సిబ్బంది,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## తల్లిపాల అవగాహన వారోత్సవం



మునుగోడు ఆగష్టు 07(నిజం చెపుతాం):మునుగోడు మండలంలోని ఊరుకోండి గ్రామంలో అంగన్వాడీ ల ఆద్వర్యంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా శిశువులకు ఆరు నెలలపాటు తప్పనిసరిగా తల్లి పాలను పట్టించాలని.. తల్లి పాల ప్రాముఖ్యతను...వాటిలో ఉండే శిశువులకు అందే పోషకాల గురించి తల్లులకు అవగాహన కల్పిస్తున్న రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రవీందర్ రెడ్డి,అంగన్వాడీ టీచర్ మంగమ్మ,ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి,ఆశ వర్కర్ లింగమ్మ,ఫీల్డ్ అసిస్టెంట్ సుదర్శన్, తల్లుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు...

# మునుగోడులో త్రాగడానికి నీరు లేని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం





మునుగోడు ఆగష్టు 07 (నిజం చెపుతాం): మునుగోడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత సం.రం.నుండి పని చేయని వాటర్ ఫిల్టర్ ఆసుపత్రికి వచ్చిన రోగులకు త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్న రోగులు. వాటర్ అని అడిగితే బయటికి వెళ్లి తాగండి అని చెప్తున్నారు ఒక చిన్న కుండ పెట్టారు అందులో వాటర్ లేవు ఏమి చేయలేక రోగులు బయటి నుండి వారి బాటిల్స్ లో వాటర్ తెచ్చుకుంటున్నారు. ఇది పట్టించుకునే నాధుడు ఎవరు లేరా అని చెప్పుకుంటున్నారు...

## బదిలీపై వెళుతున్న గ్రంథ పాలకులు జూనియర్ అసిస్టెంట్ కి సన్మానం



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 7 (నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో గత 6 ఆరు సంవత్సరాలుగా గ్రంథ పాలకులుగా సేవలందించిన బొమ్మగాని లక్ష్మయ్య, హైదరాబాద్ మలక్పేటలోని జూనియర్ కళాశాలకు బదిలీ అయ్యారు,అదేవిధంగా కళాశాలలో జూనియర్ అసిస్టెంట్ గా 4 నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకుని వలిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బదిలీ అయిన లలిత,ని కళాశాల లెక్చరర్స్ అందరూ కలిసి సన్మానించి వీడ్కోలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ ముత్యాలు,మాధవి,జనార్ధన్, కౌసర్ బేగం,భాస్కర్,రమేష్, లింగయ్య,లక్ష్మీనరసింహ, నరసింహ,నరసింహ రావు, శేఖర్,ఉష,శ్రావణ్,తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు7(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేనేత సమస్యలను పట్టించుకోవాలని చేనేత కార్మిక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం డైరెక్టర్ సూరెపెల్లి జెన్నెయ్య,వంగరి రఘు,మేనేజర్ విడెం వెంకటేశం,చేనేత కార్మికులు మేకని రామకృష్ణ,ఎల్ అశోక్,సింగం కృష్ణ,సూరపల్లి జవహర్,దోర్నాల కృష్ణ బాబు,చెరుపల్లి అంజయ్య,పుట్టపర్తి రాజు,విష్ణు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎస్సీ డిక్లరేషన్ సంపూర్ణంగా అమలు చేయాలి బిజెపి



మునుగోడు ఆగష్టు 07 (నిజం చెపుతాం): జిల్లా కమిటీ పిలుపుమేరకు ఈరోజు బుధవారం మునుగోడులో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎస్సీ డిక్లరేషన్ సంపూర్ణంగా అమలు చేయాలని మీ ద్వారా ఈ ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాం అని మునుగోడు దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య ఆధ్వర్యంలో ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి బొడిగ అశోక్ గౌడ్, మండల అధ్యక్షుడు పెంబల జానయ్య, జిల్లా నాయకులు బొడ్డు నాగరాజుగౌడ్, ఖమ్మం పాటి నరసింహ, మండల ప్రధాన కార్యదర్శులు అక్కెనపల్లి సతీష్, వడ్డేపల్లి శంకర్, పందుల నరేష్, నెలికంటి రమేష్, మాజీ వైస్ ఎంపీపీ కర్నాటి లింగయ్య, మండల ఉపాధ్యక్షులు చొల్లేటి బ్రహ్మచారి, ఏర్పుల కాంతి కుమార్, డాం విష్ణు, సీనియర్ నాయకులు పందుల నరసింహ, బూత్ అధ్యక్షులు ఏర్పుల నాగేష్, గోలి నాగేందర్, దళిత మోర్చా మండల కార్యదర్శి బొంతల కృష్ణయ్య పాల్గొన్నారు...

## స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు



మునుగోడు ఆగష్టు 07(నిజం చెపుతాం): మునుగోడు మండల కేంద్రానికి చెందిన మిర్యల నాగరాజు తండ్రి మిర్యాల వెంకటేశం అనారోగ్యంతో మృతిచెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న తోటి విద్యార్థులు వాట్సాప్ వేదికగా చేసుకొని 28000/- రూపాయలను జమ చేసి వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారికి స్నేహితులు పెరుమాండ్ల ప్రణయ్ కుమార్,ప్రసాద్ కిరణ్, ఉప్పర బోయిన శివ శంకర్, బొమ్మగాని అనిల్, దోమనపల్లి సతీష్, చేపూరి శివ కుమార్, మరియు తదితరులు పాల్గొనడం జరిగింది...

## పర్యావరణ పరిరక్షణ కోసం పట్టణాలు గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలి-బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 7(నిజం చెపుతాం). ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛధనం-పచ్చదనం 5 రోజుల కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు రోజు మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో నిర్వహించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటడం జరిగింది.. అనంతరం అధికారులతో మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం, పట్టణాలు, గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలి అనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లి ఈ ఐదు రోజుల వినూత్నమైన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది .. కావున అధికారులు, గ్రామపంచాయతీ , సిబ్బంది, ప్రజలు అందరు సమన్వయం చేసుకొని బాధ్యతగా పనిచేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.. అలాగే ప్రస్తుతం వస్తున్న విష జ్వరాలని పూర్తిగా కట్టడి చేయాలి అంటే తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఈ కార్యక్రమంలో మొక్కలు నాటడంతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రజలను ప్రేరేపించాలి అని అన్నారు.. అనంతరం స్కూల్ పిల్లలతో కలసి మాట్లాడి మధ్యాహ్నం భోజన సదుపాయాలు గురించి తెలుసుకున్నారు .. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో , గ్రామ అధికారులు కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు



నేతన్నను ఆదుకోండి..బీసీ సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్

రాజపేట,ఆగష్టు 7(నిజం చెపుతాం)

దేశంలోనే అతిపెద్ద ఉత్పాదక రంగమైన చేనేత రంగానికి తగిన నిధులు కేటాయించి నేత కార్మికులను ఆదుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను బీసీ సంక్షేమ సంఘం నేత ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బుధవారం రాజపేట మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో చైతన్య ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు సంబంధించిన త్రిఫ్ట పథకాన్ని యధావిధిగా అమలు చేయాలన్నారు. 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న చేనేత కార్మికునికి పెన్షన్ సదుపాయం కల్పించాలని , అదేవిధంగా హ్యాండ్లూమ్, పవర్ లూమ్, కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నూతన పాలకమండల్లు ప్రకటించాలన్నారు. చేనేత కార్మికులు తయారుచేసిన వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అప్పుల భారంతో ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుల కుటుంబాలకు 20 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు . సమగ్ర కులగనన చేపట్టి బీసీ రిజర్వేషన్ల పెంపుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పవర్ లూం సొసైటీ అధ్యక్షుడు ఆడెపు లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు ఆడెపు ఆడెపు శ్రీశైలం, పద్మశాలి సంఘం నేతలు బల్ల దామోదర్, భోగ జ్ఞానేందర్, చేనేత మ్యక్స్ సొసైటీ ఉపాధ్యక్షులు సుంచు నారాయణ, పొట్ట బత్తిని నరహరి, నరేందర్, గర్దాసు శ్రీశైలం, ఆడెపు శేఖర్, ఆడెపు గణేష్, సకినాల చిరంజీవులు, ఆడెపు వెంకటేశం, సకినాల ఉపేందర్, సకినాల శ్రీనివాస్, సకినాల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కీర్తి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు



వలిగొండ ఆగస్టు 7 (నిజం చెపుతాం)

భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి క్యాంప్ ఆఫీసులో బుధవారం వలిగొండ మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయన కూతురు కీర్తి రెడ్డికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంగాపురం సతీష్ గౌడ్, రెడ్ల రేపాక మాజీ సర్పంచ్ మాద శంకర్ గౌడ్, బత్తిని నాగేష్ గౌడ్, యువజన నాయకులు లింగస్వామి, ఉదయ్ కుమార్, మనోజ్, సాయి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 7 (నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన ఓ పేదింటి ఆడబిడ్డ పెళ్లికి మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ చేయూతనందించారు.చిలువేరు సంజీవ,నర్సమ్మ దంపతుల కుమార్తె వివాహానికి 10,000/- పదివేల రూపాయల మొత్తాన్ని బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వారి కుటుంబనికి అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం,నాయకులు పాశం కృష్ణ,వడ్డెపల్లి రాములు సాగర్,రాసాల వెంకటేష్,బాకారం నాగరాజు, శికిలమెట్ల ప్రభాకార్,చిలువేరు వెంకులు,చిలువేరు వెంకటేష్,చిలువేరు జంగయ్య,గుండమల్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాలు ప్రాముఖ్యత వారోత్సవాలు



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు7(నిజంచెపుతాం)

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా అప్పుడే తల్లి పాల ప్రాముఖ్యతను పుట్టిన శిశువుకు తల్లిపాలు అందించడం ఎంతో శ్రేయస్కరమని పిల్లల ఎదుగుదలకు కూడా ఎంతగానో ఉపయోగపడుతుందని పిల్లలు ఎదుగుతున్న సమయంలో పిల్లల ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడుతుందని పిల్లలు అన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీదేవి,మేరీ,సునీత, చిన్నపిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన ధర్నా వినతి పత్రం-మంద శివ మాదిగ



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 7(నిజం చెపుతాం).

కాంగ్రెస్ ప్రభుత్వం 2023 అసెంబ్లీ ఎన్నికల చేవెళ్ల సభలో ప్రకటించిన ఎస్సీ డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ గారి పిలుపు మేరకు.... నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఈనెల 5,6,7 తేదీలలో అన్ని మండలల్లో ఎమ్మార్వో కార్యాలయాల ఎదుట నిరసన %డ% ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం ఎమ్మార్వో గారికి వినతిపత్రం సమర్పించాలని.. బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పెరిక ముని కుమార్ పిలుపునివ్వడం జరిగిందని.. అందులో భాగంగా ఈరోజు మిర్యాలగూడ ఎమ్మార్వో కార్యాలయం ఎదుట బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి మంద శివ మాదిగ ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం వినతి పత్రం సమర్పించడం జరిగింది.. అందులో భాగంగా ముఖ్య అతిథిగా ఎడ్ల రమేష్ కుమార్ బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి.. పులి జితేందర్.. ఆవురేండ్ల ప్రభాకర్.. మోతే రాంబాబు.. వెంకటరత్నం. బంగారి.. పాత కోటి సైదులు.. తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా రత్న పురస్కారాన్ని అందుకున్న కొడారి వెంకటేష్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 07(నిజం చెపుతాం)

"అమ్మా, నాన్న మరియు అన్నయ్య" ఆశిస్సులతో ఎస్.ఎల్.పి సంస్థ అందించే "కళాకార్ మరియు సేవా రత్న పురస్కారాన్ని" భువనగిరి పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అందుకున్నారు. బుధవారం హైదరాబాద్ లోని త్యాగరాయ గాన సభలో ప్రజా యుద్ధనౌక ఏపూరి సోమన్న, ఎల్.వి సేవా వేదిక చైర్మన్ ఎల్.వి కుమార్,హైకోర్టు అడ్వకేట్ రాపోలు ప్రభాకర్,ఐ.వి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల్ శ్రీనివాస్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి గార్ల చేతుల మీదుగా "ఉత్తమ సామాజిక సేవా రత్న పురస్కారాన్ని" అందుకున్నారు. ఈ సందర్భంగా కొడారి వెంకటేష్ మాట్లాడుతూ...సేవారత్న పురస్కారం ద్వారా బాధ్యత మరింతగా పెరిగిందన్నారు. అవార్డుల పురస్కార కార్యక్రమంలో ఎస్.ఎల్.పి ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న, ఎస్.జె.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ లు సామ శ్రీధర్,పంజాల వెంకట్ గౌడ్,తెలంగాణ మహిళా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గంగపురం పద్మ, ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య,తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ షానూర్ బాబా,ఐ.వి.ఎఫ్. జిల్లా అధ్యక్షులు కుక్కటపు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురం ఎస్సై జగన్ జన్మదిన వేడుకలు



ఘనంగా నిర్వహించిన రహీమ్ షరీఫ్

సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 7 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం సబ్ ఇన్స్పెక్టర్ జగన్,జన్మదినం సందర్భంగా మునుగోడు నియోజకవర్గం ముస్లిం మైనారిటీ అధ్యక్షులు రహీం షరీఫ్,పోలీసు స్టేషన్ సిబ్బంది అందరూ కలిసి ఘనంగా సన్మానించారు.అనంతరం కేక్ కటింగ్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ,హెడ్ కానిస్టేబుల్స్,కానిస్టేబుల్స్,హెూంగార్డ్స్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురై వాహనం బోల్తా



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 7 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం పల్లగట్టు తండా నుండి ఐదు దోనలతండ,వెళ్లే మార్గంలో డిసిఎం వాహనం అదుపుతప్పి బోల్తా పడింది.ఈ మార్గంలో రోడ్డు గుంతలు,మలుపులు ఎక్కువగా ఉండటం వల్ల తరచూ వాహనాలు ప్రమాదానికి గురవుతున్నాయని స్థానిక తండావాసులు ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకునే నాథుడు లేరని ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## భువనగిరి పట్టణంలో స్వచ్ఛదనం పచ్చదనం



పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి

మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 7(నిజం చెపుతాం)

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పట్టణంలో చైర్ పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు వివిధ వార్డులలో పర్యటించి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా మాట్లాడుతూ...నేటి కార్యక్రమంలో భాగంగా పెద్ద మురికి కాలువల పూడికతీత పనులను మరియు పాత హెూల్స్ మూసివేయు పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఈ కార్యక్రమము యందు స్వచ్ఛందంగా పాల్గొనుటకు వచ్చిన కాంగ్రెస్ నాయకురాలు కుంభం కీర్తి రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరూ భాగస్వాములు కావాలని తడి పొడి చెత్తను వేరు చేసి ఇంటీ ముందు పారిశుద్య వాహనాలకు అందజేయాలని,ఇంటి ముందు వాటర్ నిల్వలు లేకుండా చూసుకోవాలని అవగాహన కల్పించారు. అలాగే వార్డులో పెరిగే పిచ్చి మొక్కలను,డ్రైనేజీ సమస్యను ఎప్పటి .. కప్పుడు క్లీన్ చేసుకోవాలని కోరడం జరిగింది.వర్షా కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వార్డులో తిరిగే పిచ్చి కుక్కల గురించి సమాచారం అధికారులకు చెప్పాలని కోరారు. స్వచ్ఛధనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మీ వార్డులో ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరించుకోవాలని సీజనల్ వ్యాదులు,క్రిమి కీటకాల నుండి జాగ్రత్తగా ఉండి పారిశుద్యం పై అవగాహన కలిగియుండి భువనగిరి పట్టణాన్ని రాష్ట్రంలోనే పారిశుద్ధ రహిత పట్టణంగా తీర్చిద్దాలని,అందుకు గాను ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీయుత మున్సిపల్ కమిషనర్ పి.రామాంజుల రెడ్డి, కోఆప్షన్ సభ్యులు, ప్రత్యేక అధికారులు,వార్డు అధికారులు,మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరి గుడిసె దగ్ధం



2 లక్షల నగదు,ఇంట్లోని సామాగ్రి బుగ్గి పాలు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన చేసిన నమిల కేదారి గౌడ్

రాజాపేట, ఆగస్టు 7(నిజంచెపుతాం)

రాజపేట మండల కేంద్రంలోని బుడిగే జంగాల కాలనీలో నివాసం ఉంటున్న చింతల ఐలయ్య పూరిగుడిసె బుధవారం ఉదయం విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కు గురై పూర్తిగా దగ్ధమైంది.దీంతో గుడిసెలో ఉన్న సుమారు రెండు లక్షల నగదు,ఇంట్లో ఉన్న వస్తువులు, వంట సామాగ్రి బట్టలు పూర్తిగా భుగ్గి పాలయ్యాయి. ఆ సమయంలో నివాసముంటున్న చింతల ఐలయ్య కుటుంబం ప్రాణాలు కాపాడుకోవడానికి బయటకు పరుగులు తీశారు.చెలరేగిన మంటలు ఆర్పే ప్రయత్నాన్ని కాలనీవాసులు గ్రామస్తులు చేయగా ఫలితం లేకుండా పోయింది. ఈ విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు ఎర్రగోకుల జస్వంత్ సంఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. కూలి పని చేసుకొని గుడిసెలో జీవనం కొనసాగిస్తున్న పేద కుటుంబానికి చెందిన చింతల ఐలయ్య ఈ సంఘటనతో ఉన్నదంతా కోల్పోయి రోడ్డున పడ్డారని దాతలు ప్రభుత్వం అధికారులు స్పందించి సాయం చేయాలని ఆదుకోవాలని కోరారు.స్వాతి చికెన్ సెంటర్ నమిలా కేదారి 5000 రూపాయలు, గౌటే ఫౌండేషన్ చైర్మన్ గౌటి లక్ష్మణ్ 5000 రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఎస్సై నాగుల ఉపేందర్ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితి పై దర్యాప్తు చేశారు.రాజాపేట లో ఫైర్ స్టేషన్ ఉంటే ఇంత నష్టం జరగదని రాజపేటలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు.

## వక్ఫ్ సవరణ చట్టం ద్వారా వక్ఫ్,బోర్డు ఆస్తులను అమ్మే కుట్రను విరమించుకోవాలి



వక్ఫ్ ప్రొటెక్షన్ కమెటి యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్ట్ 7(నిజం చెపుతాం)

వక్ఫ్ సవరణ పేరుతో వక్ఫ్ బోర్డు ఆస్తులు అమ్మటానికి ప్రయత్నిస్తున్న మోడీ ప్రభుత్వం వెంటనే పార్లమెంట్ లో ప్రవేశ పెట్టె బిల్లును క్యాన్సల్ చేయాలనీ డిమాండ్ చేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ...దేశంలో అతిపెద్ద స్థాయిలో సంపద,ఉన్న వక్ఫ్ సంస్థకు సంభంధించిన వక్ఫ్ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం పలు సవరణలు చేస్తోందని గత కొన్ని,రోజులుగా సామాజిక మధ్యమాలలో,వార్తలు వస్తున్న నేపధ్యంలో కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టంలో సవరణలు చేసేందుకు వక్ఫ్ సంబంధిత వర్గాన్ని ఎవరిని స%శీ%ప్రదిం చకుండా ఎటువంటి సవరణలు చేపట్టబోతోందో,అలాగే వక్ఫ్ బోర్డు సవరణ చట్టం బిల్లులో ఏముందో,ఎవరికి ఎటువంటి సమాచారం తెలియదు కాబట్టి సవరణ చట్టానికి సంబంధికిన డ్రాఫ్ట్ బిల్లును అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు,అలాగే వక్ఫ్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాతో పాటు జాతీయ సంస్థలైనా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు,జమియత్ ఉలేమా ఏ హింద్, జమాత్ ఇస్లామీ హింద్, ఉలేమా కౌన్సిల్,సున్ని జమాత్,షియా జమాత్ తదితర,ముస్లిం సంఘాలతో పాటు ప్రతి రాష్ట్ర వక్ఫ్ బోర్డుకు డ్రాఫ్ట్ బిల్లును పంపి అనుభ వజ్ఞులైన,కమిటీల ద్వారా కేంద్ర ప్రభుత్వం అభిప్రాయాలు సేకరించిన తరువాతనే వక్ఫ్ సవరణ బిల్లునుపార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేసారు.వక్ఫ్ బోర్డు పై కుట్ర పన్నుతున్న మోడీ ప్రభుత్వం కేంద్రం లోని మోడీ ప్రభుత్వం ఒక వర్గం పై కక్ష పూరితంగా వ్యవహరిస్తూ,వారికి చెందిన వక్ఫ్ బోర్డు ఆస్తుల పై కన్నేసిందని,ఆగ్రహం వ్యక్తం చేశారు.వక్ఫ్ బోర్డు చట్టాలలో 40,సవరణలు చేయాలని కేంద్ర కాబినెట్ సమావేశం అయ్యి అంగీకరించడం దురదృష్ట కరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వారం వక్ఫ్ చట్ట సవరణ బిల్లు ను పార్లమెంట్ లో ప్రవేశపెట్టె అవకాశంఉందని ఇండియా,కూటమితో పాటు ఎన్డిఏ కూటమిలో ఉన్న బీజేపేతర ప్రాంతీయ పార్టీ లు కూడా వ్యతిరేకించాలని కోరారు.ఇలా మోడీ ఒక వర్గాన్ని టార్గెట్ చేస్తూ వారి మత స్వేచ్ఛ హక్కును ఉల్లంగిస్తున్నారని వెంటనే బిల్లును క్యాన్సల్ చేయాలనీ డిమాండ్ చేసారు.

## నరసింహుడీ హుండీ ఆదాయం రూ 2.66 కోట్లు



యాదగిరిగుట్ట, ఆగస్టు 7 (నిజంచెపుతాం) యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి హుండీలను బుధవారం కొండ కింద సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో ఈవో భాస్కరరావు, వంశపారంపర్య ధర్మకర్త లక్ష్మి నరసింహమూర్తి పర్యవేక్షణలో లెక్కింపు చేపట్టారు. నెలరోజుల ఆదాయం రూ 2,66,68,787 సమకూరింది.మిశ్రమ బంగారము 87గ్రాములు, వెండి 3 కిలోల 300 గ్రాములు,విదేశీ రూపాయలు.అమెరికా 1354 డాలర్లు,ఆస్ట్రేలియా 60 డాలర్లు,యూఏఈ 50 దిరమ్స్,నేపాల్ 20 రుపిస్, సౌదీ అరేబియన్ 203 రియల్,సింగపూర్ 4 డాలర్స్,కువైట్ 3 దినర్, కతర్ 102 రియల్,ఒమన్ 400 బైస,శ్రీలంక 200 రూపీస్,కెనడా 170 డాలర్స్,న్యూజీలాండ్ 50 డాలర్స్,యూరోప్ 80 యూరో,కెన్య 50 శిలాంగ్స్, ఈజిప్ట్ 5 పాండ్స్,కాజాకిస్తాన్ 20 కాజాకిస్థాని,స్కోట్లాండ్ 5 స్టేర్లింగ్,థాయిలాండ్ 40 భట్,కంబోడియా 10,00,000 రిఎల్ ఆదాయం వచ్చిందని దేవస్థానం ఈవో భాస్కరరావు తెలిపారు.

## తిరుమలగిరిలో జూనియర్ కళాశాల ఏర్పాటు ఎమ్మెల్యే కృషి



తిరుమలగిరిలో జూనియర్ కాలేజ్ ఏర్పాటుకు జీవో ఆమోదం

30 సంవత్సరాల కల నెరవేర్చిన ఘనత ఎమ్మెల్యే సామెల్

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 7 నిజం చెపుతాం

తుంగతుర్తి నియోజకవర్గంలో గడచిన 30 సంవత్సరాల పాటు ప్రజాపాలన చేసిన ఏ ఎమ్మెల్యే కూడా చేయలేని పని పట్టుబట్టి అనతి కాలములోనే ఈ ప్రాంత పేద విద్యార్థులకు కావలసిన జూనియర్ కాలేజ్ ఏర్పాటుకు ఎమ్మెల్యే మందుల సామేలు చేసిన కృషి అభినందనీయం. హైదరాబాదు సెక్రటేరియట్ లో తిరుమలగిరి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఎన్నో ఏళ్ల కల సహకారం కోసం పట్టువదలని విక్రమార్కుడు వలె గడిచిన ఆరు నెలల తరబడి పలుమార్లు సెక్రటేరియల్ అధికారులను, మరొక పక్క ముఖ్యమంత్రి కలవడం జరిగింది. నూతన జూనియర్ కళాశాల ఏర్పాటుకు పూర్తిస్థాయిలో సహకరించిన ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతూ, రానున్న రోజుల్లో మోత్కూర్ లో డిగ్రీ కాలేజ్, తుంగతుర్తి లో డిగ్రీ కాలేజ్ ఏర్పాటుకు శ్రీకారం చుట్ట ఉన్నట్లు పేర్కొన్నారు ఇచ్చిన మాట ప్రకారం, పేద విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా అనతి కాలంలోనే అహర్నిశలు కృషి చేసి, తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండల కేంద్రంలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ స్థాపనకు జీవో ఆమోదం పొందడం జరిగింది. దీనితో ఎమ్మెల్యే మందుల సామెల్ కృషి పట్ల, వివిధ రాజకీయ పార్టీ నాయకులు వివిధ విద్యార్థి సంఘ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పేద ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## యువత స్వయం ఉపాధి తో ఎదగాలి:

**మాజీ మంత్రి రాం రెడ్డి దామోదర్ రెడ్డిలి**



తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 7 నిజం చెపుతాం

నేటి యువత స్వయం ఉపాధితో ఎదగాలని మాజీమంత్రి, సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలో వెంపటి గ్రామానికి చెందిన చిర్ర నరేష్ ఏర్పాటు చేసుకున్న నూతన సనా మొబైల్ షాపును బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ... నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, జిల్లా నాయకులు రేతినేని శ్రీనివాసరావు, పోలేపాక రామచంద్రు, మడ్డి కృష్ణమూర్తి పెండం రామమూర్తి, పెదబోయిన అజయ్ కుమార్, గంగరాజు యాదవ్, యమ గాని బిక్షం,వెంపటి మాజీ సర్పంచ్ అబ్బ గాని పద్మ సత్యనారాయణ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు సగ్గం నరసయ్య, , తునికి సాయిలు, గుండగాని అంజయ్య, పులుసు వెంకటనారాయణ, ప్రవీణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో గోదాదేవి పుట్టినరోజు వేడుకలు



తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 7 నిజం చెపుతాం

గోదాదేవి అమ్మవారు పుట్టినరోజును పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆలయ అర్చకులు కాటూరి రామాచార్యులు ఆధ్వర్యంలో మహిళా భక్తుల పెద్ద సంఖ్యలో పాల్గొని, కుంకుమార్చన, ప్రత్యేక పూజలు పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## దాడికి నిరసనగా రెండవ రోజు న్యాయవాదుల విధుల బహిష్కరణ



హుజూర్నగర్ ఆగస్టు 7 (నిజం చెపుతాం)

జనగామ జిల్లా కేంద్రంలోని టౌన్ పోలీస్ స్టేషన్ కు ఒక కేసు విషయంలో వెళ్లిన న్యాయవాద దంపతులైన అమృతారావు కవితలపై అక్కడ సీఐ తన సిబ్బందితో కలిసి దురుసుగా ప్రవర్తించి వారిపై చేయి చేసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తూ రాష్ట్ర న్యాయవాద జేఏసీ పిలుపుమేరకు రెండవ రోజైన బుధవారం కూడా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి న్యాయస్థానం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాద బృందం బుధవారం రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానమైన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కలసి దాడికి కారణమైన పోలీసులపై కేసు నమోదు చేసి వారిని సస్పెండ్ చేసే విధంగా పోలీసు ఉన్నత అధికారులను ఆదేశించాలని వినతిపత్రం సమర్పించనున్నట్లు తెలిపారు. అట్టి వినతి పత్రాన్ని ప్రజాప్రయోజన వైద్యంగా భావించి హైకోర్టులో విచారణ జరిగే విధంగా తగు ఆదేశాలు జారీ చేయాలని కోరనున్నట్లు తెలిపారు. అంతవరకు విడుదల బహిష్కరణ కొనసాగుతుందని న్యాయమూర్తులు న్యాయవాదులు సహకరించాలని కోరారు. ఈ మేరకు జిల్లా రెండవ అదనపు న్యాయమూర్తి డాక్టర్ శ్యాం శ్రీ, సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ లకు న్యాయవాదులు వినతి పత్రాలు సమర్పించారు. న్యాయవాదుల రక్షణ కొరకు న్యాయవాద రక్షణ చట్టాన్ని తక్షణమే రూపొందించి అమలు చేయాలని వారు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, అంబటి శ్రీనివాస రెడ్డి, జక్కుల నాగేశ్వరరావు, చనగాని యాదగిరి, ఒట్టికూటి అంజయ్య, ధూళిపాల శ్రీనివాసరావు, చక్రాల వెంకటేశ్వర్లు, మద్దుల నాగేశ్వరరావు, మీసాల అంజయ్య, బట్టిపల్లి ప్రవీణ్ కుమార్, మునగపాటి గోపీనాథ్, శంకర్ నాయక్, శ్రీను నాయక్, కొట్టు సురేష్, పాలేటి శ్రీనివాసరావు, మహేష్ నాయక్, నాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డిని డిస్మిస్ చేయాలి




హుజూర్నగర్ ఆగస్టు 7 ( నిజం చెపుతాం)

దొంగతనం ఆరోపణతో దళిత మహిళను పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి థర్డ్ డిగ్రీ ప్రయోగించిన షాద్ నగర్ డి ఐ రామ్ రెడ్డిని తన ఉద్యోగం నుండి డిస్మిస్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ప్రజా కళాకారుడు బాదే నరసయ్య, ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకులు సోమగాని నరేందర్ గౌడ్ ల ఆధ్వర్యంలో హుజూర్నగర్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి బుధవారం నాడు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత నెల 24 వ తేదీన దొంగతనం ఆరోపణతో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని షాద్ నగర్ పోలీస్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డి, అదే షాద్ నగర్ పట్టణంలోని స్థానిక అంబేధ్కర్ కాలనీకి చెందిన దళిత మహిళ సునీతను పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి, ఆమె మైనర్ కుమారుడు ముందు చిత్రహింసలు పెట్టి, ఆమెకు షర్టు, నిక్కరు తొడిగి రాత్రి 8 గంటల సమయంలో థర్డ్ డిగ్రీ ప్రయోగించాడు. ప్రభుత్వము ఫ్రెండ్లీ పోలీసింగ్ అని ప్రచారం చేసుకుంటున్న ఈ సందర్భంలో ఈ సంఘటన జరగడం వల్ల అటు ప్రభుత్వానికి ఇటు పోలీసు డిపార్ట్మెంట్ కు చెడ్డ పేరు తెచ్చిన పోలీస్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డిని కేవలం సస్పెండ్ చేయడం మాత్రమే కాదు, అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అంతేకాకుండా అతనిని ఉద్యోగం నుండి డిస్మిస్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు దార మనోహర్, లింగం కృష్ణ మరియు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ పథకాలతోనే ప్రజలందరికీ ఎంతో మేలు పోస్టల్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ బుచ్చిబాబు



పెన్ పహాడ్ ఆగస్టు 07 నిజం చెప్పుతా%శీ:

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పోస్టల్ పథకాలతోనే ప్రజలందరికీ ఎంతో మేలు జరుగుతుందని సూర్యాపేట ఈస్ట్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ ఎం బుచ్చిబాబు అన్నారు బుధవారం మండల కేంద్రంలోని బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లో డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలన్నింటిని తపాల శాఖ ద్వారా మారుమూల గ్రామాల ప్రజలకు కూడా అందిస్తున్నామని,ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు ప్రజలందరికీ తపాలా శాఖ అందిస్తున్న పలు రకాల సేవలను వివరిస్తూ అవగాహన కల్పించారు ఇతర కంపెనీలు, ప్రభుత్వ సంస్థల కంటే, పోస్ట్ ఆఫీస్ లో అందించే పథకాల ద్వారా అధిక వడ్డీ లభిస్తుందని అన్నారు అదేవిధంగా పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, ద్వారా వినియోగదారునికి రక్షణ కాకుండా అధిక బోనస్ కూడా లభిస్తుందని తెలిపారు గ్రామీణ పోస్ట్ ఆఫీస్ లో ఆర్ డి, ఎస్బి, ఎస్ఎస్ఎ, ఎం ఎస్ ఎస్ సి, టి డి, లాంటి పథకాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని అన్నారు అప్పుడే పుట్టిన వయసు వారి నుండి వృద్ధుల వరకు పోస్టల్ పథకాలు వర్తిస్తాయని తెలిపారు పోస్టల్ పథకాలపై గ్రామీణ తపాలా ఉద్యోగులు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏంవోలు అప్పయ్య, ఆంజనేయులు,బిపియమ్ లు కోటేశ్వరరావు,సాంబయ్య, భరత్,వంశీ,చందన,చేతన, సత్యవతి,రీతుశ్రీ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

# సంప్రోక్షణ అనంతరం భీమేశ్వర స్వామి దర్శనానికి అనుమతి





ఆగస్టు 7 నిజం చెబుతాం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం ద్రాక్షారామ గ్రామంలో వేంచేసి యున్న ప్రముఖ పుణ్యక్షేత్రం పంచారామ క్షేత్రం అష్టాదశ శక్తిపీఠం లో 12వదిగా విరాజిల్లుతున్న దక్షిణ కాశి ద్రాక్షారమ్మ భీమేశ్వర స్వామి ఆలయంలో అత్యంత వైభవంగా సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించారు మూడు మాసాల ఏడు రోజులుకేంద్రపురావస్తు శాఖ వారు నిర్వహించిన మరమ్మత్తుల పనులు పూర్తి అవ్వడంతో బుధవారం రాష్ట్రకార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సకుటుంబ సపరివార సమేతంగా పాల్గొని సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించారు శ్రావణశుద్ధ తదియ ఉదయం గణపతి పూజ, పుణ్యహావచనం, పునః పూజలు, ఋగ్వేదపారాయణ, గర్భాలయ పూజలు,పరివారదేవతార్చనలు, గోదర్శనం,శాంతి హెూమం,పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం 11.5 నిమిషముల నుండి భక్తులకు సర్వదర్శనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి తారకేశ్వరరావు, ఆలయ ట్రష్టి వాద్రేవు సుందర రత్నాకర్ రావు,అనువంశిక వంశపారంపర్య. నాయకులు పోలిశెట్టి చంద్రశేఖర్. మేడిశెట్టి శేషారావు. అర్చకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలు, గర్భిణీ హాస్టల్ లను తనిఖీ చేసిన ఐటీడీఏ పీవో ఎస్. సేధు మాధవన్



పార్వతీపురం, ఆగష్టు 7(నిజం చెపుతాం ప్రతినిధి) :

ఐ.టి.డి.ఎ. ప్రోజెక్టు అధికారి ఎస్. సేధు మాధవన్ కురుపాం మరియు గుమ్మలక్ష్మీపురం మండలాలలో పర్యటించి నిర్మాణపనులు, ఆశ్రమ పాఠశాలలు, గర్భిణీ హాస్టల్ లను తనిఖీచేసారు. కురుపాంలో నిర్మాణంలో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ పాఠశాల పనులను పరిశీలించి, మిగిలిన పనులను వెంటనే పూర్తిచేయవలసినదిగా ఆదేశించారు. కురుపాం లో గల బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి వంటగది, స్టాకురిజిస్టరు తనిఖీచేసారు. వంటగది పరిశీలించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహార పదార్ధాలు నాణ్యతతో తయారుచేయాలని సూచించారు. పాఠశాల ఆవరణలో తుప్పలను వెంటనే తొలిగించాలని, శానిటేషను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.

గుమ్మలక్ష్మీపురం మండలంలో మండలం పెంగువ గొరడ వద్ద హాట్ బజార్ నిర్మాణ పనులను, జీఎల్ పురం మండలం ఈఆర్ రోడ్డు నుంచి కనాసింగ్ వరకు రోడ్డు ఏర్పాటు పనులను ప్రోజెక్టు అదికారి పరిశీలించారు. %ుజ%(గర్భిణీ స్త్రీల హాస్టల్)ని తనిఖీ చేసారు గర్భిణీ స్త్రీలతో మాట్లాడి హాస్టలులో కల్పిస్తున్న సౌకర్యాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పౌష్టికాహారం సక్రమంగా అందించాలని, గిరిశిఖర గ్రామాలలో గల హైరిస్క్ కేసులను ముందుగానే గర్భిణీల హాస్టల్ కు తీసుకురావాలని సిబ్బందికి సూచించారు.

గొరడ గ్రామంలోని బాలుర ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసి వంటగది, సరుకుల నిల్వ గది, డార్మిటరీలు, పరిసరాలు, డైనింగ్ హాల్ క్షుణ్ణంగా పరిశీలించారు. సరుకుల రిజిస్టరు, ఇతర రిజిస్టర్ లు తనిఖీచేశారు. విద్యార్థులు, సిబ్బందితో ముఖాముఖి మాట్లాడారు. సరుకులను జాగ్రత్తగా నిల్వ చేయాలని ఆయన ఆదేశించారు. ఎలుకలు, ఏ ఇతర క్రిమి కీటకాలకు అందుబాటులో లేకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. ఆహార పదార్థాల తయారీలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. శుభ్రమైన నీటిని వాడాలన్నారు. మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు.

## వినుకొండ ప్రభుత్వ వైద్యశాలలో కాన్పు కష్టతరం అవుతుంది

- సిపిఎం నాయకుల ఆరోపణలు
- నరసరావుపేట ఏరియా ఆసుపత్రి కి తీసుకెళ్లాలని సిబ్బంది సూచనలు చేస్తున్నారని ఆవేదన




ఆగస్టు 7 నిజం చెబుతాం వినుకొండ ప్రభుత్వ వైద్యశాలలో బుధవారం ఉదయం నాలుగున్నర గంటలకు కాన్పు కోసం వచ్చిన మహిళకు సిబ్బంది సూచనలు చేశారని వినుకొండ సిపిఎం నాయకులు ఆరోపించారు. వినుకొండ పట్టణంలోని వెన్నపు వాగు కాలనీకి చెందిన తిరుమల గోవిందమ్మ ప్రభుత్వ వైద్యశాలకు కాన్పు నొప్పులతో వెల్లిందని తనకు విపరీతంగా కాన్పు నొప్పులు వస్తున్నప్పటికీ ఎటువంటి ప్రాథమిక వైద్యం అందించకుండానే సిబ్బంది సూచనలతో సరిపెట్టారని వాపోయారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక సిపిఎం పార్టీ నాయకులు, మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో ఆసుపత్రికి చేరుకుని ఆసుపత్రి సిబ్బంది, సూపర్డెంట్ డాక్టర్ తో కాన్పు విషయమై చర్చించారు. కాన్పు కోసం వచ్చిన గోవిందమ్మకు ఐదు గంటల పాటు వైద్య సేవలు అందించకుండా ఉండటం ఏమీటని ప్రశ్నించారు అనంతరం సిబ్బంది, డాక్టరు గోవిందమ్మ ను కాన్పుల వార్డులోకి తీసుకొని వెళ్లి వైద్య సేవలను ప్రారంభించడం జరిగిందని సీపీఎం నాయకులు తెలిపారు అనంతరం 12:30 గంటల సమయంలో గోవిందమ్మ ఆడ శిశువుకు జన్మనిచ్చిందని తరచూ ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్లు లేకపోవడం వల్ల కాన్పుల కోసం వచ్చిన మహిళలు ప్రవేటు వైద్యశాలను ఆశ్రయించాల్సి వస్తుందని సిపిఎం నాయకులు విమర్శించారు. జిల్లా అధికారులు ప్రభుత్వ వైద్యశాలలో పరిస్థితులు చక్కఁపెట్టాలని కోరుతున్నారు. సిపిఎం పట్టణ కార్యదర్శి బొంకూరు వెంకటేశ్వర్లు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు షేక్ రంజాన్ బి, సిఐటియు జిల్లా అధ్యక్షులు కే హనుమంత రెడ్డి, రైతు సంఘం నాయకులు సిహెచ్ సురేష్ రాజా, ఆర్ ముని వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు ఎం తిరుమల లక్ష్మి, వెంకటప్పయ్య,వెంకట కోటమ్మ లు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు



ఆగస్టు 7 నిజం చెబుతాం

నార్పల మండలం నార్పల అంగన్వాడి సెక్టార్ పరిధిలోని మసీదు కట్ట–2 అంగన్వాడీ కేంద్రంలో సీడీపీఓ భారతి ఆదేశాల మేరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సునాలిని మాట్లాడుతూ.. బిడ్డకు తల్లిపాలు శ్రీరామరక్ష అని, బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి పాలు త్రాగించడం వల్ల బిడ్డకు ఏ వ్యాధులు బారిన పడకుండా వ్యాధి నిరోధక శక్తి సంవృద్ధిగా ఉంటుందని తెలిపారు. పుట్టిన పిల్లలకి డబ్బా పాలు వద్దు అని తెలిపారు. బిడ్డకు ఆరు నెలలు పూర్తిగా కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, బిడ్డలకు పాలిచ్చే తల్లి పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. గర్భవతులకు, బాలింతలకు తల్లిపాల వారోత్సవ సందర్భంగా అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సూపర్వైజర్ సునాలిని, అంగన్వాడీ కార్యకర్త వెంకటలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## బాకరాపేట ఘాట్ రోడ్డు లో అదుపుతప్పి బోల్తపడ్డ లారీ

**ఒకరు మృతి, తొమ్మిది మందికి తీవ్ర గాయాలు**

**బాధితులను ఆదుకున్న టాస్క్ ఫోర్స్ సిబ్బంది**



ఆగస్టు 7 నిజం చెబుతాం

తిరుపతి మదనపల్లి జాతీయ రహదారి బాకరాపేట ఘాట్ రోడ్ మలుపు తిరుగుతుండగా అదుపుతప్పి లారీ బోల్తా పడిన సంఘటనలో ఒకరు మృతి చెందగా, 9మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. మానవతా దృక్పథంతో ఎర్రచందనం టాస్క్ ఫోర్స్ సిబ్బంది క్షతగాత్రులకు సహాయం అందించి ఆసుపత్రికి తరలించారు స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. యర్రా వారి పాలెం నుంచి లారీలో ఒడ్లు బస్తాలను వేసుకొని , వాటిపైన కూలీలు కూర్చుని వస్తున్నారు. భాకరాపేట కనుమలో మలుపు తిరుగుతుండగా లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ సంఘటనలో వరదయ్యపాలెం మండలం కలత్తరీరు గ్రామానికి చెందిన సి నవీన్ (27) అక్కడక్కడే మృతి చెందాడు. మిగిలిన 9 మందికి తీవ్ర గాయాలయ్యాయి. తిరుపతి ఎర్ర చందనం టాస్క్ ఫోర్స్ ఆర్ ఎస్ ఐ లింగాధర్ టీమ్ బుధవారం భాకరాపేట వైపు కూంబింగ్ కు బయలు దేరింది. మార్గ మధ్యలో భాకరాపేట ఘాట్ మలుపులో లారీ ప్రమాదానికి లోనై తిరగబడి ఉండటాన్ని గమనించారు. మానవతా దృక్పథంతో వెంటనే స్పందించిన టాస్క్ ఫోర్స్ టీమ్ సిబ్బంది సహాయ కార్యక్రమాలు చేపట్టారు. అయితే అప్పటికే ఒకరు మరణించగా, మరో తొమ్మిది మందికి గాయాలయ్యి, కదలలేని పరిస్థితి లో ఉన్న వారిని అంబులెన్స్ కోసం చూడకుండా ప్రయివేటు వాహనంలో తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. చంద్రగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మూలస్థాన ఎల్లమ్మ ఆలయ పునః నూతన కుంబాబిషేక మహెూత్సవం



- **పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు**

ఆగస్టు 7 నిజం చెబుతాం చంద్రగిరి పట్టణంలో వెలిసి వున్న గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లి ఆలయ పునః నూతన కుంబాభిషేక మహెూత్సవంను బుధవారం వేదమంత్రాలతో ప్రారంభించారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీసమేతంగా సంప్రదాయ దుస్తులతో అమ్మవారి ఆలయానికి చేరుకుని పూజలో పాల్గొన్నారు. బుధవారం యాగశాల చుట్టరీ శుద్ధ జలాన్నీ పులకరిస్తరీ, ప్రదక్షిణ చేసి, భూతబలిహరణం గావించి, యాగశాల ప్రవేశము, గణపతిపూజా, పూణ్యాహవాచనం పంచగవ్వ మండపారాధన, మార్జనలు, శతచండీ మంత్ర పారాయణం చేసి, అఖండ దీపారాధన, అష్ట దేవతా మండపారాధన నిర్వహించారు. సాయంత్రం 4.30 గంటలకు పుట్టమన్ను సేకరించి, నవ ధాన్యలతో అంకురార్పణ చేశారు. హెూమానికి అగ్నిప్రతిష్టాపన, చతుషష్టి చండీమండపారాధన, ఆవరణ హెూమం, మూలమంత్ర హెూమములు, చండీ హెూమములు, భేరీతాండవాది సమస్త చూర్ణికలు,నీరాజన మంత్ర పుష్పం సమర్పించారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని రెండు పూటలా అమ్మవారి సన్నిధిలోనే ఉండి కార్యక్రమాలను పర్యవేక్షించారు. ప్రత్యేక పూజలు నాయకులతో కలిసి పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. ప్రధాన కూడళ్లలో అమ్మవారి నిలువెత్తు విద్యుత్ దీప కటౌట్లు ఏర్పాటు చేశారు. అమ్మవారి కుంభాభిషేక మహెూత్సవానికి విరివిగా ప్రచారం చేపట్టినందున ఆలయం భక్త జనసంద్రంగా మారింది. కుంబాభిషేక మహెూత్సవం అంగరంగ వైభవంగా వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగుతున్నారు..

## విద్యా ప్రమాణాల పెంపుదలకు కృషి చెయ్యాలి



బలిజిపేట ఎంఈఓ 1 సామల సింహాచలం

పార్వతీపురం ఆగష్టు 7,(నిజం చెపుతాం ప్రతినిధి) : విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు పెంపుదలకు ఉపాధ్యాయులు కృషి చేయాలని బలిజిపేట మండల విద్యాశాఖాధికారి సామల సింహాచలం అన్నారు. బుధ వారం ఆయన నారాయణపురం మండల పరిషత్, రెగ్యులర్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ముందుగా ఆయా పాఠశాలల పరిసరాలను పరిశీలించారు. పాఠశాలల ఆవరణలో కూరగాయల మొక్కలు, బడి తోట పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, కిచెన్ గార్డెన్ ను అభివృద్ధి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలల ఆవరణ లో వివిధ రకాల ఆకుకూరలు కూరగాయల మొక్కలను పెంచుతుండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. అనంతరం స్కూల్ మేనేజ్మెంట్ ఎన్నికల ను ప్రశాంతం గా నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. టీచర్ల డైరీలను, లెసన్ ప్లాన్స్ ను తనిఖీ చేశారు. విద్యార్థులతో ఇంగ్లీష్ పాఠ్యాంశాలను చదివించి, వర్క్ బుక్స్ పరిశీలించారు. బోధనలో టీఎల్ఎం ఉపయోగించాలన్నారు. ప్రతిరోజు సబ్బుతో విద్యార్థులందరూ చేతులు శుభ్రపరచుకునే విధానం అలవాటు చేయాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, ఫేషియల్ అటెండెన్స్ సమయానికి వెయ్యాలని ఆదేశించారు.

## స్టేషన్ ను సందర్శించిన ,సీ. ఐ. సత్య కిషోర్




నిజం చెబుతాం దినపత్రిక, వీరవాసరం పోలీస్ స్టేషను ను భీమవరం రూరల్ ,సీ. ఐ. సత్య కిషోర్ బుధవారం నాడు సందర్శించారు. ఈ మేరకు స్టేషన్లో నమోదైన కేసుల వివరాలను. ఎస్.ఐ. రమేష్ ,ను అడిగి తెలుసుకున్నారు. కేసుల త్వరితగతి నా పరిష్కరించాలని తెలిపారు. స్టేషన్లో ఉన్న రికార్డులను ఆయన పరిశీలించారు. స్టేషన్ ను సందర్శించి రికార్డులను పరిశీలించిన నేపథ్యంలో ఎస్సై రమేష్, పోలీసు సిబ్బంది ఆయనకు ధన్యవాదములు తెలిపారు.

## బస్సు నడిపిన వనపర్తి ఎమ్మెల్యే ఆశ్చర్యపోయిన ప్రజానీకం

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా ఆగస్టు 7ఒక ఎమ్మెల్యే హంగు ఆర్భాటం నేను ఎమ్మెల్యే నన్నా అహంభావం ఆయనలో మచ్చుకైన కనిపించవుసాధారణ ప్రజానికంతో సామాన్యుడిలా కలిసిపోతాడువిద్యార్థుల, ఉద్యోగుల ప్రజల ఇబ్బందుల దృష్టిలో ఉంచుకొని వనపర్తి పట్టణంలో సిటీ బస్సులో ఏర్పాటు చేస్తే ఇబ్బందులు తొలగిపోతాయని గుర్తించిన వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు వనపర్తి పట్టణంలో లోకల్ సర్వీసును ప్రారంభించారుప్రారంభించారు అంటే ఏదో రిబ్బన్ కట్ చేసి వెళ్ళిపోలేదు ఆయనా... పట్టణంలో 10 కిలోమీటర్ల బస్సును డ్రైవింగ్ చేసుకుంటూ వెళ్లారు... ఎమ్మెల్యే డ్రైవింగ్ చేస్తున్నాడన్న విషయం ఒక్క నిమిషంలో పట్టణ మొత్తంలో హాట్ టాపిక్ గా మారిపోయింది.బిదాంతో డ్రైవింగ్ చేసే ఎమ్మెల్యేలను చూసేందుకు పట్టణవాసులు, ప్రజలు ఎగబడి పోయారుప్రజలతో మమేకమే ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి వనపర్తి ఎమ్మెల్యేగా రావడం వనపర్తి నియోజకవర్గానికి శుభసూచకమని వారు ఎమ్మెల్యే గారిని అభినందించారు

## నాయి బ్రాహ్మణ సంఘం నూతన కమిటీని సన్మానించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా ఆగస్టు 7 వనపర్తి పట్టణ నూతన నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సదుర్ల చిన్న,ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సోనాయిల.గోవిందు గార్లను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులసంఘాలు ఐక్యతతో పనిచేసి జాతిఅభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.నాయి బ్రాహ్మణలకు కె.సి.ఆర్ ప్రభుత్వం అనేక రాయితీలు కలిగిన సంక్షేమ పథకాలు ఇచ్చిందని తాను కూడా మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల.అశోక్,మాణిక్యం,చంద్రశేఖర్ నాయక్,మహేశ్వర్ రెడ్డి మరియు నాయి బ్రాహ్మణ సంఘం నాయకులుదుర్ల.రమేష్,మనిగిల్ల.సత్యం,కోకిల.వెంకటేష్, సదుర్ల.ఆంజనేయులు,సంపత్,సిమ్లా.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## ముఖ్య మంత్రి సహాయ నిది చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ నిజాంపేట్ ప్రతినిధి ఆగస్టు 07(నిజం చెపుతాం):-నిజాంపేట్ మండలం తేట్టకుంట తండాకు చెందిన ఎ. మంజుల గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 13,500 రూపాయల చెక్కును అందజేసిన లి నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి లి వారితోపాటు పార్టీ సీనియర్ నాయకులు అమర్య నాయక్, రవీందర్, శ్యాం కుమార్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, ఎస్సీ సెల్ అధ్యక్షులు సురేష్, నాయకులు లక్ష్మయ్య, తదితరులు ఉన్నారు.

## పంజుగుల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై, బెల్టు, బడ్జిల పంపిణీ



**- ప్రభుత్వ బడి పిల్లలు ఉన్నతమైన చదువులు చదివి గొప్ప స్థాయికి రావాలన్నది మా ఆకాంక్ష - దారమోని గణేష్.**

**- విద్యార్థులు క్రమ శిక్షణతో మెలగాలి - ఎల్లయ్య గౌడ్.**

కల్వకుర్తి మండలం ఆగస్టు 07 ప్రతినిధి సిద్దిక్ (నిజం చెపుతాం ):-కల్వకుర్తి మండలం పరిధిలోని పంజుగుల గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆస్ట్రేలియా లో స్థిరపడిన ముకురాల గ్రామానికి చెందిన కొప్పుల జయవర్ధన్ రెడ్డి సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు టై, బెల్టు, బ్యాడ్జీలు కరడ కాపీలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య గౌడ్,కల్వకుర్తి బిఆర్ఎస్వి అధ్యక్షుడు/భారత జాగృతి దారమోని గణేష్ ,కల్వకుర్తి ఏఈ శబీర్,పాఠశాల ఉపాధ్యాయులు పుష్పవతి,ఉమాదేవి, వైడూర్య,రమేశ్వరయ్య,ఆంజనేయులు,శివకుమార్,మురళీ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం గా ఉండాలి



**- డా. ప్రతిభ**

సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి (ఆగస్ట్ 07) నిజం చెపుతాం ప్రతీ ఒక్కరూ వర్షాకాలంలో వచ్చే వ్యాద్దుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిర్గాపూర్ ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డా ప్రతిభా అన్నారు.బుధవారం నాడు మండలంలోని సుల్తానాబాద్ గురుకుల పాఠశాలలో ఆరోగ్య శిభిరం నిర్వహిచి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరోగ్యం.పరిసరాల పరిశు భ్రత్త..వ్యక్తి గత ఆరోగ్యశుభ్రత గురుంచి అవగాహన కల్పించారు... ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి. ఎమ్ పి ఎచ్ ఓ చంద్రకాంత్. ఎమ్ ఎల్ ఎచ్ పి జైరాం. ఎచ్ ఏ రాంచేందర్. ఏ ఎన్ ఎమ్ క్రిష్ణవేణి. ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు...

## కడ్తాల్ మండలంలోని మృతుల కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం





కల్వకుర్తి కడ్తాల్ ఆగస్ట్ 07 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):-కడ్తాల్ మండల కేంద్రంలో ఇటీవల మరణించిన మృతుల కుటుంబాలకు పరామర్శించి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన, ట్రస్ట్ చైర్మన్ మండల మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్.కడ్తాల్ మండల కేంద్రంలోని పలు గ్రామాలకు చెందిన మృతుల కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి 5000 రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించిన రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కడ్తాల్ మండల మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ నాయక్.కడ్తాల్ మండలం పరిధిలోని సలార్పూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి సాయిలు కుమారుడు కావలి గణేష్ అనారోగ్య కారణంగా చనిపోవడం జరిగింది వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారి కుటుంబానికి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జయపాల్ యాదవ్ , పది వేల రూపాయలు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ నుండి 5000 రూపాయలు, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ నుండి 5000 రూపాయలు కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహ రెడ్డి. 5000 రూపాయలు మాజీ ఎంపిటిసి ప్రియా రమేష్ 3000 రూపాయలు నాయకులు అందరూ కలిసి గణేష్ కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల కిడ్నీ ట్రాన్స్ఫరేషన్ ఆపరేషన్ కు కూడా 5 లక్షల ఎల్.ఓ.సి ని మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ ఇప్పించడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి మనోధైర్యాన్ని కల్పించారు. అదేవిధంగా కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన బోసు, జంగమ్మ కుటుంబానికి 5000 రూపాయలు చరికొండ గ్రామ పంచాయతీ చెందిన వల్లభుదాసు సత్తయ్య కుటుంబానికి 5000 రూపాయలు సాప చంద్రమ్మ కుటుంబానికి 5000 రూపాయలు మృతుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కలిగిస్తూ ఒక్కో కుటుంబానికి 5,000 చొప్పున 20000 వేల రూపాయలు వారి కుటుంబాలకు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ నుండి ఆర్థిక సహాయం చైర్మన్ దశరథ్ నాయక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్,మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహా రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, రైతు కో - ఆర్డినేటర్ వీరయ్య, మాజీ ఎంపీపీ సువాలీ, పంతు, మాజీ సర్పంచ్ సులోచన, సాయిలు,మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ,డైరెక్టర్ లాయక్ అలీ,నాయకులు చందు, నరసింహ, బాబా, జైపాల్, గోపాల్, అంజత్, మల్లేష్, జగన్, గణేష్ కుమార్, రాజేందర్, రాములు,యాదయ్య, వెంకటేష్, జంగయ్య,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్ బన్నాల



- నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్ బన్నాల మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 7, ( నిజం న్యూస్) నిరుపేదలకు ఒక వరం సీఎ ఆర్ ఎఫ్ అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారుబుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో నియోజకవర్గ కార్పొరేటర్లతో కలిసి, నియోజకవర్గానికి చెందిన 189 మంది లబ్ధిదారులకు 70,50,000/- రూపాయల %జవీ=ఖీ% చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సి ఎం ఆర్ ఎఫ్ ద్వారా అనేక మందికి లబ్ధి చేకూరుతుందని అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు స్టాండింగ్ కమిటీ మెంబర్ చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ , ప్రభుదాస్ ,దేవేందర్ రెడ్డి, చేతన మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, గంధం జోష్ణ నాగేశ్వర్ రావు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజు గంధం నాగేశ్వర్ రావు, హనుమంత్ రెడ్డి ,ఆకుల మహేందర్ , జితేందర్ రెడ్డి,మహేష్ గౌడ్, బంటి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదపు ముంగిట పాలిటెక్నిక్ కళాశాల భవనం



**- సతీష్ యాదవ్ అఖిలపక్ష వేదిక అధ్యక్షులు**

వనపర్తి బ్యూరో 07 ఆగస్టు ( నిజం న్యూస్) : ప్రమాదంలో వనపర్తి రాజప్రసాదం. నడుము లోతు నీళ్లలో పాలిటెక్నిక్ కళాశాల బేస్మెట్ రాజ భవనం పై నీలి నీడలు. రాష్ట్రానికి వన్నెతెచ్చిన పాలిటెక్నిక్ కళాశాల భవనం ప్రమాదంలోకి. రోడ్డు ఎత్తుగా వేయడం వలన వర్షపు నీరు నేల మాలిగలోకి, బేస్మెట్ దగ్గర లోపలికి పోవడంతో కుంగిపోయే అవకాశం. చారిత్రాత్మక భవనం కూలిపోయే ప్రమాదం. విషయం తెలిసి హుటాహుటిన అక్కడికి వెళ్లిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ పరిశీలించి మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాల కాలంగా రాజభవనాన్ని రక్షించాలని ఐక్యవేదిక పోరాటం చేసి విద్యాశాఖ కార్యదర్శి వాకిటి కరుణ కి వినతిపత్రం ఇచ్చి వారి ద్వారా ఆర్థిక శాఖకు ఎస్టిమేట్ పంపించడం జరిగింది. దానితో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి 22 కోట్లు మంజూరు చేయించారు. అప్పుడు టెండర్లు వేశారు. ప్రభుత్వం మారాక అవి రద్దు చేస్తూ కొత్త జీవో. బై నెంబర్ తో కొత్త జీవో తెచ్చానని ఎమ్మెల్యే మెగా రెడ్డి కూడా త్వరలో పనులు స్టార్ట్ చేస్తామని చెప్పారు కానీ ఇంతవరకు చేయకపోవడంతో రాజభవనము ప్రమాదంలో పడింది. కనుక వెంటనే పనులు మొదలుపెట్టి రాజ భవనాన్ని కాపాడి విద్యార్థులకు హాస్టల్ సౌకర్యాలు కల్పించాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రెండవ ర్యాంకు తెచ్చుకున్న పాలిటెక్నిక్ కళాశాల ఈరోజు దీనస్థితిలో ఉండి హాస్టల్లు లేక విద్యార్థులు వెనుతిరుగుతున్నా పట్టించుకునే నాధుడే లేక అల్లాడుతుంది. ఈ పరిస్థితికి కారణం పాలకులు అధికారులు అని ప్రజలు ఘంటాపదంగా చెప్తున్నారు.దీని వెనక రాజప్రసాదాన్ని,దాని చరిత్రను రూపుమాపాలనే కుట్రకోణం ఉందని,ప్రజలు చర్చించుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్, శివకుమార్, రమేష్, బాలు, గౌనికాడి యాదయ్య, , పాల్గొన్నారు వీటితోపాటు కళాశాల స్టాప్ కూడా పరిశీలించడం జరిగింది.

## లిఫ్టులో ఇరుక్కున్న విద్యార్థులను బయటకు తీసుకొచ్చిన పోలీసులకు కమిషనర్ అభినందన



**- లిఫ్టు డోర్లు తెరుచుకోక నలభై నిమిషాల పాటు ఇబ్బంది పడ్డ విద్యార్థులు,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 7,( నిజం న్యూస్)ఉప్పల్ రింగ్ రోడ్డులో గల స్కైవాక్ లిఫ్టులో ఇరుక్కున్న విద్యార్థులను పోలీసులు బయటకు తీసుకొచ్చిన ఘటన మంగళవారంనాడు జరిగింది. ఉప్పల్ రింగ్ రోడ్డు చౌరస్తాలోని స్కైవాక్ లిఫ్టులో విద్యార్థులు ఇరుక్కుపోయి దాదాపు నలభై నిమిషాల పాటు డోర్లు ఓపెన్ కాక లోపలే ఇబ్బంది పడిన ఈ ఘటనలో జ్యోతి, వాసవి, జాన్సన్ అనే ముగ్గురు విద్యార్థులు మెట్రోస్టేషన్ వైపు వెళ్లేందుకు ఉప్పల్ రింగ్ రోడ్డులోని స్కైవాక్ లిఫ్ట్ ఎక్కారు. బయటకు వెళ్లేందుకు ఎంతసేపటికీ డోర్లు ఓపెన్ కాకపోవడంతో ఆందోళన చెంది 100కు కాల్ చేశారు. సమాచారం అందిన తక్షణమే స్పందించిన ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు వెళ్లి లిఫ్ట్ డోర్ పగలగొట్టి విద్యార్థులను బయటకు తీసుకొచ్చారు. కమిషనర్ శ్రీ సుధీర్ బాబు ఐపిఎస్ పెట్రో కార్ బ్లూ కోల్ట్స్ వంటి క్షేత్రస్థాయి విధి నిర్వహణలో మహిళా సిబ్బందికి కూడా మరింత ప్రాధాన్యత ఇస్తూ వారి శక్తియుక్తులను మరియు ప్రతిభను ప్రదర్శించే అవకాశం కల్పిస్తున్నారు. తద్వారా సామాన్య ప్రజలు, మహిళలు మరింత ధైర్యంగా తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకువస్తున్నారు. ఈ ఉప్పల్ స్కైవాక్ వద్ద ఘటనలో మహిళా కానిస్టేబుళ్లు కూడా తోటి పురుష సిబ్బందితో పాటు శక్తివంచన లేకుండా శ్రమించి లిఫ్టులో ఇరుక్కున్న విద్యార్థులను బయటకు తీసుకురావడం జరిగింది. ఈ ఘటనలో సమన్వయంతో వ్యవహరించి, ఎంతో శ్రమించి విద్యార్థులను రక్షించిన కానిస్టేబుల్ ఝాన్సీ మరియు ఇతర కానిస్టేబుళ్లను కమిషనర్ అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎసిపి ఐటి సెల్ నరేందర్ గౌడ్, ఉప్పల్ స్టేషన్ హౌజ్ అధికారి ఎలక్షన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ ట్రాఫిక్-1 లక్ష్మీమాధవి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తుల్జా భవాని గుడి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహాయం



కల్వకుర్తి అమనగల్ ఆగస్ట్ 07 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండల కేంద్రంలో సఖిబండ తండా మున్సిపాలిటీ మూడో వార్డులో నిర్మాణంలో భాగంగా ఫినిషింగ్ కోసం నిర్మాణం కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ స్థానిక జడ్పిటిసి ఉప్పల వెంకటేశ్ తన ట్రస్ట్ ద్వారా సిమెంట్ ఇప్పించడం జరిగింది. ఫినిషింగ్ నిర్మాణానికి సహకరించిన తలకొండపల్లి మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ బాలు,ఎస్ విజేందర్, ఎస్ పత్తియా, జానియా సభావాత్,సభావాత్ మణిపాల్, పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం పరిశుభ్రతలో అందరూ భాగ్యస్వాములు కావాలి ఎల్ఐసి కృష్ణ



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా ఆగస్టు 7 వనపర్తి పట్టణవాసులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు రాకుండా మీ ఇంటి చుట్టుముట్టు ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఏ వ్యాధులు రాకుండా అరికట్టవచ్చని సీజనల్ వ్యాధులు రాకుండా కాపాడుకున్న వాళ్ళ అవుతారని అన్నారు మన ఇంటి ముందరలో ఉండే వాటర్ ట్యాంకులు కానీ నిల్వ ఉండే నీళ్లను ఎక్కువ రోజులు ఉంచకూడదు రెండు లేదా మూడు రోజుల కన్నా ఎక్కువ నిల్వ ఉంచకూడదు మన ఇంటి చుట్టుముట్టు ఉండే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే వ్యాధుల బారిన పడకుండా ఉండాలని కాశీంనగర్ రోడ్డు 19వ వార్డులో నీటి నిల్వ ఉండడం వలన జెసిబి ద్వారా పచ్చదనం పరిశుభ్రత లో భాగంగా కంప చెట్లను తొలగించి మురికి నీరుని బయటికి వెళ్లే విధంగా జెసిబి సహాయంతో పని చేయించిన ఎల్ఐసి కృష్ణ

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ టిఆర్ఎస్ నాయకులు పిల్లి నాగరాజు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 7, ( నిజం న్యూస్ ) బుధవారం ఉప్పల్ నియోజకవర్గంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగినది దాదాపు 70 లక్షల రూపాయల చెక్కులు బుధవారం లబ్ధిదారులకు అందజేయడం జరిగినది, కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల హనుమంత్ రెడ్డి ఆకుల మహేందర్ పిల్లి నాగరాజు మంచి కంటి రాజ వర్ధన్ మించ కృష్ణ గౌడ్ పంగ మహేందర్ రెడ్డి కాయ హనుమంతు రంగ భాస్కర్ గౌడ్ నవీన్ గౌడ్ శరత్ రెడ్డి జాన్ జాంగిర్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ టిఆర్ఎస్ నాయకులు పిల్లి నాగరాజు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 7, ( నిజం న్యూస్) బుధవారం ఉప్పల్ నియోజకవర్గంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగినది దాదాపు 70 లక్షల రూపాయల చెక్కులు బుధవారం లబ్ధిదారులకు అందజేయడం జరిగినది, కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల హనుమంత్ రెడ్డి ఆకుల మహేందర్ పిల్లి నాగరాజు మంచి కంటి రాజ వర్ధన్ మించ కృష్ణ గౌడ్ పంగ మహేందర్ రెడ్డి కాయ హనుమంతు రంగ భాస్కర్ గౌడ్ నవీన్ గౌడ్ శరత్ రెడ్డి జాన్ జాంగిర్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

## కుందనపల్లి కస్తూర్బా హాస్టల్ ను సందర్శించిన రామగుండం ఎమ్మెల్యే



రామగుండం ఆగస్టు 7, నిజం న్యూస్.తేదీ:-06-8-2024 మంగళవారం రోజున అంతర్గామ మండలం కుందనపల్లి గ్రామంలో ప్రభుత్వ కస్తూర్బా హాస్టల్ ను సందర్శించిన రామగుండం ఎమ్మెల్యే. విద్యార్థులను పలకరించి, పలు విషయాలపై ఆరా తీయడం జరిగినది. వసతి గృహంలో అందే.. సదుపాయాలు సక్రమంగా అందుతున్నాయా, లేదా ఎవరైనా మిమ్మల్ని ఇబ్బంది పెడితే, నాకు తెలియజేయండి అని, ఉదయం టిఫిన్, మధ్యాహ్నం లంచ్, సాయంత్రం డిన్నర్ పెడుతున్నారా, లేదా అని అడుగుతూ.. వారానికి నాలుగు రోజులు కోడిగుడ్లు అందిస్తున్నారా, లేదా ప్రతి సండే పండ్లు అందిస్తున్నారా.. లేదా అనే విషయాలపై ఆరా తీస్తూ హాస్టల్లో ఉండే విద్యార్థులకు అందే.. పలు సౌకర్యాలు తప్పకుండా అందజేయాలని,అక్కడ ఉండే వార్డెన్ కి ఆదేశాలు జారీ చేయడమైనది. విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తించవద్దని హాస్టల్లో ఉండే విద్యార్థులు చక్కగా చదువుకోవాలనే ఆలోచనతో.. తల్లితండ్రులకు దూరంగా ఉంటూ ఇక్కడ చదువుకుంటున్నారని, వారికి తగిన సౌకర్యాలు సమకూర్చే బాధ్యత మనదేనని,ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్ తో మాట్లాడుతూ.. విద్యార్థులందరినీ ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు, అంతర్గామా మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రధాన నాయకులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పీ సీ సెక్యూరిటీ సిబ్బంది కి సైబర్ మోసాలపై అవగాహనసదస్సు

రామగుండం ఆగస్టు 7, నిజం న్యూస్. సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే డబ్ల్యూ. డబ్ల్యూ. డబ్ల్యూ. సైబర్ క్రైమ్.జీ ఓ వీ.ఇన్ .నందు రిపోర్ట్ చేయండి. మరియు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చెయ్యండి.ఈరోజు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్, (ఐజి) ఆదేశాల మేరకు గోదావరిఖని లోనిఆర్ జి -వన్ జిఎం ఆఫీస్ కాన్ఫరెన్స్ హాల్ లో సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది కి సైబర్ నేరాలపై, సైబర్ సెక్యూరిటీ బ్యూరో సీఐ జై కృష్ణమూర్తి ఆధ్వర్యంలో.. అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.... విద్యార్థులపై జరుగుతున్న సైబర్ నేరాలు, సైబర్ క్రైమ్స్ క్రెడిట్ కార్డ్స్ రిలేటెడ్ ఫ్రాడ్స్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, అడ్వర్టైజ్మెంట్ ఫ్రాడ్స్, ఫెడెక్స్ కొరియర్ ఫ్రేడ్స్ లోన్ యాప్ ల, ఓటీపీ, ఓఎల్ఎక్స్ ఫ్రాడ్స్ ల గురించి, డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. సైబర్ క్రైమ్. జీఓవీ.ఇన్ .సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 ఇంపార్టెంట్స్ పై గురించి తెలిపారు.ఆన్లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుటకు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో,అన్ని అనర్థాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడం తో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని, తమ ఇంటికి వెళ్ళాక తల్లిదండ్రులకు, బంధువులకు, చుట్టూ ప్రక్కల వారికి, మీ గ్రామంలలో కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని తెలిపారు.ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వెంటనే సైబర్ నేరాల గురించి 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ లేదా టి టి పీ ఎస్:// సైబర్ క్రైమ్.జీఓవీ.ఇన్/ ద్వారా ఫిర్యాదు చేయాలని సిబ్బంది కి సూచించారు.అవగాహన కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ సిబ్బంది, వెంకటేష్, శ్రీనివాస్, శ్రీధర్ మరియు ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, జూనియర్ ఇన్స్పెక్టర్ ఉమేష్,అక్బర్ అలీ, చంద శ్రీనివాస్, జమదర్ శ్రీనివాస్,సెక్యూరిటీ సిబ్బంది, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## బసంత్ నగర్ సమీపంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జిని ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే



రామగుండం ఆగస్టు 7, నిజం న్యూస్.తేదీ 06/08/2024 మంగళవారం రోజున అంతర్గాం మండలం కుందనపల్లి సమీపంలో గల, బసంత్ నగర్ రైల్వే రోడ్డు ఫ్లైఓవర్ బ్రిడ్జిని, రామగుండం ఎమ్మెల్యే ప్రారంభించారు. మంచిర్యాల, హైదరాబాద్ మార్గంలోని ఈ వంతెన, అత్యంత ప్రమాదకరమైన ప్రదేశంగా ఉండేదనీ, రోడ్డు ప్రమాదంలో.. ఎంతోమంది ప్రయాణికుల ప్రాణాలు కోల్పోయారు.ఎమ్మెల్యే అని ఎమ్మెల్యే అన్నారు.

గత ప్రభుత్వ, పాలనలో.. ఈ వంతెన నిర్మాణ పనులు జాప్యం జరిగిందన్నారు.ఎమ్మెల్యేగా ..గెలిచాక హెచ్ కె ఆర్ అధికారులతో మాట్లాడి, పనులు పూర్తి చేశామని తెలిపారు.వంతెన ప్రారంభించడం వలన వాహనదారులకు, ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ఉంటుందన్నారు..ఈ కార్యక్రమంలో హెచ్ కె ఆర్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి, అంతర్గామ మండల నాయకులు, గ్రామ అధ్యక్షులు తోపాటు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సేవ సంఘం సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. ఎమ్మెల్యేకి వినతి



రామగుండం ఆగస్టు 7, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: రామగుండం నియోజకవర్గంలోని,అంతర్గాం మండల పద్మశాలి సేవా సంఘం, మండల అధ్యక్షులు ఎనగందుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో.. మండలంలోనీ పద్మశాలిల సమస్యలు, వారి ఇబ్బందులను అలాగే ఉండిపోయాయి. మండల కేంద్రంలో పద్మశాలి కమ్యూనిటీ హాల్ , మినీ టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేయాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది.సమస్యలు పరిష్కరిస్తానని సానుకూలంగా స్పందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎలిగేటి లింగయ్య, మండల సలహాదారులు జోగు శంకరయ్య,మండల ఉపాధ్యక్షులు మార్త చంద్రయ్య,కోశాధికారి ఎనగందుల శ్రీనివాస్, సభ్యులు కారపు తిరుపతి,బండారి వెంకటేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మిర్చి రైతుల కన్నీళ్లకు భాధ్యులేవరు

**- వేలకు వేలు పెట్టుబడులు పెట్టి పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర లభించుట లేదు**

**- ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు వాతావరణం అనుకూ లించక, చీడ, పీడ పురుగులతో కుదేలవుతున్నాడు.**

**- దీనికి తోడు దళారీ వ్యవస్థ వలన మరింత నష్టాలు పాలు అవుతున్నాడు.**

**- వ్యవసాయ శాఖ అధికారుల మరియు ప్రభుత్వం ద్వారా వచ్చే సలహాలు సూచనలు మరి శూన్యం**

**- ములుగు జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు:చిట్టెం. ఆదినారాయణ**





వెంకటాపురం (నూగూరు)ఆగస్టు /07 రాష్ట్రంలో మిర్చి రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది.పెరిగిన పెట్టుబడులకు తోడు చీడపీడలతో మిర్చి సాగు తలకు మించిన భారమవుతున్నది.దిగుబడులు పెంచడం కోసం పురుగు మందులు వాడకం పెరిగింది.అయితే భారీ వర్షాలు, వాతావరణ పరిస్థితుల్లో హెచ్చుతగ్గులతో పొలాల్లో కీటకాలు వ్యాప్తి చెందాయి. అండగా ఉండాల్సిన ప్రభుత్వం వారిని పట్టించుకున్న దాఖలాలు లేవు.అధికార యంత్రాంగం నుంచి సలహాలు, సూచనలు కూడా లేవు.దీనికితోడు 'మూలిగే నక్కపై తాడిపండు పడ్డట్టు'మిర్చి కొనుగోళ్లు బాగా క్షీణించాయి.దక్షిణాది రాష్ట్రాల్లో శీతల గిడ్డంగుల్లో భారీగా మిర్చి నిలువ ఉండటంతో ధరలు బాగా తగ్గిపోయాయి. ఎమార్కెట్లో రాబడి అయిన మొత్తం సరుకు అమ్మకం కావడం లేదు.కర్నాటక, తెలంగాణ,ఆంధ్రప్రదేశ్లో రాబోయే సీజన్ కోసం మిర్చి సేద్యం తగ్గనున్నట్లు సంకేతాలు అందుతున్నాయి.వాస్తవానికి గత కొంతకాలంగా మిర్చి ధరలు ఆశాజనకంగా ఉండటంతో చాలామంది మిర్చి సాగుకి మొగ్గు చూపారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు ఎండు మిరప కోసం అధిక విస్తీర్ణంలో ఈ పంట సాగు చేస్తున్నారు. దేశంలో మిర్చి పంట పండించడంలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానం గాను తెలంగాణ రెండో స్థానంలోనూ ఉంది.ముఖ్యంగా తెలంగాణలో గత కొన్నేండ్లుగా మిర్చి సాగుభారీగా పెరిగింది.మిర్చి సాగుకి అనుకూలమైన మెట్ట,రేగడి,ఎర్ర నేల భూములు తెలంగాణలో ఉండటం సాగునీరు కూడా తక్కువగా పట్టడంతో మిర్చి సాగు భారీగా పెరిగింది.తెలంగాణలో వాణిజ్య పంటల్లో మిరపది అగ్రస్థానం. వరి, పత్తి తర్వాత ఎక్కువగా మిరప వైపు మొగ్గు చూపుతున్నారు.పత్తిని తెల్ల బంగారంగా పిలిస్తే మిరపను ఎర్ర బంగారంగా పిలుస్తారు.మొక్కలు వేడి,తేమతో కూడిన వాతావరణం రెండిట్లోనూ వృద్ధి చెందుతాయి.పంట కాలం 210 రోజులే కావటం,140 రోజుల నుంచి కాపు కాసి నాలుగైదు సార్లు కాపు రావటంతో 20 నుంచి 25 క్వింటాలు దిగుబడి వస్తుంది. ఇతర పంటలతో పోలిస్తే పెట్టుబడి మిర్చిపంట పండితే తమ కష్టాలు దూరమవుతాయని రైతులు ఆశ పడ్డారు. అయితే తామర పురుగు,నల్ల పురుగు, ఎర్రనల్లి,తెగుళ్లకు తోడు ప్రకృతి వైపరీత్యాలు,ధరలు పతనం వంటి అంశాలతో దిక్కుతోచని పరిస్థితుల్లో పడిపోయారు. ఆదుకోవాల్సిన ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయ చర్యలు లేకపోగా కనీసం సానుభూతి కూడా లేదు.గతేడాది మిర్చి సాగు చేసిన రైతులకు మొదట ఎల్నీనో వర్షాబావ పరిస్థితిల వల్ల మొక్క సరిగా ఎదగలేదు.తర్వాత వచ్చిన పెను తుఫాను మిగ్ జామ్ తోటలు దెబ్బతిని దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపింది.రైతాంగం పంటను కాపాడుకోవడానికి అందినకాడికి అప్పులు చేసి పంట మీద పెట్టారు.ఇంత చేసిన దిగుబడి సగానికి సగం పడిపోయింది.తెగుళ్ల బాధలు తట్టుకోలేక మిరపను పీకేసి కొందరు కూరగాయలు, మొక్కజొన్న సాగు మొదలు పెట్టారు. కనీసం వ్యవసాయ అధికారులు తోటలవైపు కన్నెత్తి కూడా చూడలేదు. 2022-23కు గాను రెండు లక్షల 76 వేల ఎకరాలు సాగు చేసి సుమారుగా 5.06 లక్షల టన్నులు దిగుబడి సాధించారు.ఈ ఏడాది కాస్త అటూఇటుగా అంతే సాగింది. కానీ ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయం లేదనేది రైతులను వేదనక గురిచేస్తోంది.అధికారుల సలహాలు శూన్యం రాష్ట్రంలో మిర్చి పంటకు వేరకుళ్ళు తెగుళ్లు, నల్ల తామర,మచ్చులు,కాయ కుళ్ళు,ఆకు ముడత, కొమ్మ ఎండు తెగులు సోకుతున్నాయి.చలికాలం ఆరంభం నుంచే తెగులు ఉధృతి ఉంటుంది. తెగులు నివారణకు నిర్దిష్ట పురుగుమందు లేకపోవడంతో ఇతర పంటలకు వాడే మందుల్ని రైతులు వాడుతున్నారు.పంట యాజమాన్య పద్ధతులపై రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు పెద్దగా దిశ నిర్దేశం చేయకపోవడంతో ప్రయివేటు కంపెనీలు లాభం కోసం అనేక రకాల పురుగుమందును సిఫార్సు చేస్తుండటంతో వాటిని వాడి మరింత నష్టపోతున్నారు. బయోమందుల మీద ప్రభుత్వం నియంత్రణ లేకపోవడంతో తక్కువ ధరకు తయారయ్యే మందులను అత్యధిక ధరలకు అమ్మడంతో రైతులు మీద మరింత భారం పడుతున్నది. ఈ మందుల నియంత్రణ మీద ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుపోవటం బాధాకరం.అనేక సంవత్సరాలుగా ఒకే న నేల లో మిర్చి పంట సాగు చేయడం, పంట మార్పిడి చేయకపోవడం,నేలబలం గురించి రైతుకి అవగాహన లేకపోవడం పంట నష్టాలను మరింత తీవ్రతరం చేస్తున్నది.అలాగే జీవ నియంత్రణ మందులు వాడించడంలో ప్రభుత్వ వైఫల్యం రైతుల అవగాహన లోపంతో రసాయన మందుల మీద ఆధారపడాల్సి వస్తుంది.జీవ నియంత్రణ మందులు ప్రభుత్వం తక్కువ ధరకు జిల్లా కేంద్రాలలో సరఫరా చేస్తుంది.కానీ అది మొత్తం రైతాంగానికి సరిపడే విధంగా ఉండకపోవడంతో 150 రూపాయలకే ప్రభుత్వం ఇచ్చే జీవ శిలీంద్ర మందుని బయట వెయ్యి రూపాయలు పెట్టి కొనుక్కోవాల్సి వస్తుంది.దీని నాణ్యత మీద సరైన నమ్మకం ఉండదు.ప్రభుత్వం జీవ శిలింద్రాలను ఎలా వాడాలో అవగాహనా సదస్సులు పెడితే ఎంతోకొంత ప్రయోజనం చేకూరుతుంది.విత్తనం దగ్గరినుంచే రైతన్నకు నష్టం మిర్చి పంట ద్వారా లాభాలు అందుకుని అప్పులు తీర్చాలనుకున్న రైతన్న విత్తనం దగ్గర నుంచే నష్టపోతున్నాడు.రైతుల ఆశను అవకాశంగా తీసుకొని పలువురు డీలర్లు దళారులు రైతులకు బ్లాక్ మార్కెట్లో విత్తనాలు అంటగడుతున్నారు.పంట దిగుబడి ఎక్కువగా వస్తుందని తెగులు తట్టుకుంటాయని కంపెనీ వత్తనాలు దొరకటం లేదంటూ రైతులను నమ్మబలికి అమ్ముతున్నారు.రైతుల నుంచి డిమాండ్ పెరగడంతో వ్యాపారులు అవకాశంగా మల్చుకుంటున్నారు. విత్తనాలను బ్లాక్ మార్కెట్కు తగిలించి డబుల్ రేటుకి అమ్ముతున్నారు.సాధారణంగా కిలో విత్తనాలు 35 వేల నుంచి 50 వేలు ఉండే విత్తనాలను 1,20,000 దాకా పెంచి బ్లాక్లో అమ్ముతున్నారు.ఎంఎన్సి అని చెప్పుకునే కంపెనీలు 100 గ్రాముల విత్తనాలకు గాను 1500 విత్తనాలను లెక్కపెట్టి కేవలం 70 గ్రాములు మాత్రమే రైతుకి ఇస్తున్నారు. దీంతో 30 గ్రాముల విత్తనాలను రైతు నష్టపోవాల్సి వస్తుంది.అంటే ఒక కేజీ విత్తనాలు కొన్న రైతుకి 700 గ్రాముల విత్తనాలు మాత్రమే వస్తాయి.దీంతో రైతు మీద ఆర్థిక భారం పెరిగిపోతుంది.అలాగే నర్సరీల మీద నియంత్రణ లేకపోవడంతో వారు బ్రాండ్ పేరు చెప్పి సాధారణ విత్తనాలు వాడటం వల్ల.రైతాంగం భారీగా నష్టపోవాల్సిన పరిస్థితి వచ్చింది.ఇంత జరిగినా ప్రభుత్వా నికి చీమకుట్టినట్టు కూడా లేదు.తెలంగాణలో ఖమ్మం మిర్చి యార్డ్తో పాటు,వరంగల్ మిర్చి యార్డులో ఎక్కువగా మిర్చి అమ్మకాలు కొనుగోలు సాగుతాయి. కేశసముద్రం, హైదరాబాద్, మధిర లలో పాక్షికంగానూ కొనుగోళ్లు ఉంటాయి.ఆంధ్రప్రదేశ్లోని గుంటూరులో ఉన్న మిర్చి యార్డు దేశంలోనే కాదు ఆసియాలోనే అతిపెద్ద మిర్చి యార్డు. ఇక్కడికి తెలంగాణ నుంచి కూడా ఎక్కువ మిర్చి అమ్మకానికి వెళుతుంది.గతంలో ప్రతిరోజు ఒక లక్ష క్వింటాళ్ల అమ్మకం జరిగేది.ఇప్పుడు లక్ష నుంచి రెండు లక్షల క్వింటాలు అమ్మకం జరుగుతుంది.వరంగల్ ఖమ్మం మధిర ప్రాంతాల్లో ఉన్న మిర్చి నిల్వ కొరకు ఉన్న శీతల గిడ్డంగులతో పాటు అటు గుంటూరు నుంచి చిలకరావుపేట ఇటు విజయవాడ వైపు వందకు పైగా శీతల గిడ్డంగులు ఉన్నాయి.రైతులు కంటే వ్యాపారులే లాభాల కోసం ఎక్కువ నిలవ బెట్టుకున్నారు.ఈ గిడ్డంగులు మీద ప్రభుత్వం ఎటువంటి పర్యవేక్షణ లేదు. యార్డులలోకి మిర్చి ఎక్కువగా రావడంతో వ్యాపారస్తులు సిండికేట్గా మారి రేట్లు తగ్గిస్తున్నారు. ఇప్పుడు కోల్డ్ స్టోరేజ్ లు కూడా ఖాళీ లేకపోవడంతో ధరలు మరింత పతనావస్థకు చేరుకున్నాయి. ఖమ్మం వరంగల్ మిర్చి యార్డులలో జెండా పాట ఒకటి ఉండగా,మార్కెట్ ధర మరొకటి ఉంటుంది.పైకి చెప్పే ధరకి రైతుకచ్చే ధరకు పొంతనే ఉండదు. మార్కెట్లు పాలకదారులకి,వ్యాపారులకి లాభదాయకంగా ఉన్న రైతులు మాత్రం తీవ్రంగా నష్టపోతున్నారు.ప్రజా ప్రతినిధులు మంత్రు లు వచ్చినప్పుడు జెండా పాట అంతో ఎంతో పెరుగుతుంది.నలుగురు ఎంపిక చేసిన రైతుల దగ్గర మాత్రమే కొంటారు.ధర అమాంతం తగ్గించేస్తారు.నాణ్యత లేదంటారు కొన్నిసార్లు రైతుల సరుకు కన్నా వ్యాపారస్తులు సరుకుని అధిక ధరకు కొనుగోలు చేస్తున్నారు. విదేశాలకు ఆఫర్లు లేవంటూ రైతుకి వ్యాపారస్తుల మధ్య కొలుగోలులో వ్యత్యాసం చూపెడుతున్నారు. దీంతో తీవ్రమైన నష్టం రైతాంగానికి జరుగుతుంది. ఒక్కొక్కసారి 5వేల రూపాయల ధరలు వ్యత్యాసం ఉంటుంది. జెండా పాట 20వేలు చూపెట్టి నాణ్యత లేదంటూ 12 వేలనుంచి 15 వేలకు లోపు ధరకు కొనుగోలు చేయడంతో సాగు దారులు కన్నీళ్ల పర్యంతమవుతున్నారు. పంట కోత సమయంలో పంటపై తెగుళ్లు దాడి ఉంటే మార్కెట్ దళారుల దాడి ఎక్కువనేది దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు అంతర్జాతీయంగా మిర్చికి డిమాండ్లి తెలంగాణలో పండే చపాట మిర్చికి ఇంటర్నేషనల్ మార్కెట్ లో మంచి డిమాండ్ ఉన్నది. తక్కువ కారం ఉండే ఈ మిర్చిని లిక్విడ్ రూపంలో కారము ఘాటు ఇలా రకరకాలుగా ప్రాసెస్ చేసి ఏదో ఎక్కువ డిమాండ్ ఉంటే అక్కడికి ఎగుమతి చేస్తే రైతుకి మంచి రోజులు వస్తాయి. మనం పండించిన పంటను ఇక్కడే ప్రాసెస్ చేసి ఎక్స్పోర్ట్ చేసే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రాష్ట్రంలో రోజువారీగా కారం వినియోగం 93 మెట్రిక్ టన్నులుగా ఉంది. ఏటా రాష్ట్ర అవసరాలకు వాడేది 33.950 మెట్రిక్ టన్నులు. మిగిలిన దాన్ని ఇతర రాష్ట్రాలకు విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. భారతదేశ నుండి మిరప దిగుమతి చేసుకునే దేశాలు శ్రీలంక, అమెరికా, కెనడా, ఇంగ్లాండ్, సౌదీ అరేబియా సింగపూర్, మలేషియా జర్మనీ. మిరప ఉత్పత్తి చేసే దేశాలు భారత, చైనా, పాకిస్తాన్, మెక్సికో, టర్కీ, బంగ్లాదేశ్. మిరప ఎగుమతి చేయడానికి భారతదేశానికి ఉన్న పోటీదారులు పాకిస్తాన్, బంగ్లాదేశ్.ఇంతటి డిమాండ్ ఉన్న మిర్చిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరిగా వినియోగించుకోకపోవడంతో పాటు ఎగుమతి చేసే అవకాశం ఉన్నా పట్టించుకోకపోవడంతో రైతులు నష్టపోతున్నా రు. పైగా అమ్మేటపుడు తక్కువ రేటు, కొనేటప్పుడు మాత్రం ఎక్కువ రేటు ఉండటంతో మరింత అప్పుల ఊబిలో చిక్కుకుంటున్నారు. కనీసం పంటకు తగిన ధర వచ్చే వరకైనా శీతల గిడ్డంగుల్లో దాచుకుందామంటే అవి కూడా వ్యాపారుల పాలే అవుతున్నాయి. ఇలా అనేక రకాలుగా మిర్చి రైతుల కంట్లో కారం కొడుతున్నది ప్రభుత్వం. పర్యవేక్షించి చర్యలు తీసుకోవాల్సిన అధికారయంత్రాంగం జాడే లేదు. ఇప్పటికైనా మిర్చి రైతులకు రాష్ట్ర సర్కార్ భరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

## తల్లిపాల వారోత్సవాలు, అవగాహన కార్యక్రమం

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి కళావతి బాయ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 7,( నిజం న్యూస్) మహబూబాబాద్ పురపాలక సంఘం 24 వ వార్డు పరిధిలోని ఆరోగ్య కేంద్రం అందు తల్లిపాలు వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు ఆధ్వర్యంలో తల్లులకు తల్లిపాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి కళావతి బాయ్. మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేన వెంకన్న నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఎం, లీలా ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పుట్టిన శిశువుకు తల్లిపాలన ప్రాముఖ్యత గురించి డాక్టర్లు ఏఎన్ఎంలు నర్సింగ్ కాలేజీ విద్యార్థులు తల్లులకువివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎద్ల వేణు , తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ హరి సింగ్ , మార్నేని




కిరణ్ , డాక్టర్ శివ , ఎస్ యు ఓ రామకృష్ణ , దీన అశ్విని , ఆశాలు, అంగన్వాడీ టీచర్స్ తల్లులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కిలా వరంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా జన్ను గణేష్



వరంగల్ ప్రతినిధి ఆగస్టు 7 నిజం న్యూస్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కిలా వరంగల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా 43 వ డివిజన్ పరిధి మామునూరు గ్రామానికి చెందిన జన్ను గణేష్ ను కిలా వరంగల్ మండల అధ్యక్షులుగా నియామక పత్రం అందజేసిన వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు చేతల మీదిగా కిలా వరంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమిస్తున్నట్లు నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కిలా వరంగల్ మండల కాంగ్రెస్ పార్టీ నూతనంగా ఎన్నికైన సందర్భంగా జన్ను గణేష్ మాట్లాడుతూ నేను గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి పనిచేస్తూ పార్టీకి సేవలు అందిస్తున్న సందర్భంలో నా సొంత పనులు పక్కనపెట్టి పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్న సందర్భంగా నాపై నమ్మకం ఉంచి నన్ను కిలా వరంగల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ కార్యకర్తలకు ఎల్లవేళలా ఏ ఆపద వచ్చినా ఏ సమయం లోనైనా పార్టీ కార్యకర్తలకు నా వంతు సహకారాలు అందజేస్తానని తెలియజేస్తున్నారు. మండలంలో ఏ పని చేసిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ప్రతి పని చేస్తూ పార్టీని ముందుకు నడిపిస్తానని తెలియజేస్తున్నాను ప్రత్యేకంగా నాపై నమ్మకం తోటి నన్ను మండల పార్టీ అధ్యక్షులుగా ఎన్నిక చేసిన వర్ధన పేట శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత పేదల ఆశ జ్యోతి విశ్రాంత ఐపీఎస్ అధికారి నాగరాజ్ సార్ కు కృతజ్ఞతలు తెలుపుతు మరియు నాకు మండల పార్టీ అధ్యక్షులు పదవికి సహకరించిన డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు పెద్దలకు యూత్ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతున్నాను

## ఆర్ జీ- 1 ఏరియాలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సారు జయంతి వేడుకలు



రామగుండం ఆగస్టు 7, నిజం న్యూస్. ఆర్ జీ -వన్ ఏరియాలో సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో.. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సారు జయంతి వేడుకలను జియం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్ జీ -వన్ ఏరియా చింతల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సారు చిత్రపటానికి పూలమాలలు వేసి జయశంకర్ సారు జయంతిని ఘనంగా.. నిర్వహించారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ..ఆచార్య కొత్తపల్లి జయశంకర్ తెలుగు,ఉర్దూ,హిందీ, ఇంగ్లీష్ భాషలలో..మంచి ప్రావీణ్యం ఉన్న తెలంగాణ ఉద్యమ నాయకుడు అని అన్నారు.తన జీవితాన్ని తెలంగాణ ఉద్యమానికి అంకితం చేసి,ఆజన్మ బ్రహ్మచారిగా..జీవించారు. తెలంగాణ సంబంధించిన నీరు,నిధులు, నియామకాలు మనవి మనకు,సాధించు కోవడానికి,అహర్నిశలు పోరాటం చేసిన మహానుభావుడు అని తెలిపారు. 1969 తెలంగాణ ఉద్యమంలోనూ.. అంతకుముందు నాన్ ముల్కీ ఉద్యమంలో.. సాంబార్ ఇడ్లీ గో బ్యాక్ ఉద్యమంలో..పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కల్లారా చూడాలని తరచూ చెప్పి, జయశంకర్ 2011, జూన్,21న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ముందే మరణించారు.విద్యార్థి దశ నుండి తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలు, అవమానాల పట్ల తీవ్రంగా పోరాటం చేశారు.వివిధ దిశలలో కొనసాగించిన తెలంగాణ ఉద్యమంలో మొదటి నుండి తెలంగాణ సాధనలో..అహర్నిశలు కృషిచేసిన ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్,తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడని జీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎం పర్సనల్ సిహెచ్ లక్ష్మీనారాయణ, సి ఎం ఓ ఏ ఐ అధికార ప్రతినిధి శ్రావణ్ కుమార్, ఏఐటీయూసీ జీఎం ఆఫీస్ ఇంచార్జ్ రాజు, జీఎం ఐ ఈ డి ఆంజనేయులు, సీనియర్ పిఓ గుర్రం హనుమంతరావు, జీఎం ఆఫీస్ లో పనిచేస్తున్న సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### - జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.



ఏటూరునాగారం(ములుగు)ఆగస్టు7 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.బుధవారం ములుగు లోని బండారుపల్లి రోడ్డు, కృష్ణ కాలని లలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మూడవరోజు చేపట్టిన సైడ్ డ్రైనేజ్ క్లీన్ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో గల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గ్రామాలలో పరిశుభ్రత పచ్చదనం పెంపొందించడం లక్ష్యంగా ప్రభుత్వం స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని చేపట్టినదని తెలిపారు. మూడవ రోజు చేపట్టాల్సిన మురుగుకాల్వలు పూడిక తీయుట, వర్షపు,మురుగునీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీల్లోకి మళ్లించుట, లోతట్టు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టుట, గుంతలు పడిన రహదారులను గుర్తించి గుంతలను పూడ్చే పనులు చేపట్టుట, త్రాగునీటి చేతిపంపులు వద్దమురుగునీరు నిల్వకుండా చర్యలు చేపట్టుట జరుగుతుందని ఆయన తెలిపారు.నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకునే విధంగా రోజు వారి కార్యచరణ ప్రకారం అధికారులు అన్ని మండలాలలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం కేవలం 5 రోజుల పాటు కాకుండా నిరంతరం కొనసాగే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అందరూ సమిష్టిగా బాధ్యతతో పని చేసినప్పుడు ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు కూడా సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎం పిడి ఓ రామకృష్ణ, ఎంపి ఓ రహిమొద్దీన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రఘు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛధనము పచ్చదము కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



వరంగల్ ప్రతినిధి ఆగస్టు 7 నిజం న్యూస్ పరకాల సంగెం మండలం వెంకటాపురం గ్రామంలో పచ్చదనము స్వచ్ఛదనము కార్యక్రమంలో పాల్గొన్న పరకాల శాసనసభ్యులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో డ్రైనేజీ మంచినీటి సమస్య విద్యుత్ సమస్యలు పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యం వహించనివి అవసరమైతే శాఖ పరమైన చర్యలు తప్పవని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు

ప్రజలు అధికారులు సామాజిక బాధ్యతతో కలిసి పనిచేస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని లక్ష్యంతో పల్లెలో పట్టణాల్లో స్వచ్ఛదనము పచ్చదనము కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. భవిష్యత్తులో సైతం గ్రామాలు పట్టణాలలో స్వచ్ఛదనం పచ్చదనం కొనసాగింది కు ఇకపై ప్రతి నెలలో మూడవ శనివారం స్వచ్ఛతనం పచ్చదనం దినంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆగస్టు 7న మృతి కాల్వలను నీటి నిలువ ప్రాంతాలను శుభ్రం చేయడం గుంతలలో పొడిచేయడం ఆగస్టు 8న సీజన్ల వ్యాధులు నియంత్రణపై అవగాహన వీధి కుక్కల దాడులు నివారణ చర్యలు ఆగస్టు 9న డ్రై డే ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. పచ్చ ధర్మాన్ని కాపాడినందుకు చెట్లను పెంచాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెట్లను పెంచాలనిఅన్నారు. గ్రామస్థాయిలో ప్రతి ఇంట్లో కనీసం 6 మొక్కలు నాటారులని ఉచితంగా మొక్కలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమం కేవలం ఐదు రోజులపాటు కాకుండా నిరంతరం కొనసాగే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు అందరూ సమస్తంగా బాధ్యత పని చేసినప్పుడే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని పరకాల శాసనసభ్యులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి గుమ్మడి హరిబాబు కందగట్ల నరహరి జనగాం రమేష్ అంజన్ రావు బోల్ల పోయిన కిషోర్ యాదవ్ బిడ్డ పెల్లి రమేష్ బిక్షపతి రాజు శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు యువకులు, మహిళలు వెంకటపురం గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ తల్లి పాల వారోత్సవాలపై అవగాహనా కార్యక్రమం





వెంకటాపురం(నూగూరు)ఆగష్టు/7 వెంకటాపురం మండలంలోని నూగూరులో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు సిడిపిఓ ముత్తమ్మ పాటు ఎదిర పిహెసి సిబ్బంది ఏఏ యమ్ నూగూరులో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మరియు ప్రత్యేకమైన తల్లిపాలు మరియు దాని ప్రాముఖ్యత మొదలైన వాటిపై తల్లులకు మోర్రు పాలు పై అవగాహన కల్పించారు.అప్పుడే పుట్టిన శిశువులకు తల్లీ పాలు పట్టించడం,మరియు ఈ పాలలోనే బిడ్డలకు తగిన ఆరోగ్యకరమైన పోషకాలు లభిస్తాయని ఈ సందర్భముగా తెలియచేప్పారు.తర్వాత ఇంటింటికి జ్వర సర్వే నిర్వహించి, బహిరంగ పాత్రల్లో నిల్వ ఉంచిన నీరు, ఇళ్లలో మరియు చుట్టుపక్కల పరిశుభ్రత, దోమతెరల వాడకం, శుద్ధి చేసిన నీటిని తాగడం, వేడి భోజనం తినడం, తరచుగా చేతులు కడుక్కోవడం వంటి వాటిపై వారికి అవగాహన కల్పించారు.అలాగే రాచపల్లి, చిరుతపల్లి, ఆర్సిపురం, మరికాల, నూగూరు, మల్లాపురంలో వైద్య శిబిరాలు నిర్వహించి ఇంటింటికి వెళ్లి జ్వరానికి అవసరమైన మందులు అందించారు, ఆర్డిటిచేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ .సోహెల్, డా.స్నేహ, డా.కిరణ్, ఎంఎల్హెచ్పి జ్యోతి హెచ్ఎస్ కోటిరెడ్డి, ఆరోగ్య సహాయకులు ఏన్ యం అశాస్ , ??స్థానిక పంచాయతీ కార్యదర్శి (నూగూరు),సి డి పి ఓ పాల్గొన్నారు.

# సబ్ రిజిస్ట్రార్లకు అచ్చిరాని సబ్ రిజిస్టార్ ఆఫీస్

**- గతంలో పనిచేసిన సబ్ రిజిస్టర్ తస్లీమా ఏసీబీకి చిక్కి జైలు పాలయ్యింది.**

**- తదుపరి వచ్చిన సబ్ రిజిస్టర్ నాలుగు నెలలకు కూడా పని చేయకుండా విమర్శలకు గుర్రై బదిలీ వేటు పడింది.**

**- ఖమ్మం సబ్ రిజిస్టర్ ఆఫీస్ నుండి మహబూబాబాద్ కు బదిలీపై వచ్చిన సబ్ రిజిస్టర్ రవీంద్రబాబు నాలుగు కాలాలపాటు కొనసాగుతారా? లేక???.**





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 7,( నిజం న్యూస్) మహబూబాబాద్ సబ్ రిజిస్టర్లకు, సబ్ రిజిస్టార్ ఆఫీసు అచ్చిరాలేదేమోనని అనుకుంటున్నారు. ఇటీవల కాలంలో సబ్ రిజిస్టర్లు అవినీతి రిజిస్టర్డ్ గా మారి రిజిస్ట్రేషన్ దారులను %శీ%డి ప్రభుత్వ ఫీజులు కాక తమ సొంత ఫీజులు" లంచాలు"వసూలు చేస్తూ ఏసీబీ అధికారులకు దొరకటం జరిగింది. మరి కొందరు సబ్ రిజిస్టర్లు ప్రజల విమర్శలకు పాత్రికేయుల విమర్శలకు గుర్రై బదిలీల వేటకు బలైనారు. ఇలాంటి పరిస్థితులు గతంలో మహబూబాబాద్ సబ్ రిజిస్టర్ ఆఫీసులో సబ్ రిజిస్టర్ గా పనిచేసిన హరికోట్ల రవి అత్యధిక కాలం పని చేసి తన సంస్థ ఉన్నతాధికారులను, రిజిస్ట్రేషన్ ల ద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుతూ మహబూబాబాద్ లో సబ్ రిజిస్టర్ గా అందరి చేత శభాష్ అనిపించుకున్నారు. అలాంటి హరి కోట్ల రవి పదోన్నతి పై రిజిస్టర్ గా వరంగల్ కు బదిలీ కావడం జరిగింది. అయితే ఈ మధ్యకాలంలో సబ్ రిజిస్టర్లు అవినీతికి పాల్పడటం, ఇబ్బందుల పాలు కావడం వల్ల జిల్లా రిజిస్టర్ గా ఉన్న హరికోట్ల రవిని మహబూబాబాద్ ను కూడా పరిశీలించమని ఉన్నతాధికారులు చెప్పినట్లు విశ్వసనీయ వర్గాల కథనం. అయితే కథ మళ్ళీ మొదటికి వచ్చినట్లే మహబూబాబాద్ సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో అవినీతి పర్వం మళ్ళీ మొదలైంది. ప్రజలు, రిజిస్ట్రేషన్ దారులు, విద్యార్థి సంఘాలు సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ ముందు ధర్నాలు చేయడం, సంబంధిత అధికారులపై విమర్శల వర్షాలు కురిపించారు. పాత్రికేయులు పలుకతనాలతో వార్తలు ప్రచురించారు. ఏనాడు కూడా విమర్శలు జోలికి వెళ్ళని జిల్లా రిజిస్టర్ హరికోట్ల రవి కూడా విమర్శల పాలయ్యారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ఉన్నతాధికారులు పరిస్థితిని చక్కపరచడానికి జిల్లా రిజిస్టర్ హరికోట్ల రవిని, సబ్ రిజిస్టర్ ను, సంబంధిత ఉద్యోగులను, అటెండర్ నుండి బదిలీలు చేయడం జరిగింది. ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న సబ్ రిజిస్టర్ రవీంద్రబాబు మహబూబా బాద్ సబ్ రిజిస్టర్ గా బదిలీపై వచ్చి సోమవారం నాడు చార్జి తీసుకున్నారు. మరి ఈ సబ్ రిజిస్టర్ రవీంద్రబాబు మహబూబాబాద్ పరిస్థితులను అర్థం చేసుకుంటూ రిజిస్ట్రేషన్లు చేస్తారా? లేక వారు కూడా పాత మార్గంలోనే నడుస్తారా? అనేది వేచి చూడాలి....

# కలెక్టర్ సారు మా బాధలు తీర్చండి

**- హస్తినాపురం కాలనీ ఎస్సీ, ఎస్టీ బాలుర హాస్టల్ విద్యార్థుల మనోవేదన.**

**- చినుకు పడితే నడవడానికి దారి ఉండదు.**

**- మురికి నీటి కంపు తోటి తీవ్ర ఇబ్బందులకు అనారోగ్యాల పాలవుతున్న విద్యార్థులు.**

**- హాస్టల్కు సరైన రోడ్డు సౌకర్యం లేక స్కూల్ లకు వెళ్లే దారి లేక నరకయాతన పడుతున్న విద్యార్థులు.**

**- పట్టణం నడిబొడ్డున ఇలాంటి పరిస్థితులు ఉన్నప్పుడు సంబంధిత అధికారులు మిన్న కుండటం న్యాయమేనా?.**

**- మహబూబాబాద్ జిల్లా ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పొన్నాల యుగంధర్ డిమాండ్.**







ప్రతినిధి, ఆగస్టు 7,( నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా 11వ వార్డు అస్తినపురం కాలనీలో ఎస్సీ ఎస్టీ బాలుర హాస్టల్ విద్యార్థులకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పొన్నాల యుగంధర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పొన్నాల యుగంధర్ మాట్లాడుతూ, హస్తినపురం కాలనిలో ఎస్సీ ఎస్టీ విద్యార్థులు హాస్టల్ నుండి పాఠశాలకు పోయి రావాలంటే బురదల నుండి నడిచే పరిస్థితి ఎదురవుతుందని వారన్నారు సరైన రోడ్డు మార్గం డ్రైనేజీ లేకపోవడం మూలంగా హాస్టల్ ముందు నీరు నిలవగా ఉంటుందని తద్వారా విద్యార్థులు బురదలో నడుస్తున్నారని వారు అన్నారు ఆ నీరు నిలువ ఉండడంతో దోమలు రాత్రి పగలు విపరీతంగా విద్యార్థులని ఇబ్బందికి గురిచేస్తున్నాయని అంతేకాకుండా కొంతమంది విద్యార్థులు జ్వరాలను బారిన పడ్డారని వారన్నారు పేద విద్యార్థుల పరిస్థితిని గమనించి ఎస్సీ ఎస్టీ విద్యార్థుల స్థితిగతుని అర్థం చేసుకొని అధికారులు తక్షణమే పొక్లేన్ తో నిల్వ ఉన్న నీటిని తొలగించి డ్రైనేజి మరియు రోడ్డు సౌకర్యం కల్పించాలని వారు కోరారు.

# భూ అక్రమదారులపై చర్యలు తీసుకోవాలి మాకు తగిన న్యాయం చేయాలి మొగిలిచర్ల గ్రామం రైతులు



వరంగల్ ప్రతినిధి ఆగస్టు 7 నిజాం న్యూస్ గీసుగో%శీ%డ మండలం మొగిలిచర్ల గ్రామనికి చెందిన తమ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని మాకు మాకు న్యాయం చేయాలని రైతులు తెలియజేయడం జరిగింది. మొగిలిచర్ల గ్రామానికి చెందిన బొబ్బల రమాదేవి అప్పాని రాజకుమార్ తో పాటు 25 మంది రైతులు కొన్ని సంవత్సరాల క్రితం తమ భూమిని సాగు చేసుకుంటున్న క్రమంలో ఈ మధ్యకాలంలో రెడ్డిపాలెం గ్రామానికి చెందిన కొంతమంది రెడ్డి కులస్తులు మెట్టి వేణుగోపాల్ రెడ్డి. సన్నాఫ్. కోటిరెడ్డి నడికట్టు వేణుగోపాల్ రెడ్డి సన్నాఫ్ బ్రహ్మారెడ్డి మెట్టు నర్సిరెడ్డి పెద్ద కృష్ణారెడ్డి రెడ్డిపాలెం గ్రామానికి చెందిన రెడ్డిలు మా భూములను అక్రమ బెదిరింపులతో మాకు తెలియకుండా మా భూమిని మండల సర్వేయర్లతో సర్వే చేయించి హద్దులు వేయించుకోవడం జరిగింది. రెడ్డి కులస్తులు చేసిన భూ అక్రమ దందాలు వలన మొదలు చెర్ల రైతులను 25 మంది రైతులను కోల్పోయి 66 ఎకరాల భూమి కూల్పే ప్రమాదం ఉందని రైతులు ఆవేదనం చెందుతున్నాము. కావున మా భూమిని సర్వే చేపించి సర్వే నంబర్ తోటి గత కొన్ని సంవత్సరంలో ఎవరి పేరు మీద ఉన్న లేదో సర్వే చేసి మాకు తగిన న్యాయం చేయాలని మొగిలిచర్ల రైతులము రైతులము కోరుతున్నాము కావున మాకు తగిన న్యాయం అధికారులు చేస్తారని ఆశిస్తున్నాము. మొగిలిచర్ల గ్రామానికి చెందిన 25 మంది రైతులము లక్ష్మణ్ బిట్ల కార్తీక్ నూకలు శ్రీదేవి మండే రాజు సతీష్ నరేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 7,( నిజం న్యూస్) తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినస్వచ్ఛదనం-పచ్చదనం బుధవారం గూడూరు మండల కేంద్రంలోనీ బస్టాండ్ ఆవరణలో నిర్వహించిన స్వచ్ఛదనంబి పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని అక్కడున్నటువంటి సిబ్బందితో నాయకులతో ప్రభుత్వ ఉద్యోగులతో కలిసి మొక్కలు నాటారు ప్రతి ఒక్కరూ వారి యొక్క బాధ్యతగా స్వచ్ఛదనం పచ్ఛదనం అనే కార్యక్రమాన్ని తమ తమ గ్రామాలలో విస్తృతంగానిర్వహించాలన్నారుఅదేవిధంగా ఈ వర్షాకాలంలో నిత్యం ప్రజలు డెంగీ మలేరియా జ్వరాల బారిన పడుతుండడంతో వారి గురించే ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టమన్నారు నియోజకవర్గ ప్రజలు అనునిత్యం వారి యొక్క పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఎలాంటి జబ్బున బారిన పడకుండా జాగ్రత్తలను వహించాలని అలాగే మీ దగ్గరలో ఉన్నటువంటి హాస్పిటల్లో ఎలాంటి చిన్న జ్వరం వచ్చిన తక్షణమే డాక్టర్లను సంప్రదించాలన్నార జరాలు వచ్చినవారు ఆజాగ్రత్త వహించొద్దన్నారు.అధికారులతీరుపైఆగ్రహంఈ కార్యక్రమం అనంతరం అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రజలు ఏ సమస్య పైన అయినా సరే ఫోన్ చేస్తే వెంటనే స్పందించాలని ఆ యొక్క పనిని వెంటనే జరిగేలా చొరువచూపాలని అధికారులకు హెచ్చరించారు. ప్రజల కు ఎలాంటి సమస్యలు వచ్చినా సరే అధికారులను వెంటనే స్పందించాలన్నారు లేని యెడల ఉపేక్షించేది లేదని వారిపైన కచ్చితంగా చర్యలు ఉంటాయని గట్టిగా హెచ్చరించారు ప్రభుత్వం చేపడుతున్న ప్రజా కార్యక్రమాలు ప్రజలకు అందే విధంగా అహర్నిశల అధికారులు కృషిచేసి పని చేయాలన్నారు లేనిచో వారిపైన కఠిన చర్యలు ఉంటాయని కచ్చితంగా అధికారులు ప్రజల పక్షాన నిత్యం పనిచేయాలన్నారు వారి నుండి ఎలాంటి కంప్లైంట్స్ నా దరికి రాకుండా అధికారులు సక్రమంగా పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమానికి గాను గూడూరు మండల ప్రభుత్వ ఉద్యోగులు గ్రామపంచాయతీ సిబ్బంది పోలీసు వారు ఇలాగే అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ వారు ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జిల్లా నాయకులు మండల ముఖ్య నాయకులు సీనియర్ నాయకులు యూత్ అధ్యక్షులు నాయకులు , మాజీ సర్పంచ్లు జెడ్పిటిసి లు ఎంపిటిసి లు, మార్కెట్ ప్రస్తుత చైర్మన్లు మాజీ చైర్మన్లు గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో డార్మెంటరీ ఓపెనింగ్



### - శిలాఫలక ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్.మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 7,( నిజం న్యూస్).మహబూబాబాద్, మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణం లోని సోషల్ వెల్ఫేర్ స్కూల్ నందు డార్మెంటరీ ఓపెనింగ్ బాలబాలికల వసతి భవన నిర్మాణం కార్యక్రమంలో శిలా పలకాన్ని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే స్కూల్లోనే పలు తరగతి గదులను హాస్టల్లో ఉండే వసతులను పర్యవేక్షించారు అలాగే విద్యార్థులను అక్కడున్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడున్నటువంటి కాలేజీ యజమాన్యంతో పిల్లలపైన ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఏ విషయంలో అయినా అజాగ్రత్త పాటించవద్దని పిల్లలను వారి సొంత పిల్లల లాగా చూసుకోవాలని ఆ యొక్క స్కూల్ యజమాన్యానికి ప్రిన్సిపాల్ కి సూచించారు.విద్యార్థుల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు పిల్లల ఆరోగ్య విషయంలో గానీ చదువు విషయంలో గానీ ఆహార విషయంలో శ్రద్ధ వహించాలన్నారు. ఈ హాస్టల్లో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్న తక్షణమే నా దృష్టికి తీసుకురావాలన్నారు. సమస్యలపై వెంటనే చొరవ చూపుతానని తెలియజేశారు. అలాగే విద్యార్థులతో వారు ఎప్పుడూ తల్లిదండ్రుల్లాగా మమేకమై వారికి ఎలాంటి లోటు లేకుండా చూసుకోవాలని సూచించారు విద్యార్థుల పట్ల అజాగ్రత్త వహిస్తే మాత్రం ఉపేక్షించేదే ఉండదని అక్కడ ఉన్నటువంటి ఉపాధ్యాయ బృందానికి హెచ్చరించారు.విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదివి వారి యొక్క జీవిత ఆశయాలను అవరోదించాలనీ విద్యార్థులు మంచి క్రమశిక్షణతో కలిగి ఉండాలన్నారు.గురువులతో శ్రద్ధగా నడుచుకోవాలన్నారు.వారికి ఎలాంటి ఆపదొచ్చినా వెన్నంటే నేనుంటానని భరోసా ఇచ్చారు.టెన్త్ క్లాస్ విద్యార్థులు 10/10 తెచ్చుకున్న వారికి ప్రత్యేకంగా నా సొంత నిధులనుండి వారికి బహుమహులను అందజేస్తానని తెలియజేశారు. కార్యక్రమంలోమహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు పలు వార్డుల కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ పట్టణ సీనియర్ నాయకులు వివిధ వార్డుల నాయకులు యూత్ నాయకులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ - రైతు పొలం బాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాబీమురళి నాయక్



### - వర్షాకాలం నిత్యం రైతులకు విద్యుత్ సిబ్బంది అధికారులు అందుబాటులో ఉండాలి

గూడూరు ప్రతినిధి ఆగస్టు 07 (నిజం చెబుతాం) తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన రైతు పొలం బాట కార్యక్రమాన్ని విద్యుత్ శాఖ వారు ఈరోజు గూడూరు మండల కేంద్రంలోనీ వడ్డెరగూడెం లో నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమానికి విచ్చేసిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ రైతు పొలంబాట కార్యక్రమాన్ని ప్రారంభించారుఅనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ రైతులకు తగు సూచనలను వివరించారు వానకాలం ప్రారంభమైందంటే వర్షాలు, ఈదురు గాలులకు ఎక్కువగా విద్యుత్ తీగలు పడిపోతుంటాయి. విద్యుత్ సరఫరా అవుతున్న విషయం తెలియక తీగలను, స్తంభాలను పట్టుకొని రైతులతో పాటు మూగ జీవాలు సైతం. ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు అనేకం. పలు సందర్భాల్లో కిందికి వేలాడుతున్న తీగలు కూడా ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులను క్షేత్రస్థాయిలో సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ, పునరుద్ధరణ చర్యలు చేపడుతున్నామన్నరు అక్కడక్కడా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి కాబట్టి రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు కరెంటు విషయంలో ఏ సమస్యలు తలెత్తిన తగు %ణజు% గారికి %ూజు% వారికి లేదా నా దృష్టి తీసుకెళ్లాలన్నారు రైతుల విషయంలో విద్యుత్ అధికారులు ఎలాంటి ఆలస్యం వహించిన వారు చేసిన ఫోన్లకు స్పందించకపోయినా ఉపేక్షించేది ఉండబోదని అధికారులకు గట్టిగా హెచ్చరించారుఈ యొక్క కార్యక్రమానికి గాను గూడూరు మండల ప్రభుత్వ ఉద్యోగులు గ్రామపంచాయతీ సిబ్బంది పోలీసు వారు ఇలాగే అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ వారు ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మరియు జిల్లా నాయకులు మండల ముఖ్య నాయకులు సీనియర్ నాయకులు యూత్ అధ్యక్షులు నాయకులు , మాజీ సర్పంచ్లు జెడ్పిటిసి లు ఎంపిటిసి లు, మార్కెట్ ప్రస్తుత చైర్మన్లు మాజీ చైర్మన్లు గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందించిన కాంగ్రెస్ నాయకులు



చెన్న రావు పేట్ రిపోర్టర్ ఆగష్టు 7(నిజం న్యూస్ )చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన మగ్రి రమేష్ కుమారుడు మగ్రి నవనీత్ అనారోగ్యానికి గురై ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందాడు.నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారి సహకారంతో నేడు 2 లక్షల 50 వేల రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ ని మగ్రి రమేష్ కి స్థానిక కాంగ్రెస్ నాయకులు అందించారు.. ఈ సందర్భంగా మగ్రి రమేష్ మాట్లాడుతూ పేద కుటుంబాలను ఆదుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు.చెక్ రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపు తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ళపెల్లి నర్సయ్య గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరే కుమారస్వామి బొంత శ్రీను కుండే కుమారస్వామి మెంతుల రమేష్ చేవ్వ వెంకన్న జేపాల్ రెడ్డి చిట్టె రవి ప్రతాప్ రెడ్డి యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు లక్క రాజు అజయ్ తదితరులు పాల్గొన్నారు..నాయకులు

## ప్రజల కోసం పని చేయండి-ఎమ్మెల్యే డా. మురళి నాయక్

### - అధికారుల తీరుపై ఆగ్రహం
### - ప్రజల విషయంలో అధికారులు ఆజాగ్రత్తగా ఉంటే చర్యలు తప్పవు



గూడూరు ప్రతినిధి ఆగస్టు 07 (నిజం చెబుతాం)గూడూరు మండల కేంద్రంలో అధికారుల జనరల్ బాడీ మీటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ప్రజా ప్రభుత్వంలో అధికారుల తీరుపై ప్రభుత్వానికి ఎలాంటి చెడ్డ పేరు వచ్చిన సహించేది లేదని ఉపేక్షించేది లేదని వారిపైన కటిన చర్యలు ఉంటాయని మందలించారు, ముఖ్యంగా ఈ వర్షాకాలంలో విద్యుత్ విషయంలో గాని వైద్యం విషయంలో గాని నిత్యం ప్రజలతో మమేకమై ఉండి పనిచేయాలని వారి యొక్క స్థితిగతులను నిత్యం పర్యవేక్షించాలని వారికి ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించే విధంగా చర్యలు చేపట్టాలని విద్యుత్ అధికారులకు మరియు వైద్య సిబ్బందికి అధికారులకు సూచించారుఈ కార్యక్రమం అనంతరం అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రజలు ఏ సమస్య పైన అయినా సరే ఫోన్ చేస్తే వెంటనే స్పందించాలని ఆ యొక్క పనిని వెంటనే జరిగేలా చొరువచూపాలని అధికారులకు హెచ్చరించారు ప్రజల కు ఎలాంటి సమస్యలు వచ్చినా సరే అధికారులను వెంటనే స్పందించాలన్నారు లేని యెడల ఉపేక్షించేది లేదని వారిపైన కచ్చితంగా చర్యలు ఉంటాయని గట్టిగా హెచ్చరించారు ప్రభుత్వం చేపడుతున్న ప్రజా కార్యక్రమాలు ప్రజలకు అందే విధంగా అహర్నిశల అధికారులు కృషిచేసి పని చేయాలన్నారు లేనిచో వారిపైన కఠిన చర్యలు ఉంటాయని కచ్చితంగా అధికారులు ప్రజల పక్షాన నిత్యం పనిచేయాలన్నారు వారి నుండి ఎలాంటి కంప్లైంట్స్ నా దరికి రాకుండా అధికారులు సక్రమంగా పనిచేయాలన్నారు ఈ యొక్క కార్యక్రమానికి గాను గూడూరు మండల ప్రభుత్వ ఉద్యోగులు గ్రామపంచాయతీ సిబ్బంది పోలీసు వారు ఇలాగే అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ వారు ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మరియు జిల్లా నాయకులు మండల ముఖ్య నాయకులు సీనియర్ నాయకులు యూత్ అధ్యక్షులు నాయకులు , మాజీ సర్పంచ్లు జెడ్పిటిసి లు ఎంపిటిసి లు, మార్కెట్ ప్రస్తుత గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్

### - తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినకార్యక్రమం



గూడూరు ప్రతినిధి ఆగస్టు 07 (నిజం చెబుతాం )గూడూరు మండల కేంద్రంలోనీ బస్టాండ్ ఆవరణలో నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని అక్కడున్నటువంటి సిబ్బందితో నాయకులతో ప్రభుత్వ ఉద్యోగులతో కలిసి మొక్కలు నాటారు ప్రతి ఒక్కరూ వారి యొక్క బాధ్యతగా స్వచ్ఛదనం పచ్చదనం అనే కార్యక్రమాన్ని తమ తమ గ్రామాలలో విస్తృతంగా నిర్వహించాలన్నారు అదేవిధంగాఈ వర్షాకాలంలో నిత్యం ప్రజలు డెంగీ మలేరియా జ్వరాల బారిన పడుతుండడంతో వారి గురించే ప్రతిష్టాత్మకంగా ఈ యొక్క కార్యక్రమాన్ని చేపట్టమన్నారు నియోజకవర్గ ప్రజలు అనునిత్యం వారి యొక్క పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఎలాంటి జబ్బున బారిన పడకుండా జాగ్రత్తలను వహించాలని అలాగే మీ యొక్క దగ్గరలో ఉన్నటువంటి హాస్పిటల్లో ఎలాంటి చిన్న జ్వరం వచ్చిన తక్షణమే డాక్టర్లను సంప్రదించాలన్నారు జరాలు వచ్చినవారు ఆజాగ్రత్త వహించొద్దన్నారుఈ యొక్క కార్యక్రమానికి గాను గూడూరు మండల ప్రభుత్వ ఉద్యోగులు గ్రామపంచాయతీ సిబ్బంది పోలీసు వారు ఇలాగే అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ వారు ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మరియు జిల్లా నాయకులు మండల ముఖ్య నాయకులు సీనియర్ నాయకులు యూత్ అధ్యక్షులు నాయకులు , మాజీ సర్పంచ్లు జెడ్పిటిసి లు ఎంపిటిసి లు, మార్కెట్ ప్రస్తుత చైర్మన్లు మాజీ చైర్మన్లు గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## చెన్నారావుపేట పోలీసు వారి ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనంకార్యక్రమం




చెన్నరావుపేట రిపోర్టర్ ఆగష్టు 7(నిజం న్యూస్ ) అమీనాబాద్ మోడల్ స్కూల్ లో చెన్నరావుపేట పోలీస్ వారి ఆధ్వర్యంలో స్వచ్ఛదన%శీ% పచ్చ దనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సి ఐ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరడం జరిగింది.

## బయ్యారం మండలంలో భారీ వర్షం

### - చెరువులను తలపించేలా పంట పొలాలు
### - భారీ వర్షాలకు రైతు కంట కన్నీరు.
### - వరదలకు కొట్టుకుపోతున్న వరి పంట పొలాలు



బయ్యారంః ఆగష్టు. 07.(నిజం చెపుతాం )మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు,పందిపంపుల ,మసివాగు ,తిమ్మాపురం ఉడుగుల వాగులు వంకలు పొంగి ప్రవహించడంతో ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచి పోయాయి. దీనితో రైతుల వ్యవసాయ పనులకు ఆటంకం కలిగింది.వర్షంతో బయ్యారం పెద్ద చెరువు కాలువలు పొంగి ప్రవహించడంతో పొలాల్లోకి వరద నీరు వచ్చి చేరి రైతుల పంట పొలాల నాట్లు కొట్టుక పోయి మేటలు వేశాయి. ఈ అకాల వర్షంతో రైతుల వరి పొలాలుకొట్టుక పోయి గండ్లు పడినట్లు సమాచారం. దీనితో రైతులు ఆంధోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షం వల్ల వందలాది ఎకరాల పత్తిపంట,మొక్క జొన్న నీటిలో మునగడంతో రైతులు ఆందోళన,చెందుతున్నారు. బయ్యారం మండలంలోని పెద్ద గుట్టపై గల పాండవుల జలపాతం పై నుంచి వరద నీరు,జలపాతంల వద్ద పర్యాటకుల సందడిగా మారింది జిల్లా వ్యాప్తంగా ఏకధాటిగా కురుస్తున్న వర్షానికి చెరువులు, కుంటలు నిండీ పొంగి పొర్లుతున్నాయి.ా

## ఎన్ యుజెఐ జాతీయ కార్యవర్గ సమావేశాల్లో పాల్గొన్న టిఎస్ జెయు జిల్లా అధ్యక్షుడికి ఘనంగా సన్మానం



మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 7 (నిజం న్యూస్) బీహార్ లో జరిగిన నేషనల్ జర్నలిస్ట్ యూనియన్ ఇండియా జాతీయ కార్యవర్గ సమావేశాలకు హాజరైన తెలంగాణా స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టిఎస్ జెయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిత్రగోని ఉదయ్ ధీర్ ను బుధవారం స్థానిక జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల పక్షాన సమస్యలపై గలమెత్తి, జర్నలిస్ట్ డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన ఉదయ్ ధీర్ వారు అభినందించారు. రాష్ట్ర నేతలతో కలసి జాతీయ నేతలతో జర్నలిస్టులు ఎదురుకుంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించి డిమాండ్ల పరిష్కారం కోసం ఎన్ యుజెఐ ద్వారా కేంద్ర మంత్రులకు నివేదిక అందించి బీహార్ నుండి మహబూబాబాద్ జిల్లాకు చేరుకున్న సందర్భంగా వారు ఆయనను అభినందించారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిత్యం పోరాడే తత్వంతో ముందుకు వెళుతున్న ఉదయ్ ధీర్ నాయకత్వంలో మరింత పటిష్టమైన పోరాటాలను చేపడతామని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎన్ యుజెఐ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ పురుషోత్తమ్, తెలంగాణా స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ కోశాధికారి పాపాని నాగరాజులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు లేతాకుల గోపి, మల్లారపు నగేష్, శెట్టి వెంకన్న, జెల్లి శ్రవణ్, పోతుగంటి సతీష్, రాచకొండ ప్రవీన్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని సీనియర్ జర్నలిస్ట్ నాయిని మధునయ్య మృతదేహాన్ని పరామర్శించిన రామగుండం ఎమ్మెల్యే



రామగుండం ఆగస్టు 7, నిజం న్యూస్. గోదావరిఖని సీనియర్ జర్నలిస్ట్ నాయిని మధునయ్య తెల్లవారుజామున మృతిచెందగా వారి మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో.. పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతినీ తెలిపిన రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు, పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజ్ ఠాగూర్.విరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు , వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

## తిమ్మరాయనిపాహడ్ సెక్టర్ పరిధిలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు




చెన్నారావు పేట్ రిపోర్టర్ ఆగష్టు 7(నిజం న్యూస్ )అంగన్వాడి సెంటర్లలో తల్లిపాల వారోత్సవాలు కా ం్య ్రక్ వ ా ని ్ వ ు ర న ్క రి ం చ ు కొ ని చెన్నారావుపేట మండలం తిమ్మరాయనిపాహాడ్ సెక్టార్ పరిధిలోని నడిమి తండా అంగన్వాడి సెంటర్లో అంగన్వాడీ టీచర్లు తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తల్లిపాలు పిల్లలకు రోగనిరోధక శక్తిని పెంచుతున్నది దానివల్ల పిల్లలకి అంటువ్యాధులు ప్రభావం ప్రబలకుండా నిరోధక శక్తిని పెంచే అవకాశం చాలా ఉన్నాయి, కాబట్టి తల్లి ప్రసవించిన కొన్ని నిమిషాలలో తల్లిపాలు పిల్లలకి పట్టించడం ఆరోగ్యానికి చాలా మంచిది అలాగే అలాగే అంగన్వాడి సెంటర్లలో వచ్చే పౌష్టికరమైనటువంటి ఆహారం గర్భిణీలకు అలాగే పిల్లలకు సరైన సమయంలో తీసుకున్నట్లయితే చాలా మట్టుకు తల్లులు మరియు పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కవిత,అరుణకుమారి,పుష్పలత,ఇందిరా,స్వర్ణలత, సుజాత,కవిత,సుగుణ,మేరీ రాజ్యం, అమ్మాజీ ఆయమ్మ అనూష, ఆశా కార్యకర్తలు సాలమ్మ, లలిత మరియు తల్లుల పిల్లలు పాల్గొనడం జరిగింది.

## యం.పి.పి.యస్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి



డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ ఆగస్టు 07 నిజం న్యూస్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని రికార్డులను తనిఖీ చేసి రికార్డుల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల సంఖ్యను ఇంకా పెంచి ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి వెంట ఏ.సీ.జీ.ఈ మందుల శ్రీరాములు,జిల్లా సైన్స్ ఆఫీసర్ అప్పారావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రామచంద్రు,సీతారాంపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్,పాఠశాల ఉపాధ్యాయులు లింగాల మహేష్ గౌడ్,మంగిలాల్, సందీప్,వెంకటేశ్వరావు,కవిత ఉన్నారు.

## కస్తూరిబా హాస్టల్ లో విద్యార్థులకు సైబర్ క్రైమ్ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం



### -ఎస్సై తిరుపతి
### :-ముఖ్యఅతిథిగా సి. ఐ రవి కుమార్

బయ్యారం :ఆగష్టు. 07.(నిజం చెపుతాం)బయ్యారం మండల కేంద్రంలోని కస్తూరిబా హాస్టల్ లో విద్యార్థినిలకు సమాజంలో జరుగుతున్న సైబర్ క్రైమ్ మైనర్ బాలికలకు వివాహాలపై అవగాహన కార్యక్రమమును ఎస్ఐ తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్ వల్ల అనేక అనర్థాలు ఉన్నాయని వాటి వల్ల సైబర్ క్రైమ్ నేరగాళ్లు స్మార్ట్ ఫోన్ కు వచ్చే పలు రకాల యాప్స్ ను చూసుకోకుండా ఓపెన్ చేస్తే మన అకౌంట్ లోని డబ్బులు మనకు తెలియకుండానే కాజేయడం జరుగుతుందని , అనవసర యాప్ ల జోలికి వెళ్లకుండా ఉండటం మంచిదని , మైనర్ బాలికల వివాహిలు , వారిపై అఘాయిత్యాలపై పోలీసు హెల్ప్ లైన్ నెంబర్ లకు సమాచారం అందించాలని కోరారు.దీనిపై విద్యార్థుల పేరెంట్లకు అవగాహన చేయాలని కోరారు విద్యార్థినీలు కష్టపడి చదువుకొని వృద్ధిలోకి రావాలని ఆంకాంక్షించారు.అదే విదంగా క్రీడలు మానసిక ఉల్లాసాన్ని , నింపుతాయని తెలిపారు. వారికి క్రీడా వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా హాస్టల్ ప్రిన్సిపల్ ,టీచింగ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ఆరంభం మైన శ్రావణమాస బోనాల సంబరాలు



చెన్నరావు పేట్ రిపోర్టర్ ఆగష్టు 7(నిజం న్యూస్ )చెన్నారావు పేట్ మండలం పరిధిలోని గ్రామాలలో పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు ఆరంభమైనాయి ప్రజల అందరూ భక్తి తో పోచమ్మ తల్లి కి బోనం సమర్పించి కోడిని కోసుకొని మొక్కు తీర్చుకుంటున్నారు వర్షాలు బాగా కురిపించి ప్రజల%శీ% దరి ఆరోగ్యం సుఖసంతోషాలతో ఉండాలి అని నైవేద్యమ్ సమర్పించినారు ఇట్టి కార్యక్రమం లో గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీ జడ్పీటీసీ సభ్యులు గ్రామ అధికారులు పాల్గొన్నారు

# పాత మొగ్దుంపురం లో గణంగా పోచమ్మ బోనాలు



నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు7(నిజం న్యూస్ ) నర్సంపేట మండలంలోని పాత మొగ్దుంపురం గ్రామాల్లో గ్రామ దేవత పోచమ్మకు బోనాలను ఘనంగా నిర్వహించారు. బుధవారం గ్రామాల్లో ప్రతీ ఇంటి నుంచి బోనాన్ని ఎత్తుకొని మహిళలు ఆలయానికి బయల్దేరారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, యువకుల కేరింతల మధ్య బోనాలు, తొట్టెల ఊరేగింపు నిర్వహించారు. గ్రామస్తులంతా పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. వర్షాలు బాగా కురిపించి ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని బోనాల నైవేద్యాన్ని సమర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ , మాజీ ఉపసర్పంచ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆపన్న హస్తం అందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**- త్వరలోనే స్వదేశానికి గల్ఫ్ బాధితుడు:**




రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్ట్ 7, (నిజం చెపుతాం)సిరిసిల్ల పట్టణానికి చెందిన ఇమ్రాన్ అనే యువకుడు నెలన్నర రోజుల క్రితం సూపర్ మార్కెట్లో పనిపై సౌదీ అరేబియా దేశం వెళ్లి 15 రోజుల క్రితం సౌదీ అరేబియాలో పైల్స్ ఆపరేషన్ చేయించుకోగా ఆపరేషన్ చేసుకున్న ఆరోగ్యం కుదుట పడక పోవడంతో ఇండియా పంపాలని అక్కడి యాజమాన్యాన్ని కోరగా వారు ఇండియాకు పంపక పోగా ఇమ్రాన్ ను కొడుతున్నారని, చంపేస్తామని బెదిరిస్తున్నారని స్వదేశానికి రప్పించాలని సోషల్ మీడియా వేదికగా వేడుకున్నారు. సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్ దృష్టికి రావడంతో తక్షణమే స్పందించిన ప్రభుత్వ విప్ ఇమ్రాన్ ను తిరిగి స్వదేశానికి రప్పించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇండియన్ ఎంబసీ, సౌదీ అరేబియా దేశానికి లేఖ రాసి అధికారులతో మాట్లాడడం జరిగింది, బుధవారం ఎన్ఆర్ఐ బైరా దేవ్ యాదవ్ ఇమ్రాన్ దగ్గరికి వెళ్లి కలవడం జరిగింది. కాగా ఇమ్రాన్ స్వదేశానికి వచ్చేందుకు విమాన టికెట్లు, ఖర్చులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పూర్తిగా భరిస్తానని హామీ ఇచ్చారు. దీంతో ఇబ్బందుల్లో ఉన్నానని ఇమ్రాన్ విడియో చూసి తక్షణమే స్పందించిన ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్ కి ఇమ్రాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం సౌదీలో ఎన్ఆర్ఐ బైరి యాదవ్ దగ్గర సురక్షితంగా ఉన్నానని రెండు మూడు రోజుల్లో తాను ఇండియాకు వస్తానని, అందుకు అయ్యే ఖర్చులను మొత్తం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు భరిస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఒక వీడియో విడుదల చేశారు.

# వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ

**- ఇంటర్మీడియట్ బోర్డు సెక్రెటరీ శృతి ఓఝా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి పరిశీలన**

వేములవాడ,ఆగస్టు 7,(నిజం చెపుతాం) వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ శ్రుతి ఓఝా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లోకి వెళ్లి, విద్యార్థులతో మాట్లాడారు. ఉచితంగా పంపిణీ చేసిన అన్ని పుస్తకాలు వచ్చాయా? అని ఆరా తీశారు. ఇప్పటి వరకు ఎక్కడి దాకా సిలబస్ పూర్తి అయిందని అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో కావాల్సిన వసతుల పై ప్రిన్సిపాల్ శరత్ కుమార్ శర్మను ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ ఆరా తీశారు. ఇందులో కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు సీనియర్ లెక్చరర్లు రాచకట్ల శేఖర్, ఎం మహేందర్, అంజయ్య, రవీందర్, మహేందర్, లత, స్వప్న, జ్యోతి తదితరులు లెక్చరర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న స్వచదనం-పచ్చదనం జిల్లా ప్రత్యేక అధికారి,డైరెక్టర్, ఇంటర్మీడియట్ బోర్డు శృతి ఓఝా



వేములవాడ, ఆగస్టు 7, (నిజం చెపుతాం) వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని స్వచదనం- పచ్చదనం జిల్లా ప్రత్యేక అధికారి, డైరెక్టర్ ఇంటర్మీడియట్ బోర్డు శృతి ఓఝా, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వచదనం. పచ్చదనం జిల్లా ప్రత్యేక అధికారికి ఆలయ అర్చకులు స్వాగతం పలికారు.అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కల్యాణ మండపంలో ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఇక్కడ ఆలయ ఈ.ఓ వినోద్ రెడ్డి, ఈఈ రాజేష్, ఆలయ పర్యవేక్షకులు హరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య పాఠశాలను సందర్శించిన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య







**- విద్యార్థుల కు కావలిసిన వసతులు ఏర్పాట్లు చేయాలని ఆదేశం**

బయ్యారం :ఆగష్టు. 07.(నిజం చెపుతాం)బయ్యారంమండలంలోనినామాలపాడు లో ఏకలవ్య పాఠశాలను ఇల్లందు శాసన సభ్యులు ఆకస్మికంగాసందర్శించి తనిఖీ చేశారు. విద్యార్థిని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదని అక్కడి అధికారులను ఆదేశించారు. అక్కడున్నటువంటి విద్యార్థుల వివరాలు వారికున్నటువంటి వసతుల విషయాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. పాఠశాలలో పిల్లలకు పెట్టేటువంటి భోజనం ను పరిశీలించడం జరిగింది. పిల్లలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి, వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు వచ్చేటువంటి పరిస్థితి ఉంది కాబట్టి మెనూ సక్రమంగా పాటించాలి. ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వైద్య పరీక్షలు నిర్వహిస్తూ కంటికి రెప్పలా పిల్లలను కాపాడుకోవాలని తెలియజేయడం జరిగింది. పాఠశాలకు నీటి వసతులను కూడా పరిశీలించడం జరిగింది. అక్కడున్నటువంటి పరిస్థితుల వల్ల నీరు సక్రమంగా లభ్యమవ్వట్లేదని తెలుసుకున్న ఎమ్మెల్యే ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీజ ని, మిషన్ భగీరథ ఏఈ ని తెలుసుకొని మిషన్ భగీరథ ద్వారా వచ్చేటువంటి నీటిని ఏకలవ్య పాఠశాలకు సప్లై చేసే విధంగా ఒక సంపును ఏర్పాటు చేసుకొని తద్వారా నీటిని పాఠశాలకు దంపు చేసే విధంగా తక్షణమే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. మండలంలోని అధికారులు తహశీల్దార్ బి.విజయ,ఇంచార్జి ఎంపీడీవో దైవాధీనం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్,ఎస్ఐ తిరుపతి కూడా ఈ పాఠశాలను పలుమార్లుగా సందర్శించి అక్కడున్నటువంటి పరిస్థితులను వాకబ్ చేస్తూ పిల్లలకు మెరుగైన సౌకర్యాలు ఏర్పడే విధంగా వారికి ఎటువంటి ఆటంకం కలుగకుండా ఉండేవిధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిరియాల పెంట ఎంపీటీసీ ఎమ్మెల్యే అనుచరులు సనప సోమేశ్, , డోర్నకల్ నియోజకవర్గ ఎన్నికల కన్వీనర్ సీతారాం రెడ్డి. కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు బత్తిని రామమూర్తి గౌడ్ మాజీ ఎంపిటిసి గంగావత్ గోపాల్ నాయక్, నామాలపాడు మాజీ సర్పంచ్ కిరణ్, నామలపాడు మాజీ ఉపసర్పంచ్ మండ నాగరాజు మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నా పైన చేసిన అసత్య ఆరోపణలో ఎలాంటి వాస్తవం లేదు



**- తోట ధర్మేంధర్:**

ముస్తాబాద్, ఆగస్ట్ 7, (నిజం చెపుతాం)ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో నిన్నటి రోజున తోట ధర్మేంధర్ అనే వ్యక్తిపై కోల కృష్ణ అనే వ్యక్తి అసత్య ఆరోపణలు చేసారని, తన పై చేసిన అసత్య ఆరోపణలో ఎలాంటి వాస్తవం లేదని ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడిన తోట ధర్మేందర్. రాబోయే సర్పంచ్ ఎలక్షన్ లను దృష్టిలో పెట్టుకుని నా మీద నిందలు వెస్తున్నారని, నేను ఎక్కడైనా అవి నీతికి పాల్పడి నట్టు నిరుపిస్తే శాశ్వతంగా రాజకీయాలకు దూరంగా ఉంటాని, రాజకీయ స్వార్థం కోసం దొంగ కాగితాలను సృష్టించి వ్యక్తి గత ఆరోపణలను చేస్తే చూస్తూ ఉరుకునేది లేధని, భవిష్యత్తులో ఇలాంటి పనులు మానుకుంటే మంచిదని, లేక పోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరిస్తున్నాననీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను గాని, పార్టీ పేరును గాని బద్నాం చేస్తే ఉరుకునేది లేదని మండి పడ్డారు. అలాగే ఈ కోల కృష్ణ అనే వ్యక్తి గత 5 సంవత్సరాలలో మా గ్రామ సర్పంచ్ గౌతంరావు కూడా ఎలాంటి అభి వృద్ధి పనులు చేయకుండ చేయ కుండా అడ్డుకున్నారని, గ్రామ ప్రజలు అన్ని గమనించి అసత్య ప్రచారాలను నమ్మవద్దని, వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో ఇలాంటి వారికి తగిన గుణపాఠం చెప్పాలని కోరుకుంటున్నానని అన్నారు.

# గతాన్ని మరిసి గంతులేస్తే ఊరుకొనేది లేదు

**- కేకే మహేందర్ రెడ్డిపై అవాకులు చెవాకులు పేలితే నాలుక చీరేస్తాం:**

**- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పై ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు:**



తంగళ్లపల్లి, ఆగస్ట్ 7, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్లపల్లి మండల కేంద్రంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు గూడూరి ప్రవీణ్ టెక్స్ టైల్ కార్పొరేషన్ చైర్మన్ అయినప్పటి నుండే చేనేత రంగం కుదేలు అయ్యిందంటూ పేర్కొన్న నేతలు, ఎంగిలి చేత కాకినీ కొట్టని చేనేత కార్మికులు ఆత్మ హత్యలు చేసుకుంటే అండగా ఉండి ఆదుకోలేని నువ్వా మాట్లాడేది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బేషరతుగా కేకే మహేందర్ రెడ్డి కి క్షమాపణలు చెప్పాల్సిందే డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు ప్రవీణ్ జె టోనీ మాట్లాడుతూ, అధికారం కోల్పోయి పిచ్చి పట్టినలు మాట్లాడుతున్నారు, కేకే పై చేసినా ఆరోపణలు వెనక్కి తీసుకోవాలి, అధికారంలో ఉన్నప్పుడు జిల్లా బిఆర్ఎస్ అద్యక్షుడు ఆగయ్య ఎన్ని అక్రమాలు చేశాడో అందరికీ తెలుసని, ఈ ప్రాంత ప్రజలను ఆదుకున్నం, అండగా నిలిచినం అనడం సిగ్గు చేటని, విచక్షణ కోల్పోయి మాట్లాడితే నాలుక చీరేస్తామని, ఓడి పోయిన కూడా ప్రజల మధ్యలో ఉండి, వారీ సమస్యలపై పోరాడిన వ్యక్తి కేకే మహేందర్ రెడ్డి ఎక్కడి నుండి ఎక్కడి వరకు నీ రాజకీయం ప్రస్థానం తెలుస్కో ఆగయ్య, కేకే మీకు రాజకీయ చేయుత ఇవ్వక పోతే నీ రాజకీయ నీకు రాజకీయ భవిష్యత్ ఎక్కడిదని అన్నారు.సిరిసిల్ల పట్టణంలో కబ్జా చేసిన భూమిలో కట్టుకున్న మీ పార్టీ భవన్ లో మాట్లాడే వాడివేనా గూడూరి ప్రవీణ్ ఛైర్మన్ అయ్యకనే చేనేత రంగం ఎలా కుదేల్ అయ్యిందో అందరికీ తెలుసని, 2004 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎన్నో ఆత్మ హత్యలు జరిగితే మీరు ఆడుకున్న పాపన పోలేదు, మీరంతా టిడిపి నుండి వచ్చిన నాయకులనే విషయం గుర్తుంచు కోవాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చాకా అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి చేనేత రంగాన్ని ఆదుకున్నారని, ప్రతి కుటుంబానికి అంత్యోదయ కార్డు ద్వారా 35 కిలోల బియ్యాన్ని అందిజేశారు. ప్రతి కుటుంబానికి రూ.50 వేల రుణాలు ఇచ్చిన సంగతి బీఆర్ఎస్ నేతలు గుర్తు చేసుకోవాలని, రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉంటే 36 వేల సంచాలి ఉంటే, మీరు అధికారంలోకి వచ్చాక సంచాలను ఇనుప సామనుకు అమ్మే పరిస్థితి తెచ్చిర్రని, తోట అగయ్య నీచపు సంస్కృతి అందరికీ తెలుసని, దళితుల పై విషక్షణ రహితంగా దాడులు చెయించడం తప్పా,సిరిసిల్లలో కేటీఆర్ చేసింది ఏం లేదని, ఉద్యమాలతో జిల్లాను సాధించుకున్నం, అభి వృద్ధి చేసుకున్నామని, రూ.3500 కోట్ల ఇక్కడి ఇసుకను వేరే ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకున్న విషయం మరిసిర్రా. ఇసుక లారీల కింద పడి జనాలు చనిపోతుంటే ప్రశ్నించినందుకు, దళితులను చిత్ర హింసలకు గురి చేసిన ముచ్చట మరిసిర్రా అని మండి పడ్డారు. హరితరం పేరుతో కోట్ల రూపాయి కొల్ల గొట్టి, బతుకమ్మ చీరల మీద దోపిడీకి పాల్పడింది మీరు, బతుకమ్మ చీరల మీద జ్యుడీషియల్ విచారణకు సిద్ధమా? తప్పుడు పత్రాలు పెట్టి వేలాది ఎకరాలను సంపాదించింది మీరు కాదా అని ప్రశ్నించారు. మరో సారి కేకే మహేందర్ రెడ్డి పై అనవసర ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు అని హెచ్చరిస్తున్నామని అన్నారు.

# రెండు కిడ్నీలు చెడిపోయి మంచాన పడిన యువకుడు

**- కిడ్నీలు ఇప్పిస్తానని చెప్పి15 లక్షలు తీసుకెళ్లిన ఓ ప్రబుద్ధుడు:**

**- డబ్బులు తీసుకున్న వ్యక్తి అకస్మికంగా మృతి**

**- దిక్కు తోచని పరిస్థితిలో కుటుంభం.. అపన్న హస్తం కోసం ఎదురు చూపులు:**




ఎల్లారెడ్డిపేట, ఆగస్ట్ 7, (నిజం చెపుతాం)రెక్కాడితే కానీ డొక్క నిండని కుటుంబం. అతి చిన్న వయసులోనే అతడికి (28) సంవత్సరాల వయసులోనే రెండు కిడ్నీలు చెడిపోయి తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు, వివరాలలోకి వెళితే.. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట మండలం రాగట్ల పల్లి గ్రామంలో నివాసముంటున్నారు. ఇతడి స్వగ్రామం కామారెడ్డి జిల్లా మాచరెడ్డి మండల కేంద్రానికి చెందిన నక్క ప్రణీత్ కు రెండు కిడ్నీలు చెడిపోగా మాచరెడ్డీలో ఉన్న ఎకరం నర వ్యవసాయ పొలం, ఇల్లు సైతం అమ్ముకున్నాడు. అమ్మగా వచ్చిన డబ్బులతో వైద్యం చేయించు కుంటుండగా హైదారాబాద్ లో ఒక వ్యక్తి పరిచయం కావడంతో ప్రణీత్ ఆయనతో తనకు రెండు కిడ్నీలు చెడి పోయాయని చెప్పగా ఒక వ్యక్తి "రెండు కిడ్నీలు నేను ఇప్పిస్తాను అందుకు 15 లక్షల రూపాయలు" అవసరమని చెప్పగా ఇల్లు భూమి అమ్మగా వచ్చిన డబ్బులను అతడి చేతిలో డబ్బులు పెట్టగా కొద్ది రోజుల అనంతరం అట్టి వ్యక్తి మృతి చెందాడు, దీంతో ఇటు రెండు కిడ్నీలు చెడిపోవడం అటు ఉన్నదంతా అమ్మి 15 లక్షలు చేతిలో పెట్టిన వ్యక్తి డబ్బులు ఇస్తానని ఆశ చెప్పి చని పోవడంతో ప్రణీత్ పూర్తిగా మంచానికే పరిమితం అయ్యాడు. తాను పుట్టి పెరిగిన గ్రామంలో ఉన్న ఆస్తిని అమ్ముకుని అత్త గారి స్వగ్రామమైన రాగట్లపల్లిలో ఉంటున్నాడు. ఇతడికి భార్య స్రవంతి, బాబు(3) సంవత్సరాలు, పాప(2) సంవత్సరాల వయసు కలవారు ఉన్నారు. ప్రస్తుతం అత్త గారు ఇతడి బాగోగులు చూసుకుంటూ ఉన్నారు. కాగ ఇట్టి విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డిపేట మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ నాయకులు ఒగ్గు బాలరాజు యాదవ్ ప్రణీత్ ఇంటికి వెళ్లి పూర్తి వివరాలు సేకరించారు. ప్రస్తుతం ప్రతి నెలలో మూడు నుండి నాలుగు సార్లు కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో దయాలసిస్ చేయించు కుంటున్నాననీ సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి వెళ్తే దయాలసిస్ కోసం బెడ్స్ ఖాళీ లేవని వైద్యులు చెప్పారని, తనకు కామారెడ్డికి దయాలసిస్ కు వెళ్లి రావడానికి ఇబ్బంది అవుతుందనీ సిరిసిల్ల ప్రభుత్వాసుపత్రిలో దయాలసిస్ జరిగేలా చూడాలని ఆయన జిల్లా కలెక్టర్ ను కోరారు. ఇట్టి విషయం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి కి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకు వెళ్లి రెండు కిడ్నీల మార్పిడికి ప్రయత్నిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఒగ్గు బాలరాజు యాదవ్ వెంట, మాందాటి లక్ష్మణ్ యాదవ్ లు అన్నారు. మానవతావాదులు ఎవరైనా ఉంటే కుటుంబ పోషణ కోసం, వైద్య చికిత్స కోసం ఎవరికి తోచిన విధంగా వారు ఇట్టి ఫోన్ నంబర్ 6304739822 కు ఫోన్ పే చేసి డబ్బులు పంపించి ఆర్థిక సాయం చేయాలని ప్రణీత్ కోరారు.

# రాజన్న సిరిసిల్లలో ఘనంగా జాతియ చేనేత దినోత్సవం



రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్ట్ 7, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల పట్టణ కేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని పుష్కరించుకొని స్థానిక పాత బస్టాండ్ వద్ద ఉన్న చేనేత విగ్రహానికీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పూల మాలలు వేసి ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం బీవై నగర్లోని షాది ఖానాలో నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వ విప్ పాల్గొన్నారు. చేనేత వస్త్రాలు ధరించి నేత కార్మికులను ఆదుకోవాలని అయన ప్రతిజ్ఞ చేశారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం త్రిఫ్ట్ పథకం కింద 2 కోట్ల 64 లక్షలు 62 వేయిలా రూపాయలు చెక్కును కార్మికులకు చెల్లించి నేత కార్మికులను సన్మానించిన ప్రభుత్వ విప్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేనేత, మర మగ్గాల రంగాన్ని ముందుకు తీసుకెళ్లాలని కృత నిశ్చయంతో ఉందని, చేనేత కార్మికుడు మర మగ్గం కార్మికుడుగా మారి ఉపాధి పొందుతున్నారని, చేనేత రంగం సంక్షోభం ఉన్నపుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి సిరిసిల్ల వచ్చి వారిని ఆదుకున్నాడని, మా ప్రభుత్వం ఏర్పడ్డాక మాకు మూడు నెలల సమయం పట్టింది, ఎన్నికల కోడ్ రావడంతో పాలన పై దృష్టి పెట్టలేక పోయాం, మూడు నెలల నుండి పాలనపై దృష్టి సారించామన్నారు. నేత కార్మికులకు ప్రభుత్వ ఆర్డర్ తప్ప కుండా ఇస్తామని, నేత కార్మికులు దీక్ష చేసి నప్పుడు ప్రభుత్వం మి సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నామని, చేనేత రంగంలో బిటెక్ చదివిన విద్యార్థులకు ఉపాధి కల్పిస్తామని, అపరల్ పార్కు లో ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తుంది, త్వరలో మంత్రుల బృందం సిరిసిల్లలో పర్యటిస్తుందని, టెక్స్టైల్ సంబంధించి 4 కోట్ల 52 లక్షలు విడుదల చేయడం జరిగిందని, మిగితా డబ్బులు కూడ విడుదల చేస్తామని, మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త టెక్నాలజీ, ఆలోచనలో పోటీ ప్రపంచలో సిరిసిల్ల పరిశ్రమ నిలదొక్కుకోవాలని మా ప్రభుత్వం కృషి చేస్తుందని, వచ్చే చేనేత దినోత్సవం వరకు కొత్త పుంతలతో నిలదొక్కు కోవాలనీ కోరుకుంటున్నాం అని అన్నారు.

# హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం



- డి.నారాయణ జిల్లా బిజెపి అధ్యక్షులు

వనపర్తి బ్యూరో 07 ఆగస్టు ( నిజం న్యూస్) : బీజేపీ జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డా ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కన్వీనర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త కాపు మాధవరెడ్డి అధ్యక్షతన హర్ ఘర్ తీరంగా సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా హాజరైన జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ జాతీయ పార్టీ సూచన మేరకు 1.ఆగస్టు 10,11 తేదీలలో స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలకు, స్మారక చిహ్నాలు చుట్టూ పరిశుభ్రత కార్యక్రమం అమరవీరుల స్మారక చిహ్నాల వద్ద ప పుష్పాంజలి ఘటించాలని .11-13 తేదీలలో ప్రతి మండలం, మున్సిపాలిటీలలో అసెంబ్లీ స్థాయి తిరంగా యాత్ర యువమోర్చా ఆధ్వర్యంలో నిర్వాణ ఆగస్టు 12 జిల్లా కేంద్రంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో స్కూటీ ర్యాలీ 13 నుండి 15 వరకు ప్రతి కార్యకర్త ప్రతి ఇల్లు భవనం సందర్శిన, అత్యధిక సంఖ్యలో పిల్లలు పాల్గొని జాతీయ సమైక్య భావన పెంపొందించేలా ఆగస్టు 13 తిరంగా ఉత్సవం ప్రతి జిల్లా కేంద్రంలో ప్రముఖ ప్రదేశంలో ప్రముఖులను ఒకచోట చేర్చి సామూహికంగా జాతీయ గీతాలాపన ఆగస్టు 14న విభజన గాయాల స్మారక దినం సందర్భంగా జిల్లా కేంద్రంలో హాల్ మీటింగ్ నిర్వహించి దేశ విభజన చీకటి అధ్యాయాన్ని స్మరించుకోవాలి ఆగస్టు 15న ప్రతి మండలంలో ప్రతి బూతులో జరిగే జెండా వందన కార్యక్రమంలో ప్రతి బిజెపి కార్యకర్త తప్పక పాల్గొనాలని ఆజాదిక అమృత మహోత్సవాలు జరుగుతున్న శుభ సందర్భం వేల ప్రతి బూత్ స్థాయి కార్యకర్త పాల్గొని హర్ ఘర్ తీరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బీ శ్రీశైలం ఓబీసీ మోర్చా రాష్ట్ర కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీమతి సుమిత్రమ్మ ఆర్. వెంకటేశ్వర్ రెడ్డి కోశాధికారి బాసెట్టి శ్రీను యువ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు రాసమోని సాయిరాం అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు జిల్లా కార్యదర్శి రామ్మోహన్ ముప్పూరి చెన్నయ్య మోర్చాల అధ్యక్షులు దాబా శ్రీనివాస్ రెడ్డి రవి నాయక్ గంధం ప్రవీణ్ కుమార్ రాజశేఖర్ గౌడ్ ఎండి ఖలీల్ ,బచ్చు రాము, సంద వెంకటేష్ విష్ణువర్ధన్ నారాయణ ఆంజనేయులు తిరుపతి రెడ్డి విజయసాగర్ ఎద్దుల రాజు వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం



దేవరకద్ర/కొత్తకోట ఆగస్టు 07 (నిజం న్యూస్): మున్సిపల్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు నాగారపు బీచుపల్లి యాదవ్ , పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సీనియర్ నాయకులుగా కొనసాగిన పల్లెపాగు ప్రశాంత్ ను పార్టీ అధిష్టానం మదనాపురం మార్కెట్ యార్డ్ కమిటీ అధ్యక్షులుగా నియమించారని.. ఇందులో భాగంగా ఆగస్టు 11 మార్కెట్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేయనునట్లు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కార్యదర్శులు ఎన్.జె బోయజ్, పాపయ్య గారి కృష్ణారెడ్డి, రైతు విభాగం అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మాది జెడ్పిటిసి పీజే బాబు , గొల్ల బాబన్న, కొత్తకోట మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు జె.యం మీషేక్, మాజీ కోఆప్షన్స్ సభ్యులు లతీఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సలీం ఖాన్,ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి,సంద వెంకటేష్ , నాయకులు కార్యకర్తలు పెద్దలు పాల్గొన్నారు.

# కుమ్మరి కుంటలో గంబుషియా చేపలను వదిలిన వనపర్తి ఎమ్మెల్యే- అడిషనల్ కలెక్టర్



వనపర్తి బ్యూరో 07 ఆగస్టు ( నిజం న్యూస్ ) : వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బాలానగర్, 5వ వార్డు కుమ్మరి కుంటలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి,జిల్లా అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ కలిసి గంబుషియా చేపలను వదిలారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుత 0వనపర్తి పట్టణవాసులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు రాకుండా మీ ఇంటి చుట్టుముట్టు ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఏ వ్యాధులు రాకుండా అరికట్టవచ్చని సీజనల్ వ్యాధులు రాకుండా కాపాడుకున్న వాళ్లు అవుతారని అన్నారు. మన ఇంటి ముందరలో ఉండే వాటర్ ట్యాంకులు కానీ నిల్వ ఉండే నీళ్లను ఎక్కువ రోజులు ఉంచకూడదు రెండు లేదా మూడు రోజుల కన్నా ఎక్కువ నిల్వ ఉంచకూడదు మన ఇంటి చుట్టుముట్టు ఉండే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవచ్చు అని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్స్, ప్రభుత్వ అధికారులు పిసిసి డెలిగేట్, వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త, కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లిఫ్టులో ఇరుక్కున్న విద్యార్థులను బయటకు తీసుకొచ్చిన పోలీసులకు కమిషనర్ అభినందన

## - లిఫ్టు డోర్లు తెరుచుకోక నలభై నిమిషాల పాటు ఇబ్బంది పడ్డ విద్యార్థులు,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 7,( నిజం న్యూస్) ఉప్పల్ రింగ్ రోడ్డులో గల స్కైవాక్ లిఫ్టులో ఇరుక్కున్న విద్యార్థులను పోలీసులు బయటకు తీసుకొచ్చిన ఘటన మంగళవారంనాడు జరిగింది. ఉప్పల్ రింగ్ రోడ్డు చౌరస్తాలోని స్కైవాక్ లిఫ్టులో విద్యార్థులు ఇరుక్కుపోయి దాదాపు నలభై నిమిషాల పాటు డోర్లు ఓపెన్ కాక లోపలే ఇబ్బంది పడిన ఈ ఘటనలో జ్యోతి, వాసవి, జాన్సన్ అనే ముగ్గురు విద్యార్థులు మెట్రోస్టేషన్ వైపు వెళ్లేందుకు ఉప్పల్ రింగ్ రోడ్డులోని స్కైవాక్ లిఫ్ట్ ఎక్కారు. బయటకు వెళ్లేందుకు ఎంతసేపటికీ డోర్లు ఓపెన్ కాకపోవడంతో ఆందోళన చెంది 100కు కాల్ చేశారు. సమాచారం అందిన తక్షణమే స్పందించిన ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు వెళ్లి లిఫ్ట్ డోర్ పగలగొట్టి విద్యార్థులను బయటకు తీసుకొచ్చారు. కమిషనర్ శ్రీ సుధీర్ బాబు ఐపిఎస్ పెట్రో కార్ బ్లూ కోల్ట్స్ వంటి క్షేత్రస్థాయి విధి నిర్వహణలో మహిళా సిబ్బందికి కూడా మరింత ప్రాధాన్యత ఇస్తూ వారి శక్తియుక్తులను మరియు ప్రతిభను ప్రదర్శించే అవకాశం కల్పిస్తున్నారు. తద్వారా సామాన్య ప్రజలు, మహిళలు మరింత ధైర్యంగా తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకువస్తున్నారు. ఈ ఉప్పల్ స్కైవాక్ వద్ద ఘటనలో మహిళా కానిస్టేబుళ్లు కూడా తోటి పురుష సిబ్బందితో పాటు శక్తివంచన లేకుండా శ్రమించి లిఫ్టులో ఇరుక్కున్న విద్యార్థులను బయటకు తీసుకురావడం జరిగింది. ఈ ఘటనలో సమన్వయంతో వ్యవహరించి, ఎంతో శ్రమించి విద్యార్థులను రక్షించిన కానిస్టేబుల్ ఝాన్సీ మరియు ఇతర కానిస్టేబుళ్లను కమిషనర్ అభినందించి సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఎసిపి ఐటి సెల్ నరేందర్ గౌడ్, ఉప్పల్ స్టేషన్ హౌజ్ అధికారి ఎలక్షన్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ట్రాఫిక్-1 లక్ష్మీమాధవి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జీవనాధారం కోల్పోయిన ఆటో డ్రైవర్



భద్రాచలం ఆగస్టు 7 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గంజాయి తాగిన యువకులు ఈ నెల 4 న రాత్రి ఆటో డ్రైవర్ పై దాడి చేయడంతో ఆ కుటుంబ జీవనాధారం అయోమయంలో పడింది.ఆటో డ్రైవర్ గొల్ల గణేష్ ప్రతిరోజు ఆటో నడిపి తన తల్లిదండ్రులను భార్యను పోషిస్తున్నాడు.పేదరికంలోనే కుటుంబాన్ని నడుపుకుంటూ వస్తున్నాడు.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ఆరు ,ఏడు మంది మంది గంజాయి మూక భారీగా దాడి చేసినట్లు తెలిసింది.గంజాయి మూక దాడి చేయడంతో ప్రస్తుతం గణేష్ కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలోచికిత్సపొందుతున్నాడుఅతనికి దవడ ఆపరేషన్ చేయాలని వైద్యులు తెలిపారు.భద్రాచలం ప్రైవేట్ ఆస్పత్రిలో చేపించడానికి సుమారు 60 వేల పైగా అవుతుందని తెలపడంతో వారి ఆర్థిక ఇబ్బందుల వల్ల నగదు పెట్టే స్తోమత లేక కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలోవైద్యంపొందుతున్నాడు.ఇలాంటి గంజాయి మూకలు గంజాయి తాగి సామాన్యులపై దాడులు చేయడం వల్ల సామాన్య కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి.కొందరి జీవితాలు వీరి వల్ల నాశనం అవుతున్నాయి. భద్రాచలం పోలీస్ స్టేషన్లో దాడి చేసిన మూక పై ఎఫ్ ఐ ఆర్ నమోదు అయినప్పటికీ ఇంకా అందరిని పోలీసులు అరెస్టు చేయలేదు.దాడి చేసిన వారందరినీ తక్షణమే పట్టుకొని అరెస్టు చేసి జైలుకు పంపాలని గణేష్ కుటుంబ సభ్యులుపోలీసులనువేడుకుంటున్నారు.వారికుటుంబానికి జీవనాధారమైన వ్యక్తి ఈరోజు కోలుకునే పరిస్థితిలో లేడు.వారి కుటుంబానికి ఎలాంటి న్యాయం జరుగుతుందోనని అర్థం కాని పరిస్థితి ఉంది.గంజాయి తాగి ఇతరులపై దాడులు చేసే మూకలను పూర్తిగా అరికట్టడానికి అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# భద్రాచలం ఆలయం వద్ద మోటార్లు ఆన్ చేయకపోవడంపై తుమ్మల ఆగ్రహం



భద్రాచలం ఆగస్టు 7 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఎగువనకర్ణాటక,మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాల కారణంగా మరోసారి గోదావరి నదికి భారీగా వరద పెరుగుతుంది.ఈ క్రమంలో బుధవారం తెల్లవారుజాము నుంచి కురుస్తున్న భారీ వర్షానికి భద్రాద్రి రామాలయం విస్టా కాంప్లెక్స్, అన్నదాన సత్రం ప్రాంతాలకు వరద నీరు వచ్చి చేరింది. అయితే ఈ వరద నీటిని గోదావరిలోకి ఎత్తి పోయడానికి మోటార్లు ఏర్పాటు చేసినావాటినిఆన్.చేయకపోవడంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నీటిపారుదల శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వరద చేరినా వెంటనే మోటర్లు ఎందుకు ఆన్ చేయలేందంటూమండిపడ్డారు. తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.భద్రాద్రిలో భయం భయం:భారీ వర్షాల కారణంగా భద్రాచలం పుణ్యక్షేత్రంలోని రంగనాయకుని గుట్టపై ఉన్న కుసుమ హరనాథ్ బాబా ఆలయ మండపం ప్రమాదకరంగా మారింది. వర్షం కారణంగా నేల కిందిగి కుంగిపోవడంతో మండపం పక్కకు ఒరిగింది. దీంతో మండపం కింద ఉన్న బండరాళ్లు జారిపడి క్రింద ఉన్న ఇంటి గోడలను తాకాయి. మండపం పూర్తిగా కూలిపోయేలా ప్రమాదకరంగా మారడంతో ఈ విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఉన్నతాధికారులు హుటాహుటిన అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఒక వేళ మండపం కూలిపోతే గుట్ట కింద ఉన్న 4-5 ఇండ్లు ధ్వంసం అయ్యే అవకాశం ఉంది. దీంతో ప్రమాదకరంగా మారిన మండపాన్ని వెంటనే కూల్చివేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముందస్తు చర్యల్లో భాగంగా ఆ మార్గంలో ఎవరూ రాకపోకలు సాగించకుండా దక్షిణం వైపు ఉన్న రహదారిని మూసివేశారు. ఎటువంటి ప్రమాదం జరగకుండా మండపాన్ని కూల్చేందుకు ఎన్డీఆర్ఎఫ్, రెస్క్యూ టీమ్ లు ప్రయత్నాలు చేస్తున్నాయి.

# వరద బాధితులను కనికరించని ప్రభుత్వం



భద్రాచలం ఆగస్టు 7 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం అశోక్ నగర్ కొత్త కాలనీ లో గత 25 సంవత్సరాలుగా నివాసముంటున్న కుటుంబాలకు వరద నీరు శాపంగా మారిందని, ఆ నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపించకుండా నిర్లక్ష్యంగా కాలయాపన చేస్తూ వరద బాధితుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ నాయకులు సాధన పల్లి సతీష్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా నాయకులు భద్రాచలం ఇంచార్జ్ అలవాల రాజా పెరియర్, మహాజన మహిళా సమైక్య జిల్లా కన్వీనర్ మేకల లత లు ఆవేదన వ్యక్తపరిచారు.నిన్నటి నుంచి కురుస్తున్న వర్షాల ప్రభావం వల్ల మరోసారి వరద నీరు చేరిన బాధిత కుటుంబాలను సందర్శించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ నాయకులు సాధన పల్లి సతీష్ ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు భద్రాచలం ఇంచార్జ్ అలవాల రాజా పెరియర్, మహాజన మహిళ సమైఖ్య జిల్లా కన్వీనర్ మేకల లత లుమాట్లాడుతూ ప్రాణ భయంతో అశోక్ నగర్ కొత్త కాలనీ వరదబాధితులు జీవిస్తున్నారని, వరదలు వచ్చిన ప్రతిసారి, తాత్కాలిక పునరావాస కేంద్రాల్లో ఉంచుతూ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని,తడిసిన ఇళ్లలో చిన్నపిల్లలతో, ముసలి వాళ్ళతో ఉంటున్న వరద బాధితులు ఎప్పుడు కూలిపోతాయో అని భయంతో ఉంటున్నారని అన్నారు. వరదలు వచ్చిన ప్రతిసారి పునరావాస కేంద్రంలో బాధితులను ఉంచుతూ సరైన సదుపాయాలు కల్పించకుండా ఇబ్బందులు పెట్టిన వాటిని భరిస్తూ ఉన్నందుకు ప్రభుత్వం కక్ష సాధిస్తుందని అన్నారు.గత ప్రభుత్వం వరద బాధితులకు ఇస్తామన్న డబల్ బెడ్ రూమ్ ఇచ్చి శాశ్వత పరిష్కారం చూపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వరద బాధితులకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చేంతవరకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ ,మహాజన సోషలిస్టు పార్టీ ఎం ఎస్ పి ల ఆధ్వర్యంలో ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు కిష్టయ్య, యేసు, నాగేంద్ర, మహాజన మహిళా సమితి నాయకులు బొడ్డు రమాదేవి, ఎస్.కె రెహానా, ఎస్ కే సల్మా, వరద బాధితులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడిగా మారిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

## - రేవల్లి మండల కస్తూరిబా పాఠశాల సందర్శన



వనపర్తి బ్యూరో 07 ఆగస్టు (నిజం న్యూస్) : కస్తూర్బా పాఠశాలను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్. కస్తూర్బా పాఠశాలకు వెళ్లే దారికి సి. సి రోడ్డు, భవనం ముందు గ్రౌండ్ లేవలింగ్, స్ట్రీట్ లైట్లు, డ్రైన్ వాటర్ బయటికి వెళ్ళడానికి కాలువ, లైట్లు, సి.సి కెమెరాల ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ డి. ఈ శ్రీనివాస్ ను ఆదేశించారు. వంట గది, డైనింగ్ హాల్ ను పరిశీలించారు. కస్తూర్బా పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు గణితం లెక్కను విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా, జీవితాంతం గుర్తిండిపోయే విధంగా బోధించారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను తెలుసుకున్న కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఉన్నత చదువులు చదవాలని సూచించారు. అనంతరం రేవల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించారు. రిజిస్టర్ లు పరిశీలించి గదులు, పరిసరాలు పరిశీలించారు. పనికిరాని చెత్త, పరిసరాలు శుభ్రం చేయించాలని పంచాయతీ సెక్రటరీనీ ఆదేశించారు.డాక్టర్లతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వనపర్తి ప్రత్యేక అధికారి యాదయ్య, వైద్య అధికారి డా . సాయినాథ్ రెడ్డి, రేవల్లి తహసిల్దార్ కే. లక్ష్మి దేవి, ఎం ఈ ఓ శ్రీనివాస్ గౌడ్, పంచాయతీరాజ్ శ్రీనివాసులు తదితరులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలల్లో సౌకర్యాలు మెరుగు పర్చాలి

## - పౌర హక్కుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కాటినేని శ్రీనివాసరావు

పనుబల్లి : ఆగస్టు 6 (నిజం చెపుతాం )విస్తృతంగా వ్యాపిస్తున్న సీజనల్ వ్యాధులకు తగిన స్థాయిలో ప్రభుత్వ వైద్యశాలల్లో వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలని పౌర హక్కుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కాటినేని శ్రీనివాసరావు కోరారు. గ్రామస్థాయిల్లో వైద్య క్యాంపులు నిర్వహించాలని కోరారు.నెల నుంచి ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు టైఫాయిడ్, డెంగ్యూ,మలేరియా,చికెన్ గున్యా, వైరల్ జ్వరాలు విజృంభించాయి. ఈ వ్యాదులు నయం చేసుకోవడం ప్రజలకు భారంగా మారకూడద అన్నారు.ప్రజలు నొప్పులతో తల్లడిల్లి పోతున్నారు.ఇంట్లో ఒకరి తర్వాత ఒకరికి వస్తుంటే ఏం చేయాలో తోచక భీతిల్లి పోతున్నారు. ఆసుపత్రులు రోగులతో కిక్కిరిసి పోతున్నాయి. దోమలు, కలుషిత ఆహారం,నీటి కాలుష్యం వల్ల ఇటువంటి ఆరోగ్య సమస్యలు సంక్రమిస్తాయి.ఆగస్టు నెలలో కూడా వర్షాలు పడతాయి. నివాస పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా చూసుకోవలసిన బాధ్యత అందరి మీద ఉంది. ప్రధానంగా ఇండ్ల మధ్యలో ఉండే ఖాళీ స్థలాల్లో నీరు పోయే మార్గం లేక నెలల తరబడి నీరు నిల్వ ఉంటుంది.ఈ నీటి నిల్వలు దోమలకు నిలయాలుగా మారుతున్నాయి. విపరీతమైన దుర్వాసనను వెదజల్లుతున్నాయి.గ్రామపంచాయతీ స్థాయిలో సంబంధిత అధికారులు వ్యాధికారకాలపై దృష్టి సారించాల్సి ఉంటుంది. నివారణా చర్యలకు ఉపక్రమించాలి. హోటళ్లు, చికెన్ దుకాణాలు,హెయిర్ సెలూన్ షాపులు,రోడ్ల వెంట అమ్మే తినుబండారాల పరిశుభ్రతపై పర్యవేక్షణ ఉంచాలి.ఈ నేపథ్యంలో విజృంభించే వ్యాధులకు సరిపడే స్థాయిలో ప్రభుత్వ వైద్యశాలల్లో వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండాలి. రోగులకు భరోసా కల్పించాలి. ప్లేట్ లెట్ల కౌంట్ చేసే పరికరం లంకా సాగర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాత్రమే ఉంది. వందల మంది రోగులు వచ్చే పెనుబల్లి మండల కేంద్రంలోని 50 పడకల ఏరియా ఆసుపత్రిలో ఈ పరికరం లేకపోవడం వలన ఎక్కువ మంది ప్రవేట్ రక్తపరీక్షా కేంద్రాలను ఆశ్రయించాల్సి వస్తోంది. పెరుగుతున్న రోగులకనుగుణంగా బెడ్లు కూడా పెంచాలి. అన్ని రకాల రక్త పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేయాలి.

# భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి.



భద్రాచలం ఆగస్టు 7 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: అల్లూరి సీతారామరాజు జిల్లా వురుషోత్తవట్నం.రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజల అప్రమత్తంగా ఉండాలని గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి తెలిపారు. రాష్ట్రంలో విపరీతంగా కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు, వంకలు, కాలువలు, చెరువులు, అలుగులు, బాగా పొంగి పొర్లే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కావున ప్రజలు అటువైపునకు వెళ్లకూడదని సూచించారు. అంతేకాకుండా వాగులు చెరువుల వద్ద సెల్ఫీలు దిగడం కూడా ప్రమాదకరమని సూచించారు. ఈ భారీ వర్షాల కారణంగా ఆస్తమానం తడవడం వలన విష జ్వరాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి కావున, ప్రజల గోరువెచ్చని నీళ్లు త్రాగడం, వేడి ఆహార పదార్థాలు తినడం వంటి జాగ్రత్తలు పాటించాలి. అంతేకాకుండా ఎలక్ట్రిక్ వస్తువులు, తడి కరెంటు స్తంభాల తో జాగ్రత్త, ఈ భారీ వర్షాల నేపథ్యంలో వాగులు వంకలు దాటడానికి ఎట్టి పరిస్థితుల్లో ప్రయత్నం చేయవద్దని మరియు అత్యవసరమైతే తప్ప ప్రజలను బయటకి రమాక%శీ%డి అని సూచించారు.

# కల్యాణ లక్ష్మి చెకలను పంపిణీ చేసిన పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు




పినపాక రిపోర్టర్ ఉమా ఆగష్టు 07(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల కేంద్రము లోని రైతు వేదికలో 33 మంది లబ్ది దారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లుఈ కార్యక్రమం లో అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జోరు వానలో జడ్డి పై.. నిండు గర్భిణి..

**- సరైన రహదారి లేక.. ఇక్కట్లు**





చర్ల ఆగస్టు 7 (నిజం న్యూస్ ) గ్రామానికి సరైన రహదారి లేకపోవడంతో నానా అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది జోరు వానలో కాన్పు దగ్గర పడడంతో నిండు గర్భిణి ని మంచానికి జెడ్డి కట్టి కుటుంబ సభ్యులు మోయాల్సిన దుస్థితి వ ం ం డ ల ం లో ని సత్యనారాయణపురం పిహెచ్ సి బూరుగుపాడు గ్రామానికి చెందిన రవ్వ ఉంగి నిండు గర్భిణి. కాన్పు సమయం ఆసన్నం కావడంతో కుటుంబ సభ్యులు గ్రామస్తులు జోరు వనలో గ్రామానికి సరైన రహదారి లేకపోవడంతో మంచాన్ని జడ్డిగా మార్చుకొని ప్రధాన రహదారికి రావలసి వచ్చింది సత్యనారాయణపురం పిహెచ్సికి సమాచారం ఇవ్వడంతో నిండు గర్భిణుని అంబులెన్స్ ద్వారా వైద్యశాలకు తరలించారు వైద్యధికారిని డాక్టర్ దివ్య నయన ఆధ్వర్యంలో కాన్పు చేయడంతో ఇద్దరి ఆడపిల్లలకు ఆ తల్లి జననం ఇచ్చింది. ఇది రవ్వ ఉంగికి నాలుగో కాన్పు. తల్లి ఇద్దరు ఆడపిల్లలుపిల్లలు క్షేమంగా ఉన్నారు. జూలై నెలలో వచ్చిన గోదారి వరదలకు గర్భిణీల ముందస్తు జాగ్రత్తల కోసం జిల్లా వైద్య శాఖ అధికారి ఆదేశాల మేరకు భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. తరలింపు రవ్వ ఉంగి కి ఆటంకం కావడంతో పోలేకపోయిందని. వైద్యధికారిని డాక్టర్ దివ్య నయన తెలిపారు. గ్రామంలో వర్షాకాలం కావడంతో గ్రామం నుండి గర్భిణులు ఇబ్బంది పడకుండా బురద మార్గము నుండి ప్రధాన రహదారి కి తీసుకురావడానికి పల్లకిని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపింది. దానికి కావలసిన ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని డాక్టర్ దివ్య నయనతెలిపారు. వర్షాకాలం వస్తే ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం స్పందించే గ్రామాల్లో రహదారి సౌకర్యం కల్పించాలని ఆదివాసి అటవీ ప్రాంత గ్రామాల ప్రజలు కోరుతున్నారు

# అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు

**- సీడీపీఓ విజయలక్ష్మి**



కరకగూడెం ఆగస్టు 0 7 ( ని జ ం న్యూస్ ): క ర క గూ డె ం మండలం పరిధిలో గల మారుమూల గ్రామ పంచాయతీలలో బుధవారం నాడు పలు అంగన్వాడీ కేంద్రాలను ఐసీడిఎస్ సీడీపీఓ విజయలక్ష్మి, ఆ క స్మి క ం గా సందర్శించారు. అందులో భాగంగా పంచాయతీలో గల కరకగూడెం, తాటిగూడెం, మోతె అంగన్వాడీ సెంటర్స్ ను సీడీపీఓ సందర్శించి రికార్డ్స్ తనిఖీ చేశారు. అనంతరం అంగన్వాడీ ద్వారా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, పిల్లలకు అందుతున్న సేవలుపై ఆయా అంగన్వాడీ కార్యకర్తల సమక్షంలో లబ్ధిదారులను అరా తీశారు. దానికి లబ్ధిదారులు సక్రమంగానే అందుతున్నాయని బదులిచ్చారు. అంగన్వాడీలో లబ్ధిదారుల హాజరు, పిల్లలు ఎత్తులు, బరువులు, రోజు వారి లబ్ధిదారులకు పంపిణి చేసిన పౌష్టికహారం వివరాలు నమోదుపై అసంతృప్తి వ్యక్తం చెశారు. ఇకపై ప్రతి అంగన్వాడీ కార్యకర్తలు ఏరోజు కారోజు తప్పనిసరిగా రికార్డ్స్ లో నమోదు చేయాలనీ సూచించారు. అలాగే ప్రజలనుంచి ఎలాంటి ఫిర్యాదు అందినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైసర్ భద్రమ్మ, రాజమణి అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**- ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**




భద్రాచలం ఆగస్టు 7 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుమాట్లాడుతూ పేద ప్రజలు ఆడబిడ్డకు పెండ్లి చేసి ఇబ్బందులు పడుకుడదానే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా 42 చెక్కులను మండల ప్రజలకు ఇవ్వడం ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్,నర్రా రాము, మామిడి పుల్లారావు, పుల్లగిరి నాగేంద్ర, చెగోండి శ్రీనివాస్, రాయల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులు దామోదర్ రెడ్డి కన్నుమూత



పినపాక రిపోర్టర్ ఉమా ఆగష్టు 07(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం టి కొత్తగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దామోదర్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన పినపాక శాసనసభ్యులు పాయం. వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు యువజన విభాగంనాయకులు పాల్గొన్నారు

# ఆగస్టు 09 అంతర్జాతీయ ఆదివాసి హక్కుల పోరాట దినం వర్ధిల్లాలి

**- ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ కార్యదర్శి సున్నం భూలక్ష్మి.**




భద్రాచలం ఆగస్టు 7 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఆదివాసి భూములు ఖనిజాలను దోచుకుంటున్న కార్పొరేట్ కంపెనీల దుశ్చర్యలను, ఆదివాసీల పై ఆపరేషన్ కాగర్ పేరుతో జరుగుతున్న దాడులను నిలిపివేయాలనిప్రగతిశీల మహిళ సంఘంపి ఓ డబ్ల్యు ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ ఆధ్వర్యంలో భద్రాచలం ఏ పి ఓకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ళ రమేష్, పి.ఓ.డబ్ల్యు భద్రాచలం డివిజన్ కార్యదర్శి సున్నం భూలక్ష్మి పాల్గొని మాట్లాడారు.దేశంలో ఆదివాసీ జనాభా 12 కోట్లు. 90 శాతం మంది ఆదివాసీలు 5వ, 6వ షెడ్యూల్ ఏరియాలో నివాసం ఉంటున్నారని. 20% కు పైగా భూభాగంలో ఆదివాసీలు విస్తరించి ఉన్నారని వీరి పాదాల కింద 80% కనిజ సంపద నిక్షిప్తమై ఉందని. ప్రధానంగా కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం,మణుగూరు ఏజెన్సీ ప్రాంతాలలో జియో విద్యుత్ తో పాటు, 42 రకాల అత్యంత విలువైన ఖనిజాలు ఉన్నాయని. ఇవి జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లో కోటానుకోట్ల ధరను పలుకుతున్నాయని. సంపద యావత్తును కార్పొరేట్ శక్తులు దోచుకెళు న్నాయని.అంతేకాకుండా కార్పొరేట్ శక్తులు, పార్లమెంటరీ హిందుత్వ నియంతృత్వ పాలకులు 1980 అటవీ సంరక్షణ చట్ట నియమాలకు సవరణలు తెచ్చారని వీటి ద్వారా పిసా చట్టాన్ని,1/70 యాక్ట్తో పాటు, 2006 అటవీ హక్కుల చట్టాన్ని నిరుపయోగంగా చేసేవిధంగాసవరణలుఉన్నాయని.ఈ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతున్న ఆదివాసులను వారికి అండగా ఉంటున్న విప్లవకారులను నిర్మూలించుటకు (ఆపరేషన్ కాగర్) పాలకులు సమయత్వం అయ్యారని. ఇదే జరిగితే ఆదివాసీల అస్తిత్వం, మనుగడ ప్రమాదంలో పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేసారు. ఈ దుర్మార్గాల కు వ్యతిరేకంగా ఆదివాసీలు ఐక్యంగా ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఏజెన్సీ నుంచి తరలించకపోతున్న సంపద నుంచి కనీసం 10 శాతం కూడా ఆదివాసీల మౌలిక వసతులకు కేటాయించడం లేదని, ఇందులో 70 శాతం నిధులను దళారులే కాజేస్తున్నారని. కొంతమంది ఆదివాసి నాయకులకు బిస్కెట్లు వేసి దోపిడీ సొమ్ముకు కాపలా పెట్టుకుంటున్నారని, ఈ నాయకులే వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఆదివాసి చట్టాలను అడ్డం పెట్టుకొని అరాచకంగా బ్రతుకుతున్నారని, ముఖ్యంగా భద్రాచలం డివిజన్ కేంద్రంగా విద్య, వైద్యం, మెడికల్, లిక్కర్, ఫర్టిలైజర్, ఫైనాన్స్, ఇసుక దోపిడి జోరుగా సాగుతుందని. అయినా ఈ నాయకులు గొంతు విప్పి లేకపోతున్నారని. పసి వయసులో విద్యా కుసుమాలు హాస్టల్స్ లో అన్యాయానికి, చివరకు హత్యలకు గురవుతున్నారని.ఈ సామాజిక సమస్యలను డబ్బులతో పరిష్కరిస్తున్నారని వారు మండిపడ్డారు.భద్రాచలం సీతారాములోరి ఆధ్యాత్మిక క్షేత్రం. నాల్గు రాష్ట్రాల ఆదివాసి జనులకు కేంద్ర పట్టణంగా ఉందని, ఎటపాక మండలాన్ని తెలంగాణలో వీలీనం చేయాలని, భద్రాచలం మూడు పంచాయతీలుగా విడదీయకుండ, ఎటపాక మండలాన్ని కలుపుకొని భద్రాచలంను మున్సిపాలిటీగా అభివృద్ధి చేయాలని వారు అధికారులను ఆదేశించారు. భద్రాచలం కరకట్ట భద్రాచలానికి పూర్తి రక్షణ కాదని ఇది కేవలం కొంతమందికి డబ్బుల కట్టగా మారిందని పోలవరం బ్యాక్ వాటర్ పోటును ఈ కరకట్ట తట్టుకోలేదని ఈ సమస్యకు అధికారులు పరిష్కారం చూపాలని, అంతే కాకుండా ఆదివాసి, దళిత, ఇతర పేద మహిళలు రెండున్నర సంవత్సరాలుగా కృష్ణ సాగర్ శివారులో చింతల లక్ష్మీ నగర్ అనే గ్రామాన్ని నిర్మించుకున్నారని. గృహ వసతి పై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు హామీలు ఇస్తున్నప్పటికీ,అవి అమలు కావడం లేదని, గోదావరి ముంపు బాధితులకు, ఇల్లు లేని నిరుపేదలకు గృహ వసతి కల్పించాలని, లేదా ఇంటి స్థలం ఇచ్చి ఐదు లక్షలు ఆర్థిక సహకారం అందించాలని, సారపాక క్రాస్ రోడ్డు, మణుగూరులో టౌన్ షిప్పులను ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యమంలో పి ఓ డబ్ల్యు డివిజన్ అధ్యక్షురాలు కొడెం రాధా, సహాయ కార్యదర్శి కణతల ధనలక్ష్మి, డివిజన్ నాయకులు పర్సిక వెంకటరమణ, కురసం సుజాత, సోడే అచ్చమ్మ, ఇల్లందుల రాజేశ్వరి, కొమరం పార్వతి, పి వై ఎల్ జిల్లా నాయకులు రవి, రాజేష్, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రణయ్ కుమార తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

**- వారంలో ఒక్కసారైనా కాటన్ దుస్తులు వాడాలి**

**- రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సమ్మయ్య)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: ఆగస్టు 7 (నిజం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా మణుగూరు మండలం సింగారం పంచాయతీ పరిధిలోని పద్మశాలి సంఘం భవనంలో బుధవారం నాడు పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి మణుగూరు మండల అధ్యక్షులు డాక్టర్ సమ్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా చేనేత దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ సమ్మయ్య మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ వారంలో కనీసం ఒక్కసారైనా కాటన్ దుస్తులను ధరించి చేనేత రంగాన్ని ప్రోత్సాహించాలని కోరారు. ప్రభుత్వాలు చేనేత రంగాన్ని విస్మరిస్తున్నాయని చేనేత కళ అంతరించి పోకుండా చేనేత కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కోట శ్రీనివాస్ రుద్ర నాగరాజు, మేరుగు రవీంద్రనాథ్, గుండ్ల వెంకటేశ్వర్లు, జీవి ,కొరి బసవయ్య, దాసరి అనిల్ కుమార్ ,గంగిశెట్టి శ్రీనివాస్, జాగరపు కనకయ్య, ఎదగాల వెంకన్న, గోదారి రాజేశ్వరరావు, వనం శ్రీనివాస్, కుల బంధువులు పాల్గొన్నారు.

# నల్లచెరువు గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డికి వినతి



మాడ్గుల ఆగస్టు 07 (నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని నల్లచెరువు గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆ గ్రామ కాంగ్రెస్ యువ నాయకుడు వద్దేపల్లి నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి బుధవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.ఎమ్మెల్యేకు అందజేసిన వినతి పత్రంలో నల్లచెరువు ప్రభుత్వ పాఠశాలకు,సిసి రోడ్ల నిర్మాణానికి,భూగర్భ మురుగునీటి కాల్వ నిర్మాణానికి,నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరినట్లు ఆ గ్రామ కాంగ్రెస్ యువ నాయకుడు వద్దేపల్లి నవీన్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ బోదాసు శ్రీశైలం,మల్లయ్య,కట్ట జంగయ్య,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయి



**- సిడిపివో శాంతా శ్రీ.**

మహేశ్వరం, ఆగస్టు 7 నిజం, న్యూస్ ప్రతినిధి:తల్లిపాలు చిన్న పిల్లలకు రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయని సిడిపిఓ శాంతా శ్రీ అన్నారు. బుధవారం శంషాబాద్ సెక్టార్ శాతం రాయి అంగన్వాడి సెంటర్ లో తల్లిపాల వారోత్సవాలను కౌన్సిలర్ సునీత దయానంద్ తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పుట్టిన ప్రతి బిడ్డకు ఆరు నెలల వరకు ముర్రు పాలుతో పాటు తల్లిపాలను అందజేయాలని ఆమె తెలిపారు. చిన్నపిల్లలకు ఇతర రకాల పోత పాలను అందివ్వడం వలన అనారోగ్యాలకు గురి అయ్యే ప్రమాదం ఉందని ఆమె తెలిపారు. తల్లిపాలలో ఎన్నో పోషకాలు ఉంటాయని అన్నారు. తల్లిపాలతో చంటి బిడ్డల మరణాలను అరికట్టవచ్చునని ఆమె తెలిపారు. ప్రతి ఒక తల్లులు చంటి బిడ్డలకు క్రమం తప్పకుండా తల్లిపాలను అందజేయాలని ఆమె వివరించారు. అనంతరం మహిళా అధ్యక్షురాలు గోదావరి తొమ్మిది మంది గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గోదావరి, సూపర్వైజర్ బిక్షపమ్మ, టీచర్లు వనిత, యాదమ్మ తల్లులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోలీసులమని చెప్పి బెదిరించి విద్యార్థులను డబ్బులు అడిగి దాడి చేసిన నలుగురు వ్యక్తులను అరెస్టు చేసిన కొత్తగూడెం 2టౌన్ పోలీసులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: ఆగస్టు 7 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంకు చెందిన విద్యార్థులైన ఆకాష్,తరుణ్ మరియు జస్వంత్ రాజు అను ముగ్గురు వ్యక్తులు రుద్రంపూర్ కోల్ హ్యాండ్లింగ్ పాయింట్ జంక్షన్ వద్ద నేషనల్ హైవే మెయిన్ రోడ్డు దగ్గర రీల్స్ తీస్తుంటే వారిని చూసిన పెనగడపకు చెందిన నలుగురు వ్యక్తులు కారులో వస్తూ వారిని బెదిరించి మేము పోలీసులమని చెప్పి,మీరు ఇక్కడ ఎందుకు ఫోటోలు దిగుతున్నారు,మీరు గంజాయి బ్యాచ్ అని అంటూ వారి యొక్క ఫోటోలు తీసి,పోలీసులమని బెదిరించి వారిని డబ్బులు గురించి భయపెట్టారు. బెదిరిస్తూ వారిని తీసిన ఫోటోలను డిలీట్ చేయడానికి డబ్బులు ఇస్తేనే డిలీట్ చేస్తామని అనడంతో వీరు ముగ్గురు వారి యొక్క ఐడి కార్డు చూపించండి అని అడగడంతో ఈ నలుగురు కారులో వచ్చిన వ్యక్తులు మమ్మల్ని ఐడి కార్డ్ అడుగుతారా అంటూ వారిని కొట్టడం జరిగింది నిందితులు దాడి చేస్తుండగానే ఈ ముగ్గురు విద్యార్థులు అక్కడి నుండి పారిపోయారు.ఈ విషయంపై ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి,విచారణ చేపట్టి నిన్న అనగా 06.08.2024న నిందితులైన నలుగురు పెనగడపకు చెందిన ఎస్కే యాకూబ్ గౌరీ, ఎగ్గడి అశోక్, వడ్డే మనోజ్ మరియు పులిచర్ల శరత్ చంద్ర లను అదుపులోకి తీసుకొని విచారించి వారి వద్ద నుంచి కారు మరియు ఫోటోలు తీసిన సెల్ ఫోన్ ను స్వాధీనపరచుకోవడం జరిగింది అదేవిధంగా విద్యార్థులు మరియు ఇతర వ్యక్తులు ఈ విధంగా నిర్మానుష్య ప్రదేశాలకు వెళ్ళి ఫోటోషూట్స్,రీల్స్ లాంటివి తీసుకోవడం చేయకూడదని సీఐ రమేష్ తెలిపారు.రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది కావునా ఎవరూ కూడా రోడ్ల మీద మరియు నిర్మాణంలో ఉన్న ప్రదేశాలకు, ప్రమాధకరమైన వాగులు,నదులు, చెరువులు వద్దకు వెళ్లి ఫోటోలు దిగడం రీల్స్ చేయడం వంటివి చేయొద్దని కోరారు.

# వన మహొత్సవం సందర్భంగా స్వేచ్ఛదనం పచ్చదనం

**- ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**



భద్రాచలం ఆగస్టు 7 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలో మెదర్ బజార్ ఫారెస్ట్ రేంజ్ ఆఫిస్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వన మహొత్సవం సందర్భంగా స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు నర్రా రాము, పుల్లగిరి నాగేంద్ర, మామిడి పుల్లారావు, చెగోండి శ్రీనివాస్, ఒగ్గే రమణ, శిరీషా మరియు ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

# కన్నేటి వెంకన్నకు దయాకర్ రెడ్డి నివాళులు



ఖమ్మం బ్యూరో ఆగస్టు 7 ( నిజం చెపుతాం న్యూస్) కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పాలేరు నియోజకవర్గ బీ బ్లాక్ మాజీ అధ్యక్షులు, మంగళగూడెం మాజీ సర్పంచ్ కన్నేటి వెంకన్న (60) బుధవారం మృతి చెందారు. ఈ సందర్భంగా తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడిగా ఆయన అందించిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు.

# స్నేహితుల వితరణ



పెనుబల్లి : ఆగస్టు 7 (నిజం న్యూస్ ) పెనుబల్లి బీసీ కాలనీకి చెందిన షేక్ లతీఫ్ ఎలక్ట్రిషన్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్న యువకుడు ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురై హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న యువకుడికి తోటి ఎలక్ట్రీషియన్లు... కుటుంబ సభ్యులకు 25 వేల రూపాయలు ఆర్థిక సహాయగా అందించారు. ఈ కార్యక్రమంలో నాయుడు గోవర్ధన్, వాకా మధు ,వంగా శ్రీనివాసరావు, అనీల్, వంశీ, తదితరులు పాల్గొన్నారు...

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**- మహేశ్వరం మండల ప్రత్యేక అధికారి శ్రీలక్ష్మి.**

మహేశ్వరం, ఆగస్టు 7 నిజం, న్యూస్ ప్రతినిధి:ప్రజలు అంటు రోగాల బారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మహేశ్వరం మండల ప్రత్యేక అధికారి శ్రీ లక్ష్మీ అన్నారు. బుధవారం స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం లో భాగంగా మహేశ్వరం గ్రామపంచాయతీలో శానిటేషన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఎంపీడీవో శైలజ రెడ్డి తో కలిసి ఆమె జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్వచ్ఛ ధనం పచ్చదనంలో భాగంగా గ్రామాలలో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని ఆమె సూచించారు. అంటూ వ్యాధుల నివారణకు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. గ్రామాలలో దోమల నివారణకు పాగింగ్ ను చేయాలని అన్నారు. అనంతరం మహేశ్వరం జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థులకు నిర్వహించిన కాంపిటేషన్ పరీక్షలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం పంచాయతీ సెక్రెటరీ సుజాత, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సెక్షన్ గ్రేడ్ సెక్రటరీని కలిసిన గుడ్ల శ్రీనివాస్ మహారాజ్



మహేశ్వరం, ఆగస్టు 7 నిజం, న్యూస్ ప్రతినిధి: గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ నూతన సెక్షన్ గ్రేడ్ సెక్రటరీ గా పదవి బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసును బుధవారం గుడ్ల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి భోకే ను అందజేశారు. ఈ కార్యక్రమంలో లోకేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిజం కథనానికి స్పందన




మాడ్గుల ఆగస్టు 07( నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని సుద్దపల్లి గ్రామ రేషన్ డీలర్ ఈ నెల 5న గ్రామంలో రేషన్ షాప్ తెరవకొన్న బయో మెట్రిక్ యంత్రంలో వినియోగదారులకు రేషన్ బియ్యం సరఫరా చేసినట్టు బయోమెట్రిక్ యంత్రంలో నమోదైన స్టేట్మెంట్ సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో నిజం పత్రికలో వార్తా ప్రచురించడం జరిగింది.ఈ వార్త కథనానికి పౌరసరఫరాల శాఖ రంగారెడ్డి జిల్లా ఎన్ ఫోర్స్ మెంట్ డిటి రఘునందన్ స్పందించి బుధవారం మాడ్గుల మండలంలోని సుద్దపల్లి గ్రామ రేషన్ షాప్ పై రంగారెడ్డి జిల్లా ఎన్ ఫోర్స్ మెంట్ అధికారుల బృందంతో విచారణ జరిపి ఉన్నత అధికారులకు నివేదిక సమర్పించనున్నట్టు ఆయన తెలిపారు.

# గ్రామపంచాయతీ కార్మికులను ఫర్మానెట్ చేయాలి



దేవరకద్ర/కొత్తకోట ఆగస్టు 07 (నిజం న్యూస్): రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసి సిబ్బందిని అందరినీ పర్మినెంట్ చేయాలని కోరుతూ ఈ నెల 8వ తేదీన వనపర్తి జిల్లా కేంద్రంలో ఒకరోజు సమ్మెను గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ కోరారు. బుధవారం మండల పరిధిలోని అమడబాకుల గ్రామంలో గ్రామ కార్యదర్శి వెంకటేష్ గౌడ్ కు ఒక్కరోజు సమ్మె సందర్భంగా వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా నియమించాలని జీవో నెంబరు 51 ని సవరించాలిమల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వమే కార్మికుల వేత వేతనాలకు గ్రాం టీ కేటాయించాలని పి ఆర్ సి లో అర్హులుగా గుర్తించాలని ఆయన కోరారు. పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలనిడిమాండ్ చేశారు విధి నిర్వహణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి 10 లక్షలు నష్టపరిహారం సహజ మరణానికి ఐదు లక్షలు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ఆయన కోరారు పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా రిటర్మెంట్ బెనిఫిట్ ను అమలు చేయాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది నాగేష్ భాస్కర్ శ్యాంసుందర్ డి సహదేవుడు తదితరులు పాల్గొన్నారు.

# నిజం కథనానికి స్పందన..





**- పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి**

చేవెళ్ల, ఆగస్టు 07 (నిజం న్యూస్) : ఒకే యాజమాన్యానికి చెందిన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలోని సిల్వర్ డేల్ స్కూల్ మరియు చేవెళ్ల మండల పరిధిలోని అంతారం గ్రామ సమీపంలోని చిట్టంపల్లి గేట్ దగ్గర గల వికారాబాద్ జిల్లా పుదూర్ మండల పరిధికి చెందిన సిల్వర్ డేల్ స్కూల్ పాఠశాలలపై ఇటీవల నిజం తెలుగు దినపత్రికలో ప్రచారమైన 'సిల్వర్ డేల్ స్కూల్ ఇష్టారాజ్యం' మరియు 'సిల్వర్ డేల్ స్కూల్పై విద్యాశాఖ ఉదాసీనత' కథనాలకు వికారాబాద్ జిల్లా విద్యా శాఖ అధికారి రేణుకాదేవి స్పందించారు. బుధవారం చేవెళ్ల మండల పరిధిలోని అంతారం గ్రామ సమీపంలోని చిట్టంపల్లి గేట్ దగ్గర గల సిల్వర్ డేల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్కూల్ అద్దెభవనంలో అస్తవ్యస్తంగా కొనసాగిస్తుతుండడంపై స్కూల్ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వయంగా తరగతి గదులలో తిరిగి విద్యార్థుల వద్ద నోటు పుస్తకాలను చూశారు. నోటు పుస్తకాలపై స్కూల్ పేరుతో సొంతంగా ముద్రించి విక్రయించిన పుస్తకాలను చూసి, సరైన మౌళిక వసతులు లేని స్కూల్ ను కొనసాగిస్తుండటం చూసి, అధిక ఫీజులు వసూలు చేస్తుండటంపై స్కూల్ యాజమాన్యాన్ని ఆగ్రహించారు. అనుమతులు ఒకచోట నిర్వహణ మరొక చోట కొనసాగిస్తే, పుస్తకాలు ,స్కూల్ డ్రెస్సులు ఇతరత్రా అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆదేశాలు జారీ చేశారు. సీబీఎస్ఈకీ ఎలాంటి అనుమతులు పొందకుండా సీబీఎస్ఈ పేరిట ముద్రించిన నోటు పుస్తకాలు విద్యార్థుల వద్ద చూసి వీటిని తీసేయాలని యాజమాన్యాన్ని హెచ్చరించారు.

## సిల్వర్ డేల్ స్కూల్ కు నోటీసులు జారీ చేస్తున్నాం



నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న సిల్వర్ డేల్ స్కూల్ ను తనిఖీ చేశాం. నిజం దినపత్రికలో వెలువడిన వార్త కథనాలు వాస్తవమే. స్కూల్ అద్దెభవనంలో కొనసాగుతోంది. స్కూల్ యాజమాన్యం సరైన మౌళిక వసతులు ఏర్పాటు చేయకుండా స్కూల్ నిర్వహణ కొనసాగిస్తుంది. నిబంధనలు పాటించని ఆ స్కూల్ పై చర్యలు తీసుకున్నాం. త్వరితగతిన స్కూల్ ను అనుమతులు ఉన్న చోటకు షిఫ్ట్ చేయాలని నోటీసులు పంపుతున్నాం. షిఫ్ట్ చేయలేని పక్షంలో స్కూల్ ను సీజ్ చేసి స్కూల్ అనుమతులు రద్దు చేస్తాం.

**- రేణుకాదేవి, వికారాబాద్ జిల్లా విద్యాధికారి**

# రాంగ్ రూట్లో వస్తే ప్రమాదం జరిగి వాహనదారుడు మృతి చెందితే ఆ కుటుంబం ఆగం: నగర ట్రాఫిక్ డిసిపి వెంకటేశ్వర్లు...





గండిపేట్, ఆగస్టు 7 (నిజం చెపుతాం): రాంగ్ రూట్లో వస్తే ఎదురుగా వచ్చిన వాహనం డీకొంటే ప్రమాదంలో కుటుంబ యజమాని మృతి చెందితే, ఆ కుటుంబ సభ్యులు ఆగమైపోతారని నగర ట్రాఫిక్ డిసిపి-3 వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం లంగర్ హౌస్, టోలిచౌకి, ఆసిఫ్ నగర్, గోషామహల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుమారు 250 వాహనదారులు రాంగ్ రూట్ లో వచ్చిన వారిని పట్టుకుని, గుడిమల్కాపూర్ రూపు గార్డెన్ లో వాహన దారులకు డిసిపి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వాహనదారులు, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ కు విరుద్ధంగా రాంగ్ రూట్లో ప్రయాణిస్తే, ఎదురుగా వచ్చే వాహనాలు ఢీకొంటే ప్రమాదంలో వాహనదారుడు చనిపోతే, ఆ కుటుంబ సభ్యులు ఆగమైతారని గుర్తు చేశారు. అంతేకాకుండా వేగంగా వెళ్లకుండా ట్రాఫిక్ నియమ, నిబంధనలు ప్రతి వాహనదారుడు పాటించాలని వారు సూచించారు. రాంగ్ రూట్లో వెళ్లిన వాహనదారునికి మొదటిసారిగా 200 పెనాల్టీ, రెండవసారి అయితే 2 వేలు, మూడవసారి పట్టుబడితే జైలుకు తరలిస్తామని, ఇక నాలుగవసారి ట్రాఫిక్ పోలీసులకు రాంగ్ రూట్లో పట్టుబడితే డ్రైవింగ్ లైసెన్స్ ను రద్దు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. తాము చాలాన్ల కోసం కాకుండా ప్రతి వాహనదారుడు క్షేమంగా ఇంటికి చేరుకోవాలని పనిచేస్తున్నామని, వారి క్షేమాన్ని కోరుకుంటామని డిసిపి పేర్కొన్నారు. అంతేకాకుండా తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలను ఇవ్వవద్దని వారు హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తే వారి కుటుంబాలు సంతోషంగా ఉంటాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గోషామహల్ ట్రాఫిక్ ఏసిపి ధనలక్ష్మి, లంగరహౌస్, టోలిచౌకి, గోషామహల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు పి. అంజయ్య, సుధాకర్, బాలాజీ, ఎస్సైలు, ట్రాఫిక్ సిబ్బంది వాహనదారులు పాల్గొన్నారు.

# అన్నార్తులకు, పేదలకు1200 రోజులుగా అన్నదానం, వస్త్రదానం మై చారిటబుల్ ట్రస్ట్ వేములవాడ



వేములవాడ,ఆగస్టు 7,(నిజం చెపుతాం)దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1200 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ భీమేశ్వర, రాజన్న ఆలయం వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన, వస్త్రదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా దూలం సంపత్ దంపతులు, కుమారుని వివాహ వార్షికోత్సవం సందర్భంగా నందగిరి భాను కృష్ణవేణి 30 దోవతులు, 10 చీరెలు అందించారు శాశ్వత దాతలుగాలిజువ్వాడి స్నేహలత వెంకటేశ్వర రావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కుమారులు కోడళ్ళ రామడుగు ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, రామడుగు శిరీష సాయిచంద్ర దంపతులు, రామడుగు శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని, అన్నదానానికి శాశ్వత సభ్యత్వం పొందే వారు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు.నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పొలాస రాజేందర్, నంది సాయికుమార్, సగ్గు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ ను సందర్శించిన ,సీ. ఐ. సత్య కిషోర్.



నిజం చెబుతాం దినపత్రిక, వీరవాసరం పోలీస్ స్టేషను ను భీమవరం రూరల్ ,సీ. ఐ. సత్య కిషోర్ బుధవారం నాడు సందర్శించారు. ఈ మేరకు స్టేషన్లో నమోదైన కేసుల వివరాలను. ఎస్.ఐ. రమేష్ ,ను అడిగి తెలుసుకున్నారు. కేసుల త్వరితగతి నా పరిష్కరించాలని తెలిపారు. స్టేషన్లో ఉన్న రికార్డులను ఆయన పరిశీలించారు. స్టేషన్ ను సందర్శించి రికార్డులను పరిశీలించిన నేపథ్యంలో ఎస్సై రమేష్, పోలీసు సిబ్బంది ఆయనకు ధన్యవాదములు తెలిపారు.

# అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చి వేస్తాం: టౌన్ ప్లానింగ్ ఏసిపి అధికారి విజయలక్ష్మి...



గండిపేట్, ఆగస్టు 7 (నిజం చెపుతాం): అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చివేస్తామని జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగం ఏసిపి అధికారి విజయలక్ష్మి హెచ్చరించారు. కార్వాన్ జియాగూడ సంజయ్ నగర్ లో జిహెచ్ఎంసి అధికారులు బుధవారం అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను కూల్చివేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చివేతలు తప్పవని హెచ్చరించారు. ఈ కూల్చివేతలో సెక్షన్ అధికారి ప్రకాష్ తోపాటు టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సంక్షేమ కోసం నిరంతరం కృషి చేసే సంఘం పి ఆర్ టి యు టి ఎస్




వేములవాడ,ఆగస్టు 7,(నిజం చెపుతాం) పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి మెంబర్షిప్ కంపెనీలో భాగంగా పలు పాఠశాలలు సందర్శించడం జరిగింది.అందులో జడ్పిహెచ్ఎస్ గర్ల్స్ వేములవాడ,ఎంపీపీఎస్ వేములవాడ,సాత్రాజుపల్లి ,వట్టెంల, ఫాజుల్ నగర్ చెక్కపల్లి,అచ్చన్న పల్లి, మరిపల్లి కేజీబీవీలలో మెంబర్షిప్ చేయడం జరిగింది. 1971 నుంచి ఇప్పటివరకు ఉపాధ్యాయుల సమస్యల గురించి నిరంతరం పోరాడుతున్నటువంటి సంఘం పి ఆర్ టి యు టిఎస్%ఖ% అని,ఎల్లవేళల ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్ గారు తెలిపారు. కేజీబీవీ ఉపాధ్యాయినిలకు టైం స్కేల్, లాంగ్ స్టాండింగ్ ట్రాన్స్ఫర్స్ వర్తింపచేయాలని, కామన్ సీనియారిటీ ఎస్ జి టి లకు ప్రమోషన్స్,లెఫ్ట్ ఓవర్ ప్రొమోషన్స్ చేపట్టాలి, పెండింగ్ డి ఎ మరియు పిఆర్సి ని వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరడమైనది. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ ఎడ్ల కిషన్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు యాదగిరి, మానువాడ శంకర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్,,రాష్ట్ర బాధ్యులు సూర్య నారాయణ,రాష్ట్ర కార్యదర్శి కిషోర్,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మహేష్,మండల బాధ్యులు రమేష్, హనుమాన్లు,మధుకర్, మహేష్,రాజు, రాం ప్రభు లు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న స్వచదనం-పచ్చదనం జిల్లా ప్రత్యేక అధికారి,డైరెక్టర్, ఇంటర్మీడియట్ బోర్డు శృతి ఓఝూ



వేములవాడ, ఆగస్టు 7, (నిజం చెపుతాం) వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని స్వచదనం- పచ్చదనం జిల్లా ప్రత్యేక అధికారి, డైరెక్టర్ ఇంటర్మీడియట్ బోర్డు శృతి ఓఝూ, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వచదనం. పచ్చదనం జిల్లా ప్రత్యేక అధికారికి ఆలయ అర్చకులు స్వాగతం పలికారు.అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కల్యాణ మండపంలో ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఇక్కడ ఆలయ ఈ.ఓ వినోద్ రెడ్డి, ఈఈ రాజేష్, ఆలయ పర్యవేక్షకులు హరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో బదిలీపై వెళ్ళుచున్న ఉద్యోగులకు ఘన సన్మానం



**- శాలువాతో సత్కరించిన ఆలయ ఈవో కె.వినోద్ రెడ్డి**

వేములవాడ,ఆగస్టు 7,(నిజం చెపుతాం)వేములవాడ రాజన్న ఆలయంలో విధులు నిర్వర్తిస్తున్న ఏఈఓ 2, పర్యవేక్షకులు 7, సీనియర్ అసిస్టెంట్లు 8, జూనియర్ అసిస్టెంట్లు 10, డిఈ 1 తో కలిపి మొత్తం 27 మందికి యాదగిరిగుట్ట, కొండగట్టు, కొమురవెల్లి, భద్రాచలం ఆలయాలకు బదిలీ అయిన సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వర్తించుకొన్న అనంతరం నాగిరెడ్డి మండపంలో రిలీవ్ అయిన ఉద్యోగులకు ఈఓ కె.వినోద్ రెడ్డి శాలువలతో తో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.ఉత్తర్వులు అందుకున్న మూడు రోజుల్లో సంబంధిత ఆలయాల్లో విధుల్లో చేరాలని బదిలీ ఉత్తర్వులలో ఆదేశాలు జారీ చేసిన దేవాదాయ శాఖ కమిషనర్.